# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,171 | పేజీలు -12 | సోమవారం - 20 - ఏప్రిల్ - 2026 | వెల రూ.2/-



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## హోర్ముజ్ తెరుచుకోవడంపై జిన్‌పింగ్ చాలా సంతోషంగా ఉన్నారు



- హోర్ముజ్ జలసంధి తెరుచుకోవడంపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ చాలా సంతోషంగా ఉన్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు.

హోర్ముజ్ జలసంధి తెరుచుకోవడంపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మిగతా 2లో

### అమెరికా దిగ్బంధనం కొనసాగితే

## హర్మూజ్‌ను మళ్లీ మూసేస్తాం



- హర్మూజ్‌పై నౌకా దిగ్బంధనం కొనసాగిస్తామన్న ట్రంప్
- దిగ్బంధనం ఎత్తేయకుంటే జలసంధిని మళ్లీ మూసేస్తామని ఇరాన్ హెచ్చరిక
- వాణిజ్య నౌకల కోసం మార్గం తెరిచామంటూ ఇరాన్ ప్రకటన
- సోషల్ మీడియా కాదు, క్షేత్రస్థాయే నిర్ణయిస్తుందన్న ఇరాన్ పార్లమెంట్ స్పీకర్

హర్మూజ్ జలసంధిపై అమెరికా, ఇరాన్ మధ్య మాటల యుద్ధం మరోసారి తీవ్రస్థాయికి చేరింది. హర్మూజ్‌పై అమెరికా నౌకా దిగ్బంధనం పూర్తి స్థాయిలో కొనసాగుతుందని మిగతా 2లో

## " యుద్ధాలు చేయడానికి బిలియనల్ కొద్ది డబ్బు ఖర్చు చేసే వారి వల్ల ప్రపంచం నాశనమవుతోంది.



- ట్రంప్‌నకు... పోప్ చురకలు
- పాప్ లియో మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- యుద్ధాలు చేయడానికి బిలియన్లు ఖర్చు చేసి కొద్ది మంది నియంతల వల్ల ప్రపంచ తీవ్ర వినాశనానికి గురవుతుందన్నారు.

పాప్ లియో మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. యుద్ధాలు చేయడానికి బిలియన్లు ఖర్చు చేసి కొద్ది మంది నియంతల వల్ల ప్రపంచ తీవ్ర వినాశనానికి గురవుతుందన్నారు. మిగతా 2లో

## దక్షిణాదికి కాంగ్రెస్ చారిత్రక ద్రోహం



- మహిళా బిల్లును అడ్డుకోవడంపై బండి సంజయ్ నిప్పులు
- దక్షిణాది రాష్ట్రాలకు పొంచి ఉన్న ముప్పు
- విపక్షాల ద్వంద్వ నీతిని ఎండగట్టిన మంత్రి
- లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లును విపక్షాలు అడ్డుకోవడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లును విపక్షాలు అడ్డుకోవడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్, ఇండి మిగతా 2లో

### మహిళా రిజర్వేషన్ బిల్లుకు

# మేం వ్యతిరేకం కాదు

- 2023 నాటి మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడితే ఇండియా కూటమి మద్దతిస్తుందని హామీ
- మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నది అబద్ధమన్న రేవంత్ రెడ్డి
- డీలిమిటేషన్ పేరుతో బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉండాలని కుట్ర చేసిందని ఆగ్రహం
- దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత నేను తీసుకుంటా: సీఎం రేవంత్ రెడ్డి
- బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీలకు మనుగడ ఉండదని సీఎం రేవుంత్ రెడ్డి అన్నారు.
- బిహార్ మాజీ సీఎం నితీశ్ కుమార్, మహారాష్ట్ర మాజీ సీఎం ఏక్ నాథ్ షిండే పరిస్థితి చూస్తునే ఉన్నామని, భవిష్యత్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు.
- కేంద్రంలో బీజేపీకి సీట్లు తక్కువగా ఉన్నాయని అందుకే టీడీపీకి ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు.
- భవిష్యత్‌లో బీజేపీ బలం పెరిగితే టీడీపీని పక్కన పెడతారని అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి అక్కడ ఇవాళ మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు.
- 131వ రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంతో దేశానికి పెనుప్రమాదం తప్పిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
- ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన..శనివారం ఉదయం కాంగ్రెస్ పెద్దలను కలిసి బిల్లు వీగిపోవడంపై ధన్యవాదాలు తెలిపారు.

**వాళ్లకు పట్టిన పరిస్థితే చంద్రబాబుకు...**

**దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత నాది..**

**మా మధ్య చిచ్చు పెట్టకండి..**

**దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత నేను తీసుకుంటా**



బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీలకు మనుగడ ఉండదని సీఎం రేవుంత్ రెడ్డి అన్నారు. బిహార్ మాజీ సీఎం నితీశ్ కుమార్, మహారాష్ట్ర మాజీ సీఎం ఏక్ నాథ్ షిండే పరిస్థితి చూస్తునే ఉన్నామని, భవిష్యత్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో బీజేపీకి సీట్లు తక్కువగా ఉన్నాయని అందుకే టీడీపీకి ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మిగతా 2లో

## గురుకులాల పిల్లలు పిట్టల్లా రాలిపోతున్నా స్పందన లేదు



- రైతులేమన్నా గానీ రాజకీయాలే ముఖ్యమన్నట్టు ఈ ప్రభుత్వం పనిచేస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు.
- రైతుల గురించి ఆలోచన లేదు, చదువుకునే యువకుల గురించి ఆలోచన లేదు.. గురుకులాల్లో పిల్లలు చనిపోతుంటే ఆలోచన లేదు.
- గురుకులాల పిల్లలు పిట్టల్లా రాలిపోతున్నరు. బీదవాళ్లే కదా.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంబంధించిన పిల్లలే కదా.. విషాహారం తిని చనిపోతుంటే కనీసం స్పందన కూడా లేదు ఈ ప్రభుత్వానికి అని ధ్వజమెత్తారు

రైతులేమన్నా గానీ రాజకీయాలే ముఖ్యమన్నట్టు ఈ ప్రభుత్వం పనిచేస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో

### విపక్షాలన్నీ ఏకమైతే

## ప్రభుత్వానికి ఓటమి తప్పదు

**ఎన్డీయే వైఫల్యానికి ఇది నిదర్శనం: ప్రియాంకా గాంధీ**

- మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు ఆమోదం పొందకపోవడంపై ని ప్రియాంక ఆసక్తికర వ్యాఖ్యలు
- ఇది ప్రజాస్వామ్యానికి దక్కిన పెద్ద విజయమని వ్యాఖ్య
- ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చాయన్న ప్రియాంక
- - రేవంత్ రెడ్డికి ప్రియాంక అభినందనలు- ప్రతిపక్ష ఐక్యతకు మద్దతుగా నిలిచినందుకు ప్రియాంకకు సీఎం కృతజ్ఞతలు



లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందకపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

### సింహం బయటకు వస్తుంటే గుంటనక్కల గుండెల్లో దడ పుడుతోంది



- ఎన్ని కుట్రలు చేసిన సభ విజయవంతం చేస్తాం.. కేటీఆర్
- కేసీఆర్ సభకు వస్తున్నారని తెలిసి ప్రభుత్వం కుట్రలకు తెరలేపుతోందని విమర్శ
- కేసీఆర్ జగిత్యాల వస్తున్నారనగానే రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటనకు వెళుతున్నారని ఆగ్రహం
- కేసీఆర్ సభ అనేసరికి రోడ్డును తవ్వుతున్నారని విమర్శ
- జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సింహం బయటకు వస్తుందంటే గుంటనక్కల గుండెల్లో మిగతా 2లో

### మహిళా బిల్లును వ్యతిరేకించి

## విపక్షాలు పెద్ద తప్పు చేశాయి

**విపక్షాలు శిక్ష అనుభవించక తప్పదు: ప్రధాని మోదీ**

- విపక్షాలు క్షమించరాని తప్పు చేశాయి: ప్రధాని మోడీ తీవ్ర ఆగ్రహం
- భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ
- 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు.



131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. మహిళా బిల్లును వ్యతిరేకించి విపక్షాలు పెద్ద తప్పు చేశాయని అన్నారు. శనివారం జరిగిన మిగతా 2లో

## రేవంత్ హైబ్రిడ్ ఫార్ములా.. ఎంఐఎం ప్లాన్: కిషన్ రెడ్డి



- డీలిమిటేషన్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.
- డీలిమిటేషన్‌పై తెలంగాణ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఘాటు విమర్శలు చేశారు.

డీలిమిటేషన్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్‌పై తెలంగాణ నేతలు మిగతా 2లో

### అది హైబ్రిడ్ కాదు

# క్రాస్ బ్రీడ్ సిద్ధాంతం

- హైబ్రిడ్ విధానం ఏంటో ఇవాళ స్పష్టమైంది
- రాజకీయ విలువలున్న సీనియర్ నేత జీవన్ రెడ్డి చేరికతో ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ కు మరింత బలం చేకూరుతుందని మాజీ మంత్రి, పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు.
- జీవన్ రెడ్డి ఈ నెల 20వ తేదీన కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు.
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్?తో పాటు జగిత్యాలలో హరీశ్ రావు పర్యటించారు.
- ఈ నెల 20న జగిత్యాలలో జరగబోయే బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు.
- రాష్ట్రంలో ప్రజలకు ఒక స్పష్టమైన క్లారిటీ వచ్చేసిందని 'రేవంత్ రెడ్డి పోవాలి, కేసీఆర్ రావాలి' అని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు అనడానికి జీవన్ రెడ్డి గారి చేరిక ఒక సజీవ సాక్ష్యం అన్నారు.

**తేజస్వి సూర్య మాటలకు గుండెలు రగిలిపోతున్నాయి**

**మేమే ఉంటే మూతి పగిలే సమాధానం చెప్పేవాళ్లం**

**కార్యకర్తలకు కొట్లాటలు.. మీకు విందులా?**



రాజకీయ విలువలున్న సీనియర్ నేత జీవన్ రెడ్డి చేరికతో ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ కు మరింత బలం చేకూరుతుందని మాజీ మంత్రి, పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. జీవన్ రెడ్డి ఈ నెల 20వ తేదీన కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఇవాళ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్?తో పాటు జగిత్యాలలో హరీశ్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగబోయే మిగతా 2లో

## రేవంత్ సభను విజయవంతం చేయాలి: శ్రీధర్ బాబు



- సోమవారం కాటారంలో సీఎం రేవంత్ కార్యక్రమం
- మంథని క్యాంప్ కార్యాలయంలో శ్రీధర్ బాబు సమీక్ష సమావేశం
- కార్యక్రమంలో పాల్గొననున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'రైతు భరోసా' నిధుల విడుదల కార్యక్రమాన్ని చారిత్రాత్మక మిగతా 2లో

## చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆసుపత్రిలో సేవా కార్యక్రమం




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 19: దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని భూంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామి గౌడ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజలకు సేవ చేయడం కంటే గొప్ప పండుగ లేదు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడే నాయకుడు" అని పేర్కొన్నారు. అనంతరం రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్, యూత్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లన్న గారి వంశీధర్ రెడ్డి, సర్పంచులు నీల ప్రభాకర్, అన్నబోయిన చంద్రశేఖర్, ఉప సర్పంచ్ జీడిపల్లి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూతురి సుమలత, ఆత్మ కమిటీ డైరెక్టర్లు గాజుల రమేష్, సతీష్, దేవస్థానం డైరెక్టర్ పుదోజి ప్రభాకర్ చారి, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస గౌడ్, మాజీ సర్పంచులు గుండా శంకర్, పెరిక మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, బాల్తే వెంకటేశం, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, ఉత్తం నరేష్, సద్ది శరత్ రెడ్డి, దేవర మహిపాల్, మధుగని వెంకట్, పంజా మహేందర్, బోరెడ్డి హనుమంత రెడ్డి, ఎదురు బాలరాజు, దోమకొండ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



## సాహిత్య శిఖరం నందిని సిధారెడ్డికి పౌర సన్మానం -- సాహిత్య అకాడమీ అవార్డు గర్వకారణం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 19:సిద్దిపేట జిల్లా సాహితీ మిత్రులు, సాహితీ సంస్థలు, పౌర--ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రముఖ కవి నందిని సిధారెడ్డి గారికి "పౌర సన్మానం" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, తెలంగాణ మట్టి వాసనను, ఉద్యమ ఉద్ధృతిని తన కలంతో ప్రతిబింబించిన అక్షర యోధుడు నందిని సిధారెడ్డి గారికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించడం గర్వకారణమని అన్నారు. ఆయన రచించిన 'అనిమేష' కవితా సంపుటికి ఈ అవార్డు రావడం విశేషమని పేర్కొన్నారు. కరోనా కాలంలో ప్రపంచం ఎదుర్కొన్న సంక్షోభాలు, మానవ సంబంధాల విచ్ఛిన్నతలను 'అనిమేష'లో హృద్యంగా చిత్రీకరించారని తెలిపారు. తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్‌గా, మంజీరా రచయితల సంఘం ద్వారా తెలుగు సాహిత్యానికి కొత్త ఊపునిచ్చి, తెలంగాణ ఉద్యమానికి తన కవిత్వంతో విశేషంగా తోడ్పాటునందించారని కొనియాడారు. సిద్దిపేట జిల్లాకు చెందిన ఈ మట్టిబిడ్డకు జాతీయ స్థాయి గుర్తింపు రావడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని అన్నారు. అనంతరం బక్కి వెంకటయ్య గారు నందిని సిధారెడ్డి గారిని శాలువాతో సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటి రోజా, రాధాకృష్ణ శర్మతో పాటు ప్రముఖ కవులు, రచయితలు, సిధారెడ్డి గారి విద్యార్థులు, జిల్లా వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చింతల్ బస్ స్టాప్ వద్ద చలివేంద్రం ప్రారంభించిన కుబ్బులాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి)వేసవి కాలంలో మండిపోతున్న ఎండల్లో ప్రజల దాహాన్ని తీర్చాలన్న సంకల్పంతో జాలిగం రాకేష్ ఆధ్వర్యంలో చింతల్ బస్ స్టాప్ వద్ద చలివేంద్రం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేక్ గౌడ్ చలివేంద్రాన్ని ప్రారంభించి సేవా కార్యక్రమాన్ని మరింత ప్రోత్సహించారు.ఈ సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,డివిజన్ పెద్దలు మరియు కార్యకర్తలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎండల్లో నీటి చుక్క ప్రజల కోసం చేసే సేవే నిజమైన నాయకత్వం అని అన్నారు జాలిగం రాకేష్ ఉద్యమకారులు / బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కుత్బుల్లాపూర్ ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రజలు కార్యకర్తలు జాలిగం రాకేష్ ఉద్యమకారులు కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుకు ఇలాంటి ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించాలని వారు ఆయనకు అభినందనలు తెలియజేశారు



## కెసీఆర్ క్రికెట్ ట్రోఫీ ఘన ముగింపు... గణేష్ నగర్ 11 విజేత

సిద్దిపేట నుంచి ఇండియా టీమ్ లక్ష్యం... కెసీఆర్ ట్రోఫీ వేదికగా యువతకు హరీష్ రావు సందేశం

క్రీడలతో పాటు జీవితంలోనూ ఆల్‌రౌండర్లు కావాలి: హరీష్ రావు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 19:సిద్దిపేట స్టేడియంలో నిర్వహించిన కెసీఆర్ క్రికెట్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌కు మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, "సిద్దిపేట మట్టి బిడ్డలు ఇండియా టీమ్‌లో ఆడాలి... బ్లూ జెర్సీ ధరించాలి" అన్నదే తన కల అని తెలిపారు. క్రికెట్ కేవలం ఆట మాత్రమే కాకుండా జట్టుగా కలిసి పనిచేయడం నేర్పే కమ్యూనిటీ అని పేర్కొన్న ఆయన, ప్రతి ఆటగాడు తన బాధ్యతను సమర్థంగా నిర్వర్తించినప్పుడే జట్టుకు విజయం సాధ్యమవుతుందని చెప్పారు. యువత కూడా ఒకరికి ఒకరు సహకరిస్తూ జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. ఇండియా జట్టులో మెరిసిన తిలక్ వర్మ కూడా సిద్దిపేట స్టేడియంలో ఆడిన విషయాన్ని గుర్తు చేస్తూ, కష్టపడి సాధన చేస్తే ఎవరైనా ఉన్నతస్థాయికి చేరవచ్చని తెలిపారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన మహమ్మద్ సిరాజ్ ఉదాహరణగా తీసుకుంటూ సాధారణ స్థితి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చని యువతకు ప్రేరణనిచ్చారు. జిల్లా నుంచి ఇప్పటికే పలువురు క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదుగుతున్నారని పేర్కొన్న ఆయన, వచ్చే సంవత్సరం నుంచి మహిళల కోసం ప్రత్యేకంగా "కెసీఆర్ ఉమెన్స్ క్రికెట్ ట్రోఫీ"ను నిర్వహిస్తామని ప్రకటించారు. మహిళలు కూడా అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని, స్థానికంగా కూడా వారికి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 92 జట్లు, 1380 మంది క్రీడాకారులు 23 రోజుల పాటు పాల్గొన్నారని తెలిపారు. ఫైనల్ మ్యాచ్ గణేష్ నగర్ 11 మరియు కింగ్స్ ఖాదర్‌పూర్ మధ్య ఉత్కంఠభరితంగా సాగగా, గణేష్ నగర్ 11 జట్టు విజేతగా నిలిచింది. విజేతలకు రూ.1 లక్ష, రన్నర్స్‌కు రూ.50 వేల నగదు బహుమతులను ప్రదానం చేశారు. చదువు, క్రీడలు, ఉద్యోగం---ఏ రంగంలోనైనా నిరంతర సాధన అవసరమని, యువత జీవితంలో అన్ని రంగాల్లోనూ "ఆల్‌రౌండర్"గా ఎదగాలని హరీష్ రావు పిలుపునిచ్చారు.

## అరుదైన లివర్ ట్యూమర్ చికిత్స విజయవంతం వరంగల్ మెడికవర్ హాస్పిటల్ వైద్య బృందం....వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్, మెడికవర్ ఆసుపత్రులు మరోసారి అత్యాధునిక వైద్య సేవల్లో తమ ప్రతిభను చాటుతూ, 33 ఏళ్ల యువకుడికి ఉన్న అరుదైన, క్లిష్టమైన లివర్ వ్యాధిని విజయవంతంగా చికిత్స చేశారు. రోగి లివర్‌లో పెద్ద పరిమాణంలో గడ్డతో ఆసుపత్రికి వచ్చారని, వైద్యుల సమగ్ర పరీక్షల అనంతరం, అది 10 సెం.మీ కంటే ఎక్కువ పరిమాణంలో ఉన్న జెయింట్ లివర్ ఎటిపికల్ హీమాంజియోమా అని నిర్ధారించారని ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఇలాంటి భారీ ట్యూమర్లు నొప్పి, పగిలిపోవడం, రక్తస్రావం, ఇన్‌ఫెక్షన్, సమీప అవయవాలపై ఒత్తిడి వంటి ప్రమాదాలకు దారితీయవచ్చని వైద్యులు గుర్తించి శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. రోగికి కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సునీల్ నాగుల నేతృత్వంలో రైట్ హెపాటెక్టమీ (లివర్ రిసెక్షన్) విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సలో అనస్థీషియా విభాగం హెడ్ డాక్టర్ వాసు, క్రిటికల్ కేర్ విభాగం హెడ్ డా. లక్ష్మీ దీపక్, నిపుణుల బృందం కీలక పాత్ర పోషించారు. శస్త్ర చికిత్స అనంతరం రోగి ఎటువంటి సమస్యలు లేకుండా సాఫీగా కోలుకున్నారు. అనంతర బయాప్సీ నివేదికలో ఆ గడ్డ లివర్ లింఫాంజియోమా అనే అరుదైన, లివర్ ట్యూమర్‌గా తేలిందన్నారు. ప్రపంచ లివర్ దినోత్సవం ఏప్రిల్ 19 సందర్భంగా వైద్య బృందం లివర్ ఆరోగ్య పరిరక్షణపై ప్రజలకు ముఖ్యమైన సూచనలు అందించారు. పండ్లు, కూరగాయలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, మద్యం సేవనాన్ని నివారించడం, సమయానికి లివర్ పరీక్షలు చేయించు కోవడం లివర్ సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో డాక్టర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## తుక్కాపూర్ స్మృతి వనంలో తండ్రి విగ్రహానికి నివాళి... అభిమానుల మధ్య ఘనంగా బర్త్‌డే



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 19: తోగుట మండలం తుక్కాపూర్ స్మృతి వనంలో స్వర్గీయ మాజీ మంత్రివర్యులు చెరుకు ముత్యం రెడ్డి గారి విగ్రహం వద్ద ఆయన తనయుడు, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా తన తండ్రి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆశీర్వాదం పొందారు. అనంతరం అభిమానులు, పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, తన జీవితం పూర్తిగా దుబ్బాక ప్రజల సేవకే అంకితం చేస్తానని తెలిపారు. ప్రజల ఆశయాల సాధన కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట ఏఎంసీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), చేగుంట ఏఎంసీ చైర్మన్ తాడెం వెంగళరావు, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, బూస నిరంజన్ రెడ్డి, యేన్నం భూపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, రవీందర్, తాండ్ర విజయపాల్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, సంద్రుగు శ్రీకాంత్, ప్రవీణ్, నరసింహులు గౌడ్, సిద్ది శ్రీనాకర్ రెడ్డి, గంట రవీందర్, గోపాల్, బండారు లాలు, కర్నాల శ్రీనివాస్ రావు, మాసంపల్లి మహేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఉప్పలయ్య, తిరుపతి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యం వెలికి తీసేందుకే పి ఎం సంసద్ ఖేల్ ఉద్దేశం

బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య



నారాయణపేట ఏప్రిల్ 19(లోకల్ గైడ్ :గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యం వెలికి తీసేందుకు ప్రధాని నరేంద్రమోడీ క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి పి ఎం సంసద్ ఖేల్ ఉత్సవాలను నిర్వహిస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు బి.కొండ య్య అన్నారు. ఆదివారం మక్తల్ లో మక్తల్ నియోజక వర్గ కేంద్రంలో నిర్వహించిన ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను పార్లమెంట్ కన్వీనర్ జనార్దన్ రెడ్డి గారితో కలిసి బీజేపీ రాష్ట్ర నాయకులు కొండయ్య గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ మండల స్థాయి క్రీడా పోటీలు ముగిసి నియోజకవర్గ పోటీలు ప్రారంభించామన్నారు. ఈ పోటీలో క్రీడాకారులు అన్ని క్రీడల్లో పాల్గొని నైపుణ్యం ప్రదర్శించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావాలని కోరారు. ఈకార్యక్రమంలో డీవైఎస్ఓ వెంకటేష్ , అన్ని మండలాల పి ఈ టిలు,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు బలరాం రెడ్డి, తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు కరణి స్వామి,నరసింహ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజశేఖర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా నాయకులు భరత్, జిందె శ్రీనివాస్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పీకే నరసింహా, మాగనూరు,కృష్ణ,ఆత్మకూరు మండల అధ్యక్షులు జయానంద్ రెడ్డి , నల్లె నర్సప్ప , అశోక్ , విష్ణువర్ధన్ రెడ్డి , పట్టణ ప్రధాన కార్యదర్శి నరేంద్ర , టప్ప అశోక్ , లింగం, పట్టణ నాయకులు విద్యాసాగర్, కావలి సత్యనారాయణ, రాజశేఖర్, బ్యాటరీ రాజు, కథలప్ప ఆంజనేయులు, మనోహర్, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన లో పేదోడి సొంతింటి కల సాకారం

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్



నారాయణపేట ఏప్రిల్ 19(లోకల్ గైడ్ :ప్రజా పాలన లో పేదోడి సొంతింటి కల సాకారం అవుతున్నదని మాగనూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ అన్నారు. ఆది వారంమాగనూరు మండలం కొత్తపల్లి గ్రామంలో ఇందిర మ్మ ఇళ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా పాలన లో ఇల్లు లేని అర్హులైన ప్రతి పేదకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి సొంతిం టి కల ను నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ , లక్ష్మప్ప,శేఖర్, కాలప్ప. శివరాజ్ గౌడ్,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నేడు బసవేశ్వర జయంతి వేడుకలు



నారాయణపేట ఏప్రిల్ 19(లోకల్ గైడ్ : సమాజానికి మార్గ దర్శనం చేసిన శ్రీ బసవేశ్వర జయంతి నీ ఈ నెల 20 న నిర్వహించేందుకు నారాయ ణపేట లో ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సందర్భమును పురస్కరించుకోని నారాయణపేట సరాఫ్ బజారులో వెలసిన శ్రీ బసవేశ్వర వీరభద్రస్వామి వారి ఆలయములో శ్రీవారికి ఉదయము 7 గంటల నుంచి 9 గంటల వరకు రుద్రాభిషేకము అష్టోత్రము మహా మంగళహారతి, నివేధన, తదుపరి 10 గంటలకు శ్రీ వారి ఆలయమునందు పతాకావిష్కరణ, ఉదయశీ 11: 30 లకు శ్రీవారి డోలారోహణము, సాయంత్రము 6 గంటలకు శ్రీవారి చిత్రపటముతో కాడెద్దుల జతలతో ఊరేగింపు నిర్వహింకానున్నట్లు వ్యవస్థాపక ధర్మకర్త మఠం బుసయ్య స్వామి తెలిపారు. ఈ ఉత్సవాల్లో పట్టణ వీరశైవ కుటుంబ సభ్యులు,భక్తులు పాల్గొని బసవేశ్వర స్వామి కృపాశ్శీస్సుల పోశీది తీర్థ ప్రసాదములు స్వీకరించి ధన్యులు కావాలని కోరారు.

## 20 నెలల్లో పేట జిల్లా సస్యశ్యామలం

యుద్ధ ప్రాతిపదికన మక్తల్ పేట కొడంగల్ ఎత్తిపోతల పనులు మంత్రి శ్రీహరి



నారాయణపేట ఏప్రిల్ 19:(లోకల్ గైడ్ :మక్తల్ -నారాయణపేట -కొడంగల్ ఎత్తిపోతల పథ కాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామనీ మరో 20 నెలల్లో నారాయణపేట జిల్లా ను సస్యశ్యామలం చేస్తామ ని రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమా భివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. ఆదివారంనారాయణపేట జిల్లా దామరగిద్ద వద్ద కానుకుర్తి రిజర్వ్వాయర్ కు ఆయన భూమి పూజ చేశా రు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథ కాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చి గత ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. గత ప్రభు త్వ దౌర్భాగ్యం వల్ల పాల మూరు రైతులు ఆగమైపో యారని మండి పడ్డారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల పథకాన్ని మొదటి విడతను కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. సర్ ఆర్థర్ కాటన్ మాదిరిగా చరిత్రలో నిలిచిపోయేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేస్తున్నార న్నారు. అందులో భాగంగానే మక్తల్ నారాయణపేట కొడం గల్ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని లక్ష్యంతో ముందు కు సాగుతున్నామని తెలిపా రు. రైతుల బాధలు తెలిసిన వాడిగా ఈ ప్రాంత బిడ్డ అయినందుకే మక్తల్ నారా యణపేట కొడంగల్ ఎత్తి పోతల పథకం పూర్తి చేస్తా మని హామీనిచ్చారు. భారత దేశ చరిత్రలో నిలిచిపోయేలా రైతుల భూములకు అధిక మొత్తంలో పరిహారం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభు త్వం అని తెలిపారు. రాజకీ య పార్టీలకు అతీతంగా ఈ ప్రాజెక్టు పూర్తి కావాలని కోరుకోవడం అభినందనీ యమన్నారు. 4,500 కోట్ల బడ్జెట్ తో ఈ ప్రాజెక్టు ను పూర్తి చేస్తున్నామన్నారు. మరో 20 నెలల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేసి ఇక్కడి ప్రాంత మంతా సస్యశ్యామల మవుతుందని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన కానుకుర్తి గ్రామం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. 95 శాతం మంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇవ్వడాన్నీ భవిష్యత్ తరా లు ఆదర్శంగా తీసుకుంటా యని పేర్కొన్నారు. మీ నిర్ణయాన్ని రాబోయే తరాలు స్మరించుకుంటాయని కితా బునిచ్చారు. ఇక్కడి రైతులకు వందనం చేస్తున్నామని, ప్రాజెక్టు కోసం సర్వం కోల్పోయిన కుటుంబాలకు బాధ్యతతో అండగా ఉంటా మని వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం కృషి చేస్తానని హామీని చ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షుడు కే.శివకుమార్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి,కానుకుర్తి సర్పంచ్ నారాయణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,సర్పంచులు,అధికారులు రైతులు పాల్గొ న్నారు.

## పేట నియోజకవర్గం ఛాంపి యన్లుగా మరికల్ జట్లు



నారాయణపేట ఏప్రిల్ 19(లోకల్ గైడ్ :గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యం వెలికి తీయడం కోసం నిర్వహించిన పి ఎం.సంసద్ ఖేల్ పోటీలు నారాయణపేట పట్టణంలో ఘనంగా ముగిశాయి. నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో వంటి నాలుగు క్రీడల్లో మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు తీవ్ర పోటీలు జరిగాయి. ఫైనల్ పోటీల్లో మరికల్ జట్లు విజయం సాధించి నియోజకవర్గ ఛాంపియన్లుగా నిలిచాయి. వాలీబాల్ ,కబడ్డీ పోటీలలో మరికల్ మండలం జట్టు ఫైనల్‌లో ఘనమైన విజయం సాధించింది. మరికల్ మండలం యువకులు తమ అద్భుతమైన ఆటతో ప్రత్య ర్థులను ఓడించి, నియోజక వర్గ స్థాయి ఛాంపియన్‌గా నిలిచారు. ఈ విజయం మరికల్ మండలం యువత క్రీడా సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది. పోటీలు నిర్వహణలో మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ఉత్సాహం, ఆటగాళ్ల నైపుణ్యం, మరియు ప్రేక్షకుల ఉత్సాహం ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ నెల 24 న జరిగే జిల్లా స్థాయి పోటీల్లో ను రాణిస్తామని క్రీడాకారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను బిజెపి సీనియర్ నాయకులు నర్సన్ గౌడ్,శ్రీనివాస్,మండల బిజెపి అధ్యక్షుడు వేణు,యువ మోర్చా నాయకులు రాజేష్ యాదవ్ తదితరులు అభినందించారు.

## తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ గారిని కలిసిన పువ్వాడ



'లోకల్ గైడ్'( ఖమ్మం)మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆయన జన్మదినం సందర్భంగా కేసీఆర్ గారిని కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో పువ్వాడ తనయుడు నయన్ రాజ్ పాల్గొన్నారు

## తెలంగాణ రాష్టంలో కవిత జాగృతి పార్టీ ఆవిర్భావ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రతి గ్రామం నుంచి సభకు భారీగా హాజరు కావాలి : జిల్లా అధ్యక్షులు వీరన్న పిలుపు



చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని ఆదివాసీ ఐక్య పోరాట సమితి కార్యాలయంలో ఆదివాసీ సంఘాలు మరియు జాగృతి నాయకుల ముఖ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏప్రిల్ 25న నిర్వహించనున్న కల్వకుంట్ల కవిత రాజకీయ పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరుతూ, అమరుల ఆశయ సాధన కోసం, సంపూర్ణ తెలంగాణ వికాసం కోసం నినాదాలతో ఉన్న కొత్త రాజకీయ పార్టీగా వస్తున్న కల్వకుంట్ల కవిత జాగృతి పార్టీ వాల్ పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు డీ వీరన్న మాట్లాడుతూ, చర్ల మండలం పరిధిలో ఉన్న ప్రతి గ్రామం నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో భద్రాచలం నియోజకవర్గ ప్రజలు, నాయకులు హైదరాబాద్లో జరిగే సభకు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జాగృతి అధ్యక్షులు భీమ్ రావు రాంజీ, తుడుం దెబ్బ జిల్లా నాయకులు వాసం ముసలయ్య, ఆదివాసీ ఐక్య పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఇర్ప రాజు, ఉద్యమకారులు, ఆదివాసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఇర్ప ప్రకాశ్ దొర , జాగృతి జిల్లా విద్యార్థి నాయకులు సురేష్, జీ ఎస్ పీ చర్ల నాయకులు పూనెం వరప్రసాద్, బీసీ నాయకులు బిందు ప్రతాప్, విద్యార్థి నాయకులు అశోక్, శంకరాచారి, పవన్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రెబారి జువెల్స్ -- భావోద్వేగం,
### వ్యక్తిత్వం కళాత్మకతకు ప్రతీకగా హైదరాబాద్‌లో కొత్త స్టోర్ ప్రారంభం



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 19( లోకల్ గైడ్ ప్రతినిధి)హైదరాబాద్‌లోని మదినగూడలో ఘనంగా ప్రారంభించింది. ప్రముఖ నటి దక్షా నాగకౌర్ ఈ స్టోర్‌ను అధికారికంగా ప్రారంభించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.రెబారి జువెల్స్‌ను నితిన్ గుప్తా స్థాపించారు. ఆభరణాలు కేవలం అలంకరణ మాత్రమే కాకుండా, వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే భావోద్వేగంగా ఉండాలని ఆయన నమ్మకం. ఈ ఆలోచనతోనే బ్రాండ్ ప్రారంభమైంది.జైపూర్ నగరంలో ప్రారంభమైన రెబారి ప్రయాణం, 30సంవత్సరాలకుపైగా తయారీ అనుభవంతో, నేడు వేలాది మంది అభిమానించే బ్రాండ్‌గా ఎదిగింది. సంప్రదాయ కళాత్మకతను ఆధునిక డిజైన్లతో కలిపి ప్రత్యేక ఆభరణాలను రూపొందించడం ఈ బ్రాండ్ ప్రత్యేకత.ఈ ప్రారంభ కార్యక్రమంలో రెబారి ప్రత్యేక కలెక్షన్లుప్రదర్శించబడ్డాయి, వాటిలో:నక్షీ -- సంప్రదాయ చేతిపని కళ,జడౌ -- మొఘల్ శైలిలో నాజూకైన డిజైన్లు, పోల్కీ కట్ చేయని వజ్రాల మెరుపు, సి జెడ్ జువెలరీ -- ఆధునిక మెరుపుతో డిజైన్లు విక్టోరియన్ జువెలరీ -- పాతకాలపు అందాన్ని కొత్తగా చూపించడంమాంగ్ టిక్కా నుండి టో రింగ్స్ వరకు ప్రతి ఆభరణం భారతీయ కళాత్మకతను ప్రతిబింబిస్తూ, పెళ్లిళ్లు, పండుగలు మరియు రోజువారీ వినియోగానికి సరిపోయేలారూపొందించబడింది.ఈ కార్యక్రమానికి మీడియా ప్రతినిధులు, అతిథులు మరియు జువెలరీ అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.రెబారి జువెల్స్ ఈ ప్రారంభంతో దక్షిణ భారత మార్కెట్‌లో తన స్థాయిని మరింత బలపరచుకుంటూ, మరిన్ని నగరాలకు విస్తరించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.ప్రారంభ ఆఫర్లు (ఏప్రిల్ 30, 2026 వరకు):1,00,000 కొనుగోలు చేస్తే ?35,000 విలువైన ఆభరణాలు ఉచితం ?50,000 కొనుగోలు చేస్తే ?18,000 విలువైన ఆభరణాలు ఉచితం?25,000 కొనుగోలు చేస్తే ?9,000 విలువైన ఆభరణాలు ఉచితం ?10,000 కొనుగోలు చేస్తే ?4,500 విలువైన ఆభరణాలు ఉచితంఈ ఆఫర్లు పరిమిత కాలానికి మాత్రమే అందుబాటులో ఉంటాయి.

## ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం..తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నిరుపేదల ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని లాలాబాయి కాలనీ శ్రీ శ్రీ శ్రీ ముద్గల ఈశ్వరాలయం ప్రాంగణంలో శ్రీ ఆనంద చైల్డ్ అండ్ న్యూరో హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ ఆనంద్ కరణం, డాక్టర్ సుష్మ.బి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఇటువంటి వైద్య శిబిరాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, లాలాబాయి కాలనీ ప్రెసిడెంట్ అనిల్ అగర్వాల్, హాస్పిటల్ సిబ్బంది, ట్రస్ట్ ప్రతినిధులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ 60వ పుట్టినరోజు వేడుకలను



' లోకల్ గైడ్'( వైరా) వైరాలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు పట్టణ అధ్యక్షుడు అప్పాం సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జున రావు, వనమా విశ్వేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేయించి స్వీట్స్ పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పువ్వాడ అజయ్ కుమార్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి మరోసారి రాష్ట్ర ప్రజలకు జిల్లా ప్రజలకు సేవలు అందించాలని అన్నారు .పువ్వాడ అజయ్ కుమార్ మంత్రిగా ఉన్న సమయంలో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధిలో నడిపారని ,మరోసారి ఆ అవకాశాన్ని దేవుడు ఆయనకు అందించాలని కోరారు, ఈ సందర్భంగా పలువురు హ్యాపీ బర్త్డే పోవ్వాడ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భూమాత కృష్ణమూర్తి, మహిళా అధ్యక్షురాలు సక్కుబాయి, మాదినేని దుర్గ ప్రసాద్, కామినేని శ్రీనివాసరావు ,ఏదునూరి శ్రీను ,నూకల వాసు, తిరుపతి శ్రీ,ను ఆదూరి ప్రేమ్, కారకొండ బోస్, మరికంటి శివ, బత్తుల లింగారావు, గుజ్జర్లపూడి దేవరాజ్, వజినేపల్లి చక్రవర్తి, పూర్ణ కంటి దాసు, ముదిగొండ వెంకటనారాయణ, నల్లగొండ నాని, మడుపల్లి కృష్ణ, విలాసాగరం నరేష్, దానయ్య ,ముదిగొండ పుల్లయ్య ,యంద్రాతి గోపాలరావు, బొడ్డు రామకృష్ణా ,బండారు శ్రీనివాసరావు, ముదిగొండ పుల్లయ్య ,పణితి శాంతయ్య, షేక్ సైదా, షేక్ పాషా, ఏలూరు నరసింహారావు, పఠాన్ కరీముల్లా ఖాన్, బండారు వాసు ఓర్సు ప్రకాష్ రావుతదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం కార్పొరేషన్



లోకల్ గైడ్'( ఖమ్మం)ఈరోజు స్థానిక మయూరి సెంటర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఖమ్మం గ్యాస్ట్రో, లివర్,కిడ్ని హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్ ,ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించి, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంఛార్జి తుంబురు దయాకర్ రెడ్డి మేయర్ పునుకొల్లు నీరజ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి , తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# తెలంగాణలోమాదిగలకు 11% రిజర్వేషన్ ప్రకారం పదవులు కేటాయించాలి డా.పిడమర్తి రవి



ఖమ్మం :లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్రంలో కులగణన లెక్కల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి వివరాల ప్రకారం మాదిగ జనాభా అతిపెద్ద జనాభాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది అందులో దాదాపు 37 లక్షల జనాభాని ప్రభుత్వం వివరాలు చెప్పింది అది 10.4% గా ఉంది కానీ తెలంగాణ రాష్ట్రంలో 11% ఉన్నటువంటి మాదిగలకు అన్ని విషయాల్లో అంతే శాతం రిజర్వేషన్ ఇవ్వాలి కానీ కాంగ్రెస్ పార్టీ తరపునుంచి మాదిగల ఐదు మంది మాత్రమే ఉన్నారు ఎంపీలు ఒకరు లేరు ఎమ్మెల్సీ ఒకరు లేరు నామినేటర్ పోస్టుల్లో ఒకే ఒక మాదిగ ఉన్నాడు ప్రభుత్వం చెప్పిన లెక్కలకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి అవకాశాలకు పొంతన లేకుండా పోయింది కాబట్టి మాదిగలకు ఇకనుంచి ఇచ్చే ఏ నియమకాలువైన 11% వచ్చినట్టుగా చేయాలని ప్రభుత్వం అదేవిధంగా గతంలో ఉన్నటువంటి నియమాలను నియమకాలు అయిపోతే అందులో కూడా 11 శాతం వచ్చినట్టుగా ప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నా రానున్న నామినేటెడ్ పోస్టులలో జిల్లా పరిషత్ ఎన్నికలలో జిల్లా పరిషత్ చైర్మన్గా మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాం అన్నారు .మధిర మా మాదిగల ఆత్మ గౌరవం టిపిసిసి మాజీ కార్యదర్శి వక్కలగడ్డ చంద్ర శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనగణన చేయించి ఆ యొక్క నివేదిక నివేదికను పబ్లిక్ డొమైన్ ద్వారా ప్రజలంద రికీ అందుబాటులో తెచ్చి అందరి జాతకాలను బయటపెట్టిన మాదిగల పెద్దన్న గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాను రాష్ట్రంలోనే మాదిగ జాతి 37 లక్షలకు పైచిలుకు ఖమ్మం జిల్లాలో 2,00,000 పైగా అతిపెద్ద కులం గా ఉన్నది జిల్లాలు రెండు ఎస్సీ సీట్లలో మధిర మాల దాసరి 0.01% సత్తుపల్లి మాల సామాజిక చెందిన వారి ఎమ్మెల్యేగా ఉన్నారు జిల్లాల్లో ఎస్సీలలో మూడింటి రెండువంతులు ఉన్న మాదిగలకు కనీసం ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ కూడా దక్కకుండా కుట్రలు చేశారు మధిర అనేది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అత్యధిక మాదిగలు 60000 వరకు ఉన్నారు అటువంటి చోట కూడా మాదిగ కనీసం మాల గాని ఎస్సీ ఉపకులానికి చెందిన వారు ఎమ్మెల్యేగా ఉన్నారు దీనిపై గౌరవనీయులు లీడర్ ఆఫ్ లీడర్ ఆఫ్ అపోజిషన్ రాహుల్ గాంధీ ని మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి ని కలిసి వాస్తవాలు తెలియజేస్తాం మధిర నియోజవర్గం మాదిగల ఆత్మగౌరవం మధిర ఈసారి కచ్చితంగా సాధించి తీరుతాము అదేవిధంగా ఖమ్మం జిల్లాలో ఉన్న రెండు ఎస్సీ సీట్లను కూడా సాధించి మాదిగలకే సీటు సాధించి తీరుతాం జిల్లాలో మాదిగలు ఎప్పుడూ కాంగ్రెస్ పక్ష అనే నిలబడి గెలుపులో కీలకపాత్ర పోషించారు అటువంటి వారికి కనీసం ప్రాతినిధ్యం లేకపోవడం అనేది అత్యంత దురదృష్టకరం కాబట్టి మాదిగలకు జరిగిన ఈ అన్యాయాన్ని వెంటనే భర్తీ చేయాలని ప్రస్తుతం జరుగుతున్న కార్పొరేషన్ చైర్మన్ పదవులు మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పదవుల్లో ఖమ్మం జిల్లా మాదిగలకు కేటాయించి న్యాయం చేయవలసిందిగా అదేవిధంగా అదేవిధంగా ఖమ్మం జిల్లాలో మాదిగల ఓట్లతో గెలిచిన మంత్రులు శాసనసభ్యులు ఖమ్మం జిల్లా మాదిగలు జరిగిన అన్యాయాన్ని గురించి ముఖ్యమంత్రి కి పిసిసి అధ్యక్షులు దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే మాదిగలకు న్యాయం జరిగే విధంగా వారు సిఫార్సు చేయగలరని కోరుతున్నాం. అదేవిధంగా బీసీ కులాలకు చెందిన వారు ఖమ్మం జిల్లాలో 50% పైగా ఉన్నారు వారికి కూడా ఎంతో అన్యాయం జరిగినది కాబట్టి రాబోయే ఎన్నికల్లో వారికి కూడా ఒక ఎమ్మెల్యే సీటు ఖమ్మం లోక్సభ సీట్లు బీసీ వర్గాల కేటాయించి ఆయా వర్గాలకు న్యాయం చేయవలసిందిగా కోరారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర. కూసుమంచి మాజీ ఎంపీపీ ఎదవల్లి ముత్తయ్య. కనకం మైసయ్య. కోటమర్తి భాస్కర్. జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తొల రాకేష్. జిల్లా విజయకుమార్. మరియు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు .

# తెలంగాణలో బీజేపీకి ఓటు అడిగే హక్కే లేదు ఇది మహిళా రిజర్వేషన్ బిల్లు కాదు... డిలిమిటేషన్ బిల్లు



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్19(లోకల్ గైడ్ న్యూస్):మహిళా రిజర్వేషన్ బిల్లు ముసుగులో, డిలిమిటేషన్ ప్రక్రియ ద్వారా 2029 ఎన్నికల్లో బీజేపీ గెలుపు కుట్రలు చేస్తుంది.ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ శక్తులు బీజేపీకి తలవంచి దక్షిణాది ప్రయోజనాలను తాకట్టు పెట్టాయిజనగణన, డిలిమిటేషన్ పేరుతో మహిళల ఆశలను రాజకీయ లాభాల కోసం ఉపయోగించుకోవడం సిగ్గుచేటు.మహిళలపై కపట ప్రేమ నటిస్తున్న బీజేపీ... మహిళా రిజర్వేషన్‌ను 2024లో ఎందుకు అమలు చేయలేదు..?రాష్ట్ర గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను ఉపేక్షించబోము. దేశ సమాఖ్య స్ఫూర్తిని కాపాడేందుకు ప్రతిపక్షాలు ఐక్యంగా పోరాడుతూనే ఉంటాం. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.పార్లమెంట్‌లో బీజేపీ కూటమి తీసుకొస్తున్న బిల్లులు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఎంపీలకు ముందస్తు సమాచారం లేకుండా, సరైన చర్చకు అవకాశం ఇవ్వకుండా హడావిడిగా ప్రవేశపెట్టడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు, ముఖ్యంగా ఇండియా కూటమి, ఏకతాటిపైకి వచ్చి బీజేపీ తీరును తిప్పికొడుతున్నాయని తెలిపారు.మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ, 2023లోనే అన్ని పార్టీల సమ్మతితో బిల్లు ఆమోదం పొందిందని గుర్తుచేశారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ తక్షణ అమలు చేయాలని డిమాండ్ చేసిందని, కానీ బీజేపీ ప్రభుత్వం 'జనగణన' 'డిలిమిటేషన్' పేర్లతో కాలయాపన చేస్తోందని విమర్శించారు.ఇది నిజంగా మహిళా రిజర్వేషన్ బిల్లు అయితే 2024కే అమలు చేయాలి. కానీ అమలు చేయకుండా వాయిదా వేయడం వెనుక బీజేపీ రాజకీయ ప్రయోజనాలే ఉన్నాయి" అని ఎంపీ స్పష్టం చేశారు.ఇదే సందర్భంగా 2014 నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వందలాది బిల్లులు ఆమోదం పొందేలా చేసినప్పటికీ, మహిళా రిజర్వేషన్ బిల్లు ఎందుకు అమలు కాలేదో దేశ ప్రజలు ఆలోచించాలని కడియం కావ్య అన్నారు."100 బిల్లులు పాస్ చేసిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం... ఈ ఒక్క కీలకమైన బిల్లును అమలు చేయడంలో ఎందుకు వెనుకంజ వేసింది..?" అని నిలదీశారు.డిలిమిటేషన్ అంశంపై ఎంపీ డా.కడియం కావ్య తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ముసుగుగా పెట్టుకుని, డిలిమిటేషన్ ప్రక్రియ ద్వారా రాజకీయ లాభాలు పొందాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.దక్షిణాది రాష్ట్రాలపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రస్తావిస్తూ, కుటుంబ నియంత్రణ పాటించి అభివృద్ధికి తోడ్పడిన సౌత్ రాష్ట్రాలను శిక్షించేలా డిలిమిటేషన్ చేయడం సరికాదన్నారు. దేశ జీడీపీలో గణనీయమైన వాటా ఇస్తున్న దక్షిణాదిని కేంద్రం చిన్నచూపు చూస్తోందని విమర్శించారు.ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని రాజకీయ శక్తులు బీజేపీకి లొంగిపోతూ, దక్షిణాది ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నాయని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.ఈ నేపథ్యంలో పార్టీలకు అతీతంగా అన్ని దక్షిణాది రాష్ట్రాలు, ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే శక్తులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. "డిలిమిటేషన్ పేరిట జరుగుతున్న కుట్రలను అడ్డుకోవాలి... రాజ్యాంగాన్ని, సమాఖ్య స్ఫూర్తిని కాపాడుకోవాలి" అని కడియం కావ్య స్పష్టం చేశారు.మహిళా సాధికారత విషయంలో కాంగ్రెస్ పార్టీ చరిత్రే సాక్ష్యమని పేర్కొంటూ, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి రాజకీయాల్లోకి తీసుకువచ్చారని, తరువాత పి.వి. నరసింహారావు కాలంలో వాటిని మరింత బలోపేతం చేశారని వివరించారు. ఇక పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన తెలంగాణపై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలపై స్పీకర్‌ను కలిసి రికార్డుల నుంచి తొలగించాలని కోరినట్లు తెలిపారు..కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఈ విషయంపై స్పందించకపోవడం దురదృష్టకరమని, తెలంగాణకు రావాల్సిన నిధులు, హక్కులపై బీజేపీ నాయకులు మౌనం ఎందుకు పాటిస్తున్నారని ప్రశ్నించారు "బీజేపీ చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు నమ్మకూడదు. మహిళా రిజర్వేషన్ పేరుతో రాజకీయ లాభాలు పొందాలనే కుట్రను గుర్తించాలి. తెలంగాణ గౌరవాన్ని కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదు" అని కడియం కావ్య స్పష్టం చేశారు.ఈ మీడియా సమావేశంలో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కే ఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, డీసీసీ అధ్యక్షుడు, కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ పిలుపుతో ఉద్యమకారుల ఫోరం సమావేశం



ఖమ్మం, :లోకల్ గైడ్ :ఏప్రిల్ 19, ప్రతినిధి: ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో "చలో హైదరాబాద్" పిలుపుతో ఈనెల 18న తార్నాకలోని మర్రి కృష్ణ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, డాక్టర్ శీలం పాపారావు, డాక్టర్ పాలకుర్తి కృష్ణ అధ్యక్షత వహించారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గానికి చెందిన టీయూఎఫ్ కన్వీనర్ ఎదురుగట్ల చిట్టిమల్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేషధారణలో నిరసన వ్యక్తం చేస్తూ పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## బాధిత కుటుంబానికి మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి ఆర్థిక సహాయం



మిడ్జిల్ ఏప్రిల్ 19(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండల పరిధిలోని రాణిపేట గ్రామానికి చెందిన బోయ మల్లేష్ కొద్దిరోజుల క్రితం కొత్తపల్లి సమీపంలో జరిగిన బైక్--కారు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. విషయాన్ని మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్, మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డికి తెలియజేయగా, వెంటనే స్పందించిన ఆయన ఆదివారం బాధిత కుటుంబానికి రూ.15,000 ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ సహాయాన్ని మృతుడి భార్య రేణుకకు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు.బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్ బరిగెల, మాజీ సర్పంచ్ నిరంజన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు అమిర్, నాయకులు షబ్బీర్, జగన్, మగ్బుల్, కలీమ్, రహేమాన్, పాషా, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్‌కు దీటుగా సర్కారు బడి!

### అశ్వారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం!

### ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేరండి చేర్పించండి!

### కరపత్రాల ద్వారా పాఠశాల అడ్మిషన్లకై ప్రచారం




అశ్వారావుపేట, లోకల్ గైడ్ : నేటి కాలంలో విద్య అనేది ఒక వ్యాపారంగా మారిపోయింది. కార్పొరేట్ పాఠశాలలు భారీ ఫీజులు వసూలు చేస్తూ, పిల్లలను కేవలం ర్యాంకుల యంత్రాలుగా మారుస్తూ బట్టీ చదువులకు పరిమితం చేస్తున్నాయి. ఇలాంటి తరుణంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అద్భుతమైన వసతులతో, నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రైవేట్ పాఠశాలలకు గట్టి పోటీనిస్తోంది.అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు - అద్భుతమైన వసతులుఈ పాఠశాల కేవలం భవనం కాదు, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయం. ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అత్యున్నత విద్యార్హతలు కలిగి, కఠినమైన పరీక్షల ద్వారా ఎంపికైన వారు. కేవలం పాఠ్యాంశాలే కాకుండా, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి వీరు నిరంతరం కృషి చేస్తున్నారు.పాఠశాల ప్రత్యేకతలు ఇవేడిజిటల్ విద్యా విధానం, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ద్వారా డిజిటల్, ఏఐ తరగతుల నిర్వహణ, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ మరియు యూనిఫాం పంపిణీ, చదువుతో పాటు విద్యార్థులకు బ్యూటీషియన్ మరియు కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ, ప్రతిరోజూ రుచికరమైన, శుభ్రమైన మధ్యాహ్న భోజన సౌకర్యం, ?క్రీడలు, ఇతర సౌకర్యాలు, విశాలమైన ఆట స్థలం, గ్రంథాలయం, ఆధునిక సైన్స్ ల్యాబ్స్, స్వచ్ఛమైన ఆర్వో ప్లాంట్ త్రాగునీరు. ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియంలలో బోధనతో పాటు, ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్, ట్రిపుల్ ఐటి ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణతో ప్రభుత్వం ఉన్నత పాఠశాల విరాజిల్లుతుందని తెలిపారు తల్లిదండ్రులారా.. మీ పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లో!?పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పరుచూరి హరిత (ఎమ్మెస్సీ బీఈడీ) గారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల ఆడంబరాలకు మోసపోయి ఆర్థికంగా భార పడకండి. మా పాఠశాలలో కార్పొరేట్ స్థాయికి మించిన వసతులు, ప్రశాంతమైన వాతావరణం ఉన్నాయి. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్యను, హక్కులను సద్వినియోగం చేసుకోండని పిలుపునిచ్చారు.?అడ్మిషన్ల వివరాలకుఅశ్వారావుపేట మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుచూరి హరిత కోరుతున్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, జూన్ 12 నుండి తరగతులు ప్రారంభం కానున్నాయని వారు తెలిపారు. నాణ్యమైన విద్య, నైపుణ్యంతో కూడిన శిక్షణ, ఉజ్వలమైన భవిష్యత్తు కావాలంటే అశ్వారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలే సరైన వేదికని వారు స్పష్టం చేశారు.

## జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో 82వ వారం విజయవంతంగా కొనసాగిన ఉచిత భోజన కార్యక్రమం.




జడ్చర్ల ఏప్రిల్ 19 లోకల్ గైడ్.జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండల కేంద్రంలో ఆదివారం సంత కావడంతో, ప్రతి ఆదివారం జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత భోజన కార్యక్రమం జరుగుతుంది. అలాగే ఈ ఆదివారం రోజు కూడా సంత కొరకు ( అంగడి) చుట్టుముట్టు గ్రామాలు దాదాపుగా 70 గ్రామాల ప్రజలు సంతకు వస్తారు. జె కె ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత భోజనం మరియు రాగి అంబలి కార్యక్రమం విజయవంతంగా జరిగింది. మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ మండల ఎ ఎం సి చైర్మన్ వి. నరసింహ చారి జెకె ట్రస్ట్ చైర్మన్.

## ఆర్ట్స్ కళాశాలలో క్రికెట్ క్రీడా పోటీలు!



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్19(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఒకరోజు క్రికెట్ క్రీడా పోటీలను ఆదివారం నిర్వహించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలు



నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ క్రీడా పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల శారీరక దృఢత్వం, మానసిక చురుకుదనం పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, జట్టు భావన అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.ఈ పోటీలలో ఆర్ట్స్, సోషల్ సైన్స్, కామర్స్, సైన్స్ విభాగాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలు ఉత్కంఠభరితంగా సాగి ప్రేక్షకులను అలరించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, క్రీడా విభాగం అధ్యాపకుడు డాక్టర్ ఏ.టి.బి.టి. ప్రసాద్, అధ్యాపకులు జితేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పొద్దుతిరుగుడు రైతులకు న్యాయం చేయాలి -- రాష్ట్ర వాటా కొనుగోలు చేయకపోతే ఆందోళన: బీఆర్ఎస్ హెచ్చరిక

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇబ్బందుల్లో పొద్దుతిరుగుడు రైతులు

కొనుగోలు ఆలస్యం మార్కెట్ యార్డుల్లో కుప్పలుగా పంట...దీనికి తోడు అకాల వర్షాలు:ఆందోళన లో రైతులు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 19:సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గుడాల శ్రీకాంత్ గౌడ్, ఆంజనేయులు తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పొద్దుతిరుగుడు రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు.ఇటీవల అసెంబ్లీలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మరియు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గట్టిగా మాట్లాడటంతో మక్కలు, పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. అయితే మార్కెట్ యార్డుల్లో కేంద్ర ప్రభుత్వం వాటా కొనుగోలు ప్రక్రియ మాత్రమే పూర్తైందని, రాష్ట్ర ప్రభుత్వ వాటా కొనుగోలు ఇంకా ప్రారంభం కాలేదని చెప్పారు.రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటను మార్కెట్ యార్డులకు తీసుకువచ్చి కుప్పలుగా వేసుకుని ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం స్పందించకపోవడంతో వారు ఆందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ వాటా కొనుగోలు ప్రారంభించాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణు, మనోజ్ గౌడ్, పర్శరాములు గౌడ్, నరేష్ సందేప్, అమర్, శ్రీకాంత్, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్రాగు నీటి కోసం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి శాశ్వత పరిష్కారం.

సొంత నిధులతో రాజాపూర్ మండల పరిధిలోని నర్సింగ్ తాండ లో మంచినీటి బోరు వేయించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి. ఆదివారం రోజు బోరును ప్రారంభించిన మాతృమూర్తి జనంపల్లి శశికళమ్మ.



జడ్చర్ల ఏప్రిల్ 19 లోకల్ గైడ్.:జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని నర్సింగ్ తండా గ్రామ ప్రజలు వేసవి కాలంలో త్రాగడానికి మంచినీరు లేక ఇబ్బంది పడుతున్న సమయంలో, నర్సింగ్ తాండ గ్రామ ప్రజల దాహార్తిని తీర్చుటకు జడ్చర్ల ఎమ్మెల్యే సొంత నిధులతో మంచినీటి బోరును వేయించడం జరిగింది. ఆదివారం రోజు ఎమ్మెల్యే మాతృమూర్తి జనంపల్లి శశికళమ్మ చేతుల మీదుగా బోరును ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆర్.శ్రీను నాయక్, ఉప సర్పంచ్ యాదగిరి, మాజీ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఆర్.శ్రీను నాయక్, సభావత్ లచ్చి రామ్ నాయక్, సభావత్ నారు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏఎంసి డైరెక్టర్ ఎస్. శ్రీను నాయక్, విశ్లావత్ శ్రీనివాస్ నాయక్,ఎస్. నారాయణ నాయక్,అంజయ్య బాబు,సంజయ్,మరియు సుమన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేరెపల్లి ముత్యాలమ్మతల్లీ ఆలయ నిర్మాణానికి సహకారం

ఖమ్మం జిల్లా, కారేపల్లి :లోకల్ గైడ్, ఏప్రిల్ 19 : కారేపల్లి మండలం పేరుపల్లి గ్రామంలో యాదవ్ సంఘం నిర్మిస్తున్న ముత్యాలమ్మతల్లి ఆలయ నిర్మాణానికి గాను ఆదివారం నాడు పల్లా అశోక్ రెడ్డి , పల్లా సోమిరెడ్డి కుమారులు ఆలయ నిర్మాణంకై 10,116 / రూపాయల నగదును వితరణగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. అలాగే మధ్యనపు సత్యనారాయణ కుమారులు హరిష్ 5,116/- రూపాయల నగదును కమిటీ వారికీ వితరణ గా ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ యాదవ సంఘం సభ్యులు సభ్యులు పెద్దగొల్ల బండారి , వీరమల్లయ్య , బండారి నరసింహారావు , బండారి మురళి, బోళ్ల మధు , జంగిలి నాగులు, బండారి రఘు , తెల్లగొర్ల బద్రి , నున్న లక్షాద్రి , పత్తేం నవీన్ , తదితరులు పాల్గొన్నారు.

## గుట్టకింది గుంప్పు గంగదేవి గుట్టను సందర్శించిన ఇమ్మడి తిరుపతి రావు

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 19 : కారేపల్లి మండలం గుట్టకింది గుంప్పు గ్రామంలో ఇటీవల కాలంలో గోదాం కొరకు త్రవ్వుతున్న మట్టిని గ్రామస్థులు ఆడుకున్న విషయం తెలిసిందే.ఈ సందర్బంగా గ్రామ ప్రజలు గుట్టపైన ఉన్న కాళిక దేవి(గంగాదేవి ) అమ్మవారిని దర్శించుకునేందుకు కారేపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతి రావు నీ ప్రేమతో ఆహ్వానించడం తో అమ్మవారిని , అక్కడ పురాతన సమ్మక్క - సారలమ్మ గద్దెలను కూడా ఈ సందర్బంగా దర్శించుకోవడం జరిగింది . ఈ సందర్బంగా గ్రామ ప్రజలతో ఇమ్మడి తిరుపతి రావు మాట్లాడుతూ మట్టి త్రవ్వకాల వల్ల గద్దెలకు , కాళిక దేవి విగ్రహం కు కూడా సపోర్ట్ లేకుండా పోయింది అంటూ దీనికీ ప్రత్యేక్షంగా కారణమైన సంబంధిత క్వారీ తావ్వక దారునిదే భాధ్యత అంటూ గ్రామ ప్రజలతో ముక్కత్తా కంఠంతో అన్నాడు. ఈ కార్యక్రమంలో కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరావు , తోగర శ్రీను , లక్ష్మీ నర్స్ , రామారావు గుట్టకింద గుంపు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సమస్యలు పరిష్కారించడం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

-ఒక సంవత్సరశీ లొ లక్ష ఉద్యోగా హామీ ఏమైంది?

-కాంగ్రెస్ మేనిఫెస్టో లొ చెప్పిన నిరుద్యోగ భృతి ఎటు పోయింది

-టెట్ పేరుతో నిరుద్యోగుల నుండి అధిక ఫీజుల,ఉచితంగా టెట్ పరీక్షలు నిర్వహించాలీ

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 19 : కారేపల్లి మండల కేంద్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయకుంటే నిరుద్యోగులతో కలిసి తిరుగుబాటు చేస్తాం అంటూ ప్రగతిశీల యువజన సంఘం (పీ వై ఎల్ ) రాష్ట్ర కమిటీ సభ్యుడు భూక్య శివ నాయక్ ప్రభుత్వం పై ధ్వజమేతేనాడు . తెలంగాణ లొ నిరుద్యోగ సమస్య రోజు రోజు కు పెరుగుతుంది అని,ఈ సమస్య ను పరిష్కారం చేయడం లొ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని, అధికారం లోకి వచ్చిన మొదటి సంవత్సరశీ లొ ఒక లక్ష ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టో లొ ప్రకటించి, నిరుద్యోగుల ని ఆకర్శించిందని, వారి ఓట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిందని,అధికారం లోకి వచ్చిన తరువాత వాటిని విస్మరించిందని, నిరుద్యోగభృతి ఎందుకు అమలు చేయడశీలేదో ప్రభుత్వం ప్రకటించాలని, నిరుద్యోగుల కు స్వయం ఉపాధి కల్పిస్తామని రాజీవ్ గాంధీ స్వయం ఉపాధి పేరుతో 65 లక్షల దరఖాస్తుదారులకు స్వయం ఉపాధి ఎప్పుడు కల్పిస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని, గ్రామీణ ప్రాంతాల లో గంజాయి, డ్రగ్స్, మత్తు పద్దర్థాలు, బెల్ట్ షాప్ లు విచ్చలవిడిగా దొరుకుతున్నాయి అని, మద్యం మీద వచ్చే ఆదాయం తో ప్రభుత్వం నడపాటానికి ప్రభుత్వం చాలా సిగ్గు పడాలని, ఎన్నికల ముందు నిరుద్యోగుల కు ఇచ్చిన హామీ లు వెంటనే అమలు జరపాలని,నిరుద్యోగ భృతి ఇవ్వాలని,అన్ని ప్రభుత్వ శాఖల లో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాల భర్తీ చేయడానికి ను వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని,ఉద్యోగాలు లేక ఖాళీగా ఉన్న నిరుద్యోగుల నుండి టెట్ పేరుతో వేలాది రూపాయలు దోచుకుంటున్నారు అని,ఉచితంగా టెట్ (టెట్ )నిర్వహించాలని, ఖమ్మం జిల్లా లో అత్యధికంగా గా కారేపల్లి మండలం లొ గిరిజనులు మొక్కజొన్న లు పండిస్తారని, కానీ ప్రభుత్వం -పాలకులు నేటికి గుండాల లొ మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదని, వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు మద్దత్తు కల్పించాలని అన్నారు , నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయకుంటే పీ యై ఎల్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పై నిరుద్యోగుల తో తిరుగుబాటు చేస్తామని శివ నాయక్ డిమాండ్ చేసినాడు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి.



జడ్చర్ల ఎప్రిల్ 19 లోకల్ గైడ్.జడ్చర్ల మున్సిపాలిటీ 7వ వార్డు పాతబజారుకు చెందిన బొల్లె బయమ్మ అనారోగ్యం తో మరణించడం జరిగింది,ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ కార్మిక విభాగం నియోజక వర్గ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డికి తెలుపగ, ఆయన వెంటనే స్పందించి సంతాపం తెలిపి బాధిత కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో అందించడం జరిగింది. బాధిత కుటుంబానికి మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి అన్ని విధాల అండగా ఉంటానని భరోసానిచ్చారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నవీన్ చంద్ర రెడ్డి, చెన్న కేశవులు,సుంకరి శివ,మరియు నిరంజన్ బాబా,తది తరులు పాల్గొన్నారు.

## దశ దిన కర్మకు జెకే ట్రస్ట్ ద్వారా 25 కేజీల బియ్యం, 5 వేల రూపాయల ఆర్థిక సహాయం.



జడ్చర్ల ఎప్రిల్ 19 లోకల్ గైడ్.జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండల కేంద్రంలో బొడ్క లక్ష్మయ్య అనారోగ్యంతో స్వర్గస్తులైన సందర్భంగా వారి దశదినకర్మ కార్యక్రమానికి జీకే కుటుంబ ట్రస్ట్ ద్వారా 25 కేజీల బియ్యం, మరియు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు జెకె ట్రస్ట్ కుటుంబ సభ్యులు అందివ్వడం జరిగింది. మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ మండల ఏఎంసీ చైర్మన్ వి. నరసింహ చారి జేకె ట్రస్ట్ చైర్మన్. ఈ కార్యక్రమంలో జెకె ట్రస్ట్ సభ్యులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిడిగొండలో ఘనంగా హిందూ సమ్మేళనం




జనగామ టౌన్ (లోకల్ గైడ్):-జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామంలో ఆదివారం హిందూ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. మండలంలోని ఫతేషాపూర్, భానాజీపేట, లక్ష్మీతండా, ఎల్లారెడ్డిగూడెం రామచంద్రగూడెం, శ్రీమన్నారాయణపురం, రఘునాథపల్లి, కన్నాయపల్లి, గబ్బేట గ్రామాల



నుంచి 300 మంది హిందూ బంధువులు హాజరయ్యారు. నిడిగొండలోని శ్రీలక్ష్మీ నృసింహ ఆలయం నుంచి ఉదయం 9 గంటలకు ఆంజనేయ విగ్రహంతో శోభాయాత్ర ప్రారంభమైంది. చిన్నారుల కోలాట పాటలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డా. సునీత రామ్మోహన్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యకారిణి సభ్యులు కుర్రా దుర్గారెడ్డి, స్థానిక సర్పంచ్ బొమ్మ వీరస్వామి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీత రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. హిందూ ధర్మ పరిరక్షణకు హైందవ బంధువులు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. హిందూ సాంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి నేర్పించాలని సూచించారు. హిందువులపై విదర్భీయుల దాడులు శోచనీయమని అన్నారు. మరో వక్త కుర్రా దుర్గా రెడ్డి మాట్లాడుతూ. దేశ రక్షణకు ఆర్ఎస్ఎస్ ఎంతగానో కృషిచేస్తుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ రాజకీయాలకు సంబంధించి కాదని ధర్మ పరిరక్షణకు పాటుపడే సంఘం అని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హిందూ సమ్మేళన కమిటీ అధ్యక్షులు మిల్కూరి రేణుక, ప్రధాన కార్యదర్శి గైనీ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎలపాటి రాంరెడ్డి, మరాఠీ జంపన్న, కోశాధికారి కాట మహేష్, సభ్యులుదీగోజు సాంబచారి బొంగు శ్రీధర్, పెసరు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ, ట్రంప్, నిర్ణయాల వల్ల భారత దేశ రైతన్నకు అన్యాయం.

వెంటనే యూఎస్ ట్రేడ్ డీల్ ను వెనక్కి తీసుకోవాలి.

ట్రంప్,మోడీ, భారత రైతుల ప్రాణాలతో చెలగాటమడుతున్నారు.

యూఎస్ ట్రేడ్, డీల్ వల్ల రైతన్నలకు ఆత్మహత్యలే శరణ్యం.

షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్.



షాద్ నగర్ ( లోకల్ గైడ్ ): మోడీ, ట్రంప్, నిర్ణయాల వల్ల భారతదేశ రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వెంటనే యూఎస్ ట్రేడ్ డీల్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలనిషాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్ల పల్లి శంకర్ అన్నారు. వీరిద్దరూ భారత రైతన్నల ప్రాణాలతో చెలగటమడుతున్నారని, యూఎస్ ట్రేడ్ డీల్ వల్ల రైతన్నలకు ఇక ఆత్మహత్యలె శరణ్యమని విమర్శించారు. ఆదివారం షాద్ నగర్ లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూఎస్ ట్రేడ్ డీల్ వల్ల ఈ దేశ రైతన్నలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, రైతులు పండించిన పంటకు ధర తగ్గితే రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. గతంలో కూడా మూడు రైతు నల్ల చట్టాలను తీసుకొస్తే రాహుల్ గాంధీ మల్లికార్జున ఖార్గే ఆధ్వర్యంలో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడమన్నారు. భారతదేశ వ్యవసాయ రంగాన్ని అమెరికా వ్యాణిజ్య సంస్థల ముందు మోడీ తాకట్టు పెట్టారని ఆదానీ, అంబానీలా కాపాడాందుకే దేశవ్యాప్తంగా రైతులకు మోడీ నిర్ణయాల వల్ల నష్టం జరుగుతుందని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుతూ ఈ దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ పార్లమెంటులో పోరాడుతున్నారని కానీ బిజెపి ప్రభుత్వం మాత్రం మహిళా బిల్లు ముసుగులో ఢిలిమెడిటేషన్ బిల్లు తెచ్చారని దాన్ని ఆయా ప్రాంతీయ పార్టీలతో పాటు కాంగ్రెస్ పార్టీ కూడా వ్యతిరేకించిందని బీజేపీ ప్రభుత్వం ప్రవర్తిస్తున్న తీరును ఈ దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాగేందర్ షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి బస్వం వైస్ చైర్మన్ అందే మోహన్, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, పురుషోత్తం రెడ్డి జంగా నర్సింహా, శేఖర్,రఘు, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

# విద్యలో ప్రతి విద్యార్థి తమలక్ష్యాలను చేరుకోవాలి

నేషనల్ పోలీస్ అకాడమీ రిటైర్డ్ డైరెక్టర్ అరుణ బహుగుణ ఐపీఎస్. ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ. బూర్గుల నర్సింగరావు మనుమడు రాజారావు మేల్కొటే జ్ఞాపకార్థంగా కార్యక్రమాలు. బూర్గుల, కాశిరెడ్డిగూడ, కడియాలకుంట, బూర్గడ్డతండా పంచాయతీ పరిధిలో పంపిణీ.




( లోకల్ గైడ్ షాద్ నగర్)గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని నేషనల్ పోలీస్ అకాడమీ రిటైర్డ్ డైరెక్టర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి మహిళా ఐపీఎస్ అరుణ బహుగుణ అన్నారు. ఆదివారం ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు, బూర్గుల గ్రామ మాజీ సర్పంచ్ బూర్గుల నరసింగ రావు కుటుంబ సభ్యులు కపిల్ రాజారావు మెల్కోటి జ్ఞాపకార్థంగా బూరుగడ్డ తండా, కడియాలకుంట, బూర్గుల, కాశిరెడ్డిగూడ గ్రామాల్లో 1 నుంచి 10వ తరగతి చదివే ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, కథల పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రగతి వెల్ఫేర్ అధ్యక్షులు డా. అలోక్ అగర్వాల్ ఆధ్వర్యంలో కాశిరెడ్డిగూడలో 135బ్యాగ్‌లను, బూర్గులలో 275 బ్యాగులను, కడియాలకుంటలో 42 బ్యాగులను, బూర్ గడ్డ తండాలో 82 బ్యాగ్‌లను, పంపిణీ చేశారు. అనంతరం మిగతా ఉమ్మడి బూర్గుల గ్రామ పంచాయతీ మొత్తంలో 1000 బ్యాగులు విద్యార్థులకి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా రిటైర్డ్ నేషనల్ పోలీస్ అకాడమీ డైరక్టర్ అరుణ బహుగుణ, ఏసీపీ లక్ష్మీ నారాయణ, షాద్‌నగర్ సీఐ సీతారాం, ప్రగతి వెల్ఫేర్ అధ్యక్షులు డా. అలోక్ అగర్వాల్, నరసింగ రావు కుమార్తె మాళవిక మెల్కోటి, ప్రగతి కార్యదర్శి ప్రవీణ్ అగర్వాల్, నూపూర్, అరుణ, ప్రణయ్ బహుగుణ, షాద్‌నగర్ ఎస్ఐ రాజేష్, మూడు గ్రామాల సర్పంచులు, పంచాయతీ సభ్యులు, రిటైర్డ్ ఎంఈఓ గణేష్ కుమార్, రిటైర్డ్ జీహెచ్ఎం రమేష్,, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బూర్గుల గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో దివంగత కపిల్ రాజారావు మేల్కొటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి రిటైర్డ్ నేషనల్ పోలీస్ అకాడమీ డైరక్టర్ అరుణ బహుగుణ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లల్ని చదువులో ప్రోత్సహించి ఉన్నత స్థాయిలో స్థిరపడేలాగా చూడాలన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలను చదువు దూరం చేయకుండా చూడాలని, వారిని బాగా చదివిస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారని విద్యార్థులు తల్లిదండ్రులకు సూచించారు. కపిల్ రాజారావు మెల్కొటి ఎంతో ఉన్నతంగా చదువుకొని బూర్గుల గ్రామానికి మంచి చేయాలని ఎప్పుడు కోరుకునే వాడు అని ఆమె గుర్తు చేశారు. ఆయన జ్ఞాపకార్థం నేడు చిన్నారులకు బ్యాగులు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. ఇక్కడి ప్రాంత ప్రజలకు బూర్గుల నర్సింగరావు కుటుంబ సభ్యులు నిరంతరం అండగా నిలుస్తూ ఉంటారని, ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ద్వారా విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయడం ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా కపిల్ రాజారావు మేల్కొటి తల్లి మాళవిక మాట్లాడుతూ... పిల్లలందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ప్రోత్సహించారు. తమ బిడ్డ గ్రామీణ ప్రాంత విద్యార్థుల అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే వారు అని, ఆయన ఆశయా సాధన కోసం నేడు ఉమ్మడి బూర్గుల గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలల్లోని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అనంతరం ఏసీబీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. నేటి విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఉన్నత చదువులతోనే సమాజంలో గౌరవం, హోదా దక్కుతుందన్నారు. ఈ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ కంప్యూటర్ కోర్సులు లాంటి విద్యాలను నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు, ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సిబ్బంది సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ మురళీకృష్ణ, జగదీశ్, ప్రగతి, శ్రీకాంత్, కార్తిక్, తులసి, లావణ్య, శ్రుతి, కడియాల కుంట తాండ డిప్యూటీ సర్పంచ్ తావు సింగ్ నాయక్, వార్డ్ సభ్యులు చాట్ పట రవీందర్ నాయక్, గోపి నాయక్, ప్రియాంక దేవేందర్ నాయక్, మాజీ డిప్యూటీ సర్పంచ్ రెడ్యా నాయక్ అంగన్వాడీ టీచర్ సుజాత, ఆశ వర్కర్ సరిత, శ్రీను నాయక్, చిట్టి నందిని తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com



# పరీక్షకు వెళ్తుండగా ప్రమాదం.

- బొలెరో ఢీకొని తండ్రి, కుమార్తె కాళ్లు ఫ్రాక్చర్లు,- ప్రమాదంలో బాలుడికి స్వల్ప గాయాలు.- తృటిలో తప్పిన పెను విషాదం.

- పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన.








లోకల్ గైడ్/ తాండూర్: ఓ వ్యక్తి తన పిల్లలను గురుకుల ప్రవేశ పరీక్ష కోసం తన బైక్ పై తీసుకెళ్తుండగా రోడ్డు ప్రమాదం సంభవించిన ఘటన వికారాబాద్ జిల్లా, పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం... పెద్దేముల్ మండలం బండమీది పల్లి గ్రామానికి చెందిన చింతల్ సంజీవ తన మోటార్ సైకిల్‌పై తన కుమార్తె భవాని (10 సంవత్సరాలు, 5వ తరగతి), తన అన్న కుమారుడు ఆకాష్ (7వతరగతి)లను గొట్లపల్లి మోడల్ స్కూల్‌లో నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షకు తీసుకెళుతుండగా, సిద్ధన్నమడుగు తండా, తట్టేపల్లి గ్రామం మధ్యలో ఎదురుగా ఓమ్లా నాయక్ తాండకు చెందిన బొలెరో వాహనం అధిక వేగంతో, అజాగ్రత్తగా నడిపిస్తూ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చింతల్ సంజీవకు ఎడమ కాలుకు ఫ్రాక్చర్ కాగా, అతని కుమార్తె భవానికి కుడి కాలుకు ఫ్రాక్చర్ అయింది. ఆకాష్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ క్రమంలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం వెంటనే సమీప ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. కాగా ప్రమాదానికి కారణమైన బొలెరో వాహన డ్రైవర్‌పై కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్సై ప్రశాంత్ వర్ధన్ వెల్లడించారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు.

- పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్.

- అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత.



లోకల్ గైడ్/ తాండూర్: అధికారుల అనుమతులు లేకుండా ఎవరైనా క్రమంగా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ హెచ్చరించారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ మండలం చైతన్య నగర్ గ్రామ శివారులో తమ సిబ్బందితో కలిసి బీట్ విధులు నిర్వహిస్తుండగా ఆదివారం తెల్లవారుజామున సుమారు 2గంటల సమయంలో అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను గుర్తించి పట్టుకున్నారు.?సరైన పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించడంతో సదరు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు, కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

# "పరిణయమన్నది ప్రభు సన్నిధిలో" ఆధ్యాత్మిక వివాహ గీతం ఆవిష్కరణ.

– తాండూర్ డిఎస్ జనార్ధన్ చేతుల మీదుగా విడుదల.– రచయిత రవీందర్ ఎర్ర ప్రతిభకు పలువురి ప్రశంసలు.–

ఇలాంటి ఆధ్యాత్మిక గీతాలు మరిన్ని రాయాలని ఆశిస్తున్నాం. – తాండూర్ సెంట్రల్ చర్చ్ నిర్వాహకులు జనార్ధన్.





లోకల్ గైడ్/ తాండూర్: తాండూర్ పట్టణంలోనీ సెంట్రల్ చర్చిలో క్రైస్తవ వివాహ వేడుకలకు ప్రత్యేకంగా రూపొందించిన "పరిణయమన్నది ప్రభు సన్నిధిలో" అనే ఆధ్యాత్మిక గీతాన్ని డిఎస్ జనార్ధన్ చేతుల మీదుగా ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ గీతాన్ని పెద్దేముల్ గ్రామానికి చెందినది "రచయిత రవీందర్ ఎర్ర"ఆత్మీయతతో కూడిన సంతోషకరమైన పదాలతో వివాహ బంధం పవిత్రత, భార్యా–భర్తల అనుబంధం, దాంపత్య జీవన విలువలను ప్రతిబింబించేలా రచించగా, ఇజ్రాయెల్ మరియు భావని గీతాన్ని ఆలపించారు. జేఎస్ మ్యూజిక్ సంగీతాన్ని అందించగా, ఎడిటింగ్ బాధ్యతలను ఇజ్రాయెల్.ఆర్ నిర్వహించారు. వివాహ బంధం పవిత్రత, ప్రభు సన్నిధిలో జరిగే పరిణయ మహిమ, దాంపత్య జీవన విలువలను ప్రతిబింబించేలా ఈ గీతం రూపొందింది."నీ చిత్తమునే జరిగించుమయా నీ దీవెనలే కురిపించుమయా" వంటి ఉత్తేజిత పల్లవితో ఈ గీతం శ్రోతలను ఆకట్టుకుంటోంది. సంప్రదాయ భావాలతో పాటు ఆధ్యాత్మిక స్ఫూర్తిని కలగలిపిన ఈ గీతం వివాహ వేడుకల్లో ప్రత్యేక స్థానం సంపాదించనుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిఎస్ జనార్ధన్ మాట్లాడుతూ... ఇలాంటి ఆధ్యాత్మిక గీతాలు కుటుంబ విలువలను, దాంపత్య జీవన సారాంశాన్ని ప్రజలకు చేరవేస్తాయని పేర్కొన్నారు. రచయిత రవీందర్ ఎర్ర, రచనా శైలి ఎంతో హృదయాన్ని తాకేలా ఉందని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక గీతాలు మరిన్ని రచించాలని ఆధ్యాత్మిక సంగీత రంగంలో మరింత ఉత్తమ రచనలు రావాలని ఆకాంక్షించారు. అనంతరం గేయ రచయిత రవీందర్ మాట్లాడుతూ...ఈ గీతాన్ని ప్రతి ఒక్కరు చూసి ప్రోత్సహించాలని కోరారు. ముఖ్యంగా ఈ వివాహ గీతాన్ని చూసి లైక్, షేర్, సబ్స్క్రయిబ్, చేయగలరని కోరారు. అదేవిధంగా భవిష్యత్తులో అన్ని రకాల ఆధ్యాత్మిక గీతాలతో మీ ముందుకు వస్తానని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పాటను వీక్షించి ఆదరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ జనార్ధన్, రచయిత ఎర్ర రవీందర్,పెద్దేముల్ మెథడిస్ట్ సంఘం సభ్యులు మామిల్ల వెంకటయ్య,తలారి గోపాల్, ఎర్ర వెంకట్,సమృద్ధి,ధర్మిది వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ వీరశైవ సమాజం విస్తృత ప్రచారం

– తంబాకు చంద్రశేఖర్ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తున్న సమాజ పెద్దలు.

– 15 మంది సభ్యులతో సమతుల్య ప్యానల్ ఏర్పాటు ప్రశంసనీయం.

– భారీ మెజార్టీతో గెలిపించాలని సమాజ సభ్యులకు చంద్రశేఖర్ పిలుపు.



లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ పట్టణంలో వీరశైవ సమాజం 2026--28 ఎన్నికల కోసం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. తంబాకు చంద్రశేఖర్ గెలిచే లక్ష్యంగా సమాజ పెద్దలు పలువురు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా, తంబాకు చంద్రశేఖర్ ప్యానల్ సభ్యులు ప్రతి ఇంటిని సందర్శించి, అమూల్యమైన ఓటు వేయాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్,సమాజ పెద్దలు పలువురు మాట్లాడుతూ...15 మంది సభ్యులతో సమతుల్యంగా ప్యానల్‌ను రూపొందించడం సంతోషకరమని తెలిపారు. ఈ ప్యానల్ సమాజ అభివృద్ధి కోసం కృషి చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే సమాజ సభ్యులందరూ ఐక్యంగా నిలిచి, ఈ ప్యానల్‌లో ఉన్న అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. గెలిచిన తర్వాత సమాజ అభివృద్ధికి పాటుపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం పెద్దలు తంబాకు చంద్రశేఖర్, గులీ పరమేష్, గౌరీ శంకర్, సిద్ధి లింగం ,శాంతి కుమార్, కిషోర్, భాస్కర్, పటేల్ నరేందర్, శ్రావణ్ కుమార్, శివకుమార్, హరీష్ ,ప్రకాశం, శంకర్, బసనప తదితరులు పాల్గొన్నారు.

# సుదర్శన క్రియతో సుఖశాంతుల జీవనం.

– శ్వాసలో ఆనందం జీవితంలో ఉత్సాహం.– 24 నుంచి 26 వరకు తాండూర్ లో నిర్వహణ.

– శిక్షణ ఉపాధ్యాయురాలు రేణుక.



లోకల్ గైడ్/తాండూర్: సుదర్శన క్రియతో సుఖ శాంతులతో కూడిన జీవితం ఉంటుందని నిర్వాహకులు రేణుక తెలిపారు. తాండూరు పట్టణంలో "ది ఆర్ట్ ఆఫ్ లివింగ్" ఆధ్వర్యంలో ఈనెల 24(శుక్రవారం)నుంచి హ్యాపినెస్ ప్రోగ్రామ్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు రేణుక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీ రవిశంకర్ అభివృద్ధి చేసిన "సుదర్శన క్రియ" శ్వాస ప్రక్రియ ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యం, సంతోషకర జీవనం పొందవచ్చని వారు పేర్కొన్నారు. ఈ ప్రోగ్రామ్ ఏప్రిల్ 24 నుండి 26 వరకు తాండూరు గంజ్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహించనున్నారు. ప్రతిరోజూ రెండు బ్యాచ్‌లుగా ఉదయం 5:30నుంచి 8.30 వరకు, సాయంత్రం 5:30 నుంచి 8.30 వరకు శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ కార్యక్రమంలో యోగా, ప్రాణాయామం, ధ్యానం వంటి సాధనలతో పాటు ఒత్తిడి నియంత్రణ, మానసిక బలం పెంపు, శారీరక శక్తి అభివృద్ధి వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారు ఈ ప్రోగ్రామ్‌లో పాల్గొనవచ్చని నిర్వాహకులు తెలిపారు. ప్రోగ్రామ్‌కు రూ.1200 డొనేషన్‌గా నిర్ణయించగా, ఆసక్తి గల వారు ముందస్తుగా నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు నిర్వాహకులను సంప్రదించవచ్చని తెలిపారు. ఆనందభరిత, ఆరోగ్యకర జీవనానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. పూర్తి సమాచారం కొరకు 9482 678441 నంబరును సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, శిక్షణ ఉపాధ్యాయురాలు రేణుక, వీరు, హరి, సోమనాథ్, తదితరులు పాల్గొన్నారు

# పెరమాండ్ల గుట్టయ్య పరామర్శించిన ఎమ్మెల్యే మురళి నాయక్



లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి :మహబూబాబాద్ జిల్లా ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న నైనాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ పెరమాండ్ల గుట్టయ్య వారి స్వగృహంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ గుట్టయ్య ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారి వెంట నిలబడుతుందని భరోసా కల్పించారు. తన ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మద్ది రాజేష్, వెన్నెం క్రాంతి రెడ్డి, ఆకుతోట సతీష్ మరియు నల్లగుట్ట తండా సర్పంచ్ హేమలత శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గాయపడిన యాదయ్య గౌడ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



మిడ్జిల్ ఏప్రిల్ 19(లోకల్ గైడ్ ):మిడ్జిల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పెద్దాపురం యాదయ్య గౌడ్ ప్రమాదవశాత్తు కిందపడి గాయపడగా, ఈ విషయం తెలుసుకున్న జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి యాదయ్య గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన వైద్యసహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మల్లెంపాటి లక్ష్మీబాయి కీ ఘనమైన నివాళులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 19 : కారేపల్లి మండలం మాణిక్యరం గ్రామానికి చెందిన మాలెంపాటి లక్ష్మీబాయి ఏప్రిల్ 9 నా అనారోగ్యంతో మృతిచెందగా ఆమె దశదినకర్మల సమస్మరణ కార్యక్రమం ఆదివారం వారి స్వగృహం నందు కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులకు కొండబోయిన నాగేశ్వరరావు . కొత్తగూడెం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి , పాలేరు నియోజకవర్గం బిజెపి అధ్యక్షులు నున్న రవి , రిటైర్డ్ ఏఎస్ఐ కామినేని సత్యనారాయణ , డాక్టర్ బిక్కసాని సుధాకర్ , గ్రామపెద్దలు తుళ్లూరి వెంకటేశ్వర్లు(బాబు) , మేకల వీరన్న , ఈదర చలపతిరావు , చాగంటి వెంకటేశ్వర్లు , కాపా చంద్రశేఖరరావు , అడపా పుల్లారావు , తుళ్లూరి పురుషోత్తం రావు , గడిపర్తి వీరభద్రరావు , నాగండ్ల శ్రీనివాసరావు , మాజీ సర్పంచ్ లు ధారావత్ కిషన్ , భూక్య సైదా , భూక్య రంగారావు , మృతురాలి కుమారుడు మల్లెంపాటి పుల్లారావు అల్లుళ్లు సుబ్బారావు , వీరభద్రరావు , రవి తదితరులు పాల్గొని నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణా పై పోలీసుల ఉక్కుపాదం

భారీగా రేషన్ బియ్యం పట్టివేత



నారాయణపేట ఏప్రిల్ 19:నారాయణపేట జిల్లాలో ఇటీవల పోలీసులు,టాస్క్ ఫోర్స్ అధికారులు రేషన్ బియ్యం అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపుతూ భారీగా రేషన్ బియ్యం స్వాధీనంచ్బే సుకుంటున్నారు .తాజాగా ఆదివారం దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలోని విఠలాపూర్ గ్రామ శివారులో పాడుబడిన ఇంట్లో రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్లు వచ్చిన పక్కా సమాచారంతో నారాయణ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ ఆధ్వర్యంలో దామరగిద్ద ఎస్ఐ రాజు, డిటి ఆనంద్, సిబ్బంది శనివారం రాత్రి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మొత్తం 510 బస్తాలు 238 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఒక డీసీఎం వాహనాన్ని స్వాధీ నం చేసుకున్నారు. విచార ణలో ఈ పబ్లిక్ డిస్ట్రిబ్యూ షన్ సిస్టమ్ బియ్యం వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలానికి చెందిన వెంకటే ష్ అనే వ్యక్తికి సంబంధిం చినదిగా గుర్తించారు. అతను గత కొన్ని రోజులుగా దౌల్తాబాద్ మండలం పరిధి లోని గ్రామాల నుంచి తక్కు వ ధరకు రేషన్ బియ్యాన్ని సేకరించి ఇక్కడ దాచి కర్ణాటక రాష్ట్రంలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. పట్టుబడిన రేషన్ బియ్యం వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి, డిటి పంచనామా పూర్తి చేసిన అనంతరం వెంకటేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు దామరగిద్ద ఎస్సై ఎస్ఐ రాజు వెల్లడిం చారు.

# రెండు దశాబ్దాల సేవలకు గౌరవం డాక్టర్ పుట్ట రాజ్‌కు 'వైద్యరత్న' అవార్డు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): బిహెచ్ఈఎల్ జనరల్ ఆసుపత్రిలో రెండు దశాబ్దాలుగా ఆర్థోపెడిక్ వైద్యుడిగా సేవలు అందిస్తూ రోగులకు నాణ్యమైన వైద్యం అందిస్తున్న డాక్టర్ పుట్ట రాజ్‌కు 'వైద్యరత్న' అవార్డు లభించింది. ఆయనను ఉత్తమ ఆర్థోపెడిక్ వైద్యుడిగా ఎంపిక చేసి ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. నిత్యం అంకితభావంతో అందిస్తున్న వైద్య సేవలకు గుర్తింపుగా గతంలో కూడా పలు స్వచ్ఛంద సంస్థలతో పాటు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నుంచి ఉత్తమ వైద్యుడిగా అవార్డులు అందుకున్నారు. ఆరోగ్య రక్షణపై పుస్తకాలు రచించడం, యువత వ్యసనాలకు బానిసలు కాకుండా అవగాహన కల్పించడం, గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా సమాజానికి సేవలందిస్తున్నారు. కర్ణాటక మీడియా క్లబ్ అసోసియేషన్, కర్ణాటక రాష్ట్ర సోషల్ కల్చరల్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యుల జాతీయ సదస్సులో భాగంగా, నగరం లోని పార్క్ హయత్‌లో శనివారం రాత్రి జరిగిన గ్లోబల్ లీడర్షిప్ వేడుకలలో ప్రఖ్యాత నటి జయప్రద చేతుల మీదుగా డాక్టర్ పుట్ట రాజ్‌కు 'వైద్యరత్న' అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ అవార్డు అందుకోవడం పట్ల బిహెచ్ఈఎల్ యాజమాన్యం, అధికారులు, కార్మికులు, వైద్యులు డాక్టర్ పుట్ట రాజ్‌కు అభినందనలు తెలియజేస్తూ సన్మానించారు.

# మిడ్జిల్‌లో మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం

రైతులకు సరైన ధర -- పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ: ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



మిడ్జిల్ ఏప్రిల్ 19(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన మక్కలకు సరైన ధర అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మధ్యవర్తుల ఇబ్బందులు లేకుండా రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి విక్రయించుకోవాలని సూచించారు. రైతులకు మద్దతుగా ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను కొనసాగిస్తామని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, చెల్లింపులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అడిగిన వెంటనే కొనుగోలు కేంద్రం మంజూరు చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిడ్జిల్ ఉమ్మడి మండలం పర్యటన సందర్భంగా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రాజ్యసభ సభ్యుడు వేంనరేందర్ రెడ్డి మిడ్జిల్, ఉర్కొండ మండలాలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులతో త్వరలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే మసిగుండ్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శివపార్వతుల బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు. అలాగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేపట్టారు. సింగం దొడ్డి గ్రామంలో నూతనంగా వేస్తున్న ఖ+ణ పైప్‌లైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తదుపరి గుడిగానిపల్లి మాజీ సర్పంచ్ కృష్ణ కుటుంబానికి చెందిన కుమార్తె, కుమారుడి వస్త్రాలంకరణ కార్యక్రమంలో మిడ్జిల్ కేంద్రంలోని ఎం వి ఎస్ ఫంక్షన్ హాల్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అలవాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంగారు సత్యం గౌడ్ మాజీ జెడ్పిటిసి గౌస్ రబ్బాని, మిడ్జిల్ సర్పంచ్ ఎడ్ల శంకర్ ముదిరాజ్, ఉపసర్పంచ్ మమత, మండల వ్యవసాయ అధికారి సిద్ధార్థ, పిఎసిఎస్ అధికారి బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య, మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఎండి గౌస్, సాయిలు, పెద్ద పెద్దగుండ్ల తాండ సర్పంచ్ రాజు నాయక్ ఉపసర్పంచ్ శ్రీను నాయక్ సర్పంచ్ మన్ని శంకర్ నాయక్ తాండ సర్పంచ్ ధర్మానాయక్ మంగళగిరి తాండ సర్పంచ్ చందు నాయక్ రాణిపేట్ సర్పంచ్ మాధవి మల్లేష్ సర్పంచ్ నాగరాజు గౌడ్ మల్లికార్జున్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి రామస్వామి కోట్ల పర్వతాలు ఉస్మాన్ ఆజాం ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీను నాయక్ శివ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ ఆరోగ్య శిబిరం విజయవంతం.....

జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి........ ప్రముఖ డాక్టర్ శ్రవణ్ కుమార్

100 మంది జర్నలిస్టులకు వైద్య పరీక్షలు ఉచితంగా మందుల పంపిణీ.....



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19 + ఆదివారం జిల్లా కేంద్రంలోని లిమ్రా ఫంక్షన్ హాల్ లో జరిగిన శ్రీ లక్ష్మీ హాస్పిటల్ ఆరో వార్షికోత్సవం సందర్భంగా మెగా హెల్త్ క్యాంప్ లో పట్టణంలోని శ్రీ లక్ష్మీ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులో తమ వృత్తిలో ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రస్తుతం వేసవికాలంలో వడదెబ్బ కొట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆరోగ్యం బాగుంటేనే వార్తల సేకరణకు సాధ్యమవుతుందని మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. జర్నలిస్టులకు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి ఆరోగ్యపరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేయడం పట్ల జర్నలిస్టుల సంఘ నాయకులు ఈ సందర్భంగా ఆయనను అభినందించారు. జర్నలిస్టులు పని ఒత్తిడి తో ఉన్న జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోగ్యమే మహాభాగ్యం అనే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రవణ్ కుమార్ జర్నలిస్టుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించి తన వంతు సహకారంగా ఉచిత వైద్య పరీక్షలతో పాటు మందులను ఇవ్వడం హర్షనీయమన్నారు. వైద్యులకు అన్నివేళలా అండదండలుగా ఉంటూ తమ సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పండ్లరాజు మాట్లాడుతూ జర్నలిస్టులు పని భారంతో తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేసుకోవద్దని



సూచించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించడంలో గత కాంగ్రెస్ ప్రభుత్వంలోని కొంతమందికి ఇవ్వడం జరిగిందని మళ్లీ కాంగ్రెస్ షబ్బీర్ అలీ సహకారంతో పట్టణ జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు అందించడంతోపాటు ఇంటి నిర్మాణం కొరకు ఆర్థిక సహాయం ప్రభుత్వం నుంచి అదేవిధంగాకృషి చేస్తామని అన్నారు. జర్నలిస్టుల సంఘ నాయకులు అందరు కలిసి సమిష్టిగా ప్రభుత్వ నుంచి ఇళ్ల స్థలాలు పొందేందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఎన్ యూ జె రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేంద్రనాథ్, టిడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు రజనీకాంత్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్, కృష్ణ ఉర్దూ దినపత్రిక సియాసాత్ జావిద్ అలీ, సీనియర్ జర్నలిస్ట్ అరిమిశెట్టి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు కారంగుల అశోక్ రెడ్డి, సత్యం, కోయల్కర్ కన్నయ్య లక్క పత్ని గంగాధర్, జర్నలిస్టు నాయకులు నక్క సిద్ధిరాములు, సదక్ సునీల్ ఇంజమూరి వెంకటేశ్వర్లు, ముసర్ల శ్రీనివాసరెడ్డి, సంఘ రాజు ముదాం వెంకటేశ్వర్లుముదాం శంకర్, వేల్పుగొండ రాజు, రమణ,దిశ రాజు, సురేష్, గోవర్ధన్, కౌసర్ శ్రీకాంత్ రెడ్డి, మజీద్ కౌసర్ అలీ అన్వర్ హరీష్, ఇంజమూరు శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీకాంత్ గౌడ్,బి. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ లో 13శాతం తగ్గిన ఎల్ పి జి వినియోగం



న్యూఢిల్లీ : భారతదేశంలో మార్చి నెలలో గ్యాస్ వినియోగం 13శాతానికి పడిపోయింది. పశ్చిమాసియా సంఘర్షణలతో చమురు, గ్యాస్ సరఫరా అంతరాయంతో ఎల్ పి జి వినియోగం దెబ్బతినడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని తాజా గణాంకాలు ఆదివారం వెల్లడించాయి. మార్చిలో ఎల్ పి జి వినియోగం 2.379మిలియన్ టన్నులుగా నమోదైందని, గతేడాది ఇదే సమయంలో వినియోగించిన 2.729 మిలియన్ టన్నుల కంటే 12.8శాతం తక్కువని పేర్కొంది. భారత్ తన ఎల్ పి జి అవసరాల్లో సుమారు 60శాతం దిగుమతిపైనే ఆధారపడుతుంది. ఇందులో అధిక భాగం హోర్ముజ్ జలసంధి నుండి కొనసాగుతుంది. అయితే పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో ఈ జలసంధిని ఇరాన్ మూసివేసింది. మరోవైపు సౌదీ అరేబియా, యుఎఇ నుండి కూడా సరఫరాకు అంతరాయం కలిగింది. గృహ వంటగ్యాస్ లభ్యత కోసం వాణిజ్య సంస్థలు, పరిశ్రమలకు ఎల్ పిజి సరఫరాపై కోత విధించినట్లు కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే.మార్చిలో గృహాలకు విక్రయించిన ఎల్ పి జి సిలిండర్లు 8.1శాతం తగ్గి, 2.219 మిలియన్ టన్నులకు పడిపోగా, గృహేతర విక్రయాలు సుమారు 48శాతం తగ్గాయి. మొత్తంగా ఎల్ పి జి విక్రయాలు ఏకంగా 75.5శాతం మేర పడిపోయాయని చమురు శాఖకు చెందిన పెట్రోలియం ప్రణాళిక, విశ్లేషణ విభాగం (పిపిఎసి) తెలిపింది. దీంతో ఎల్ పిజి సరఫరా కొనసాగుతోందని, గృహ వినియోగదారుల డిమాండ్ కు తగినట్లుగా ఎల్ పి జి పంపిణీ చేశామన్న కేంద్రం వాదనతో పోలిస్తే పిపిఎసి డేటా తక్కువ వినియోగాన్ని చూపుతోంది. కొరతను భర్తీ చేసేదుకు, ఎల్ పి జి ఉత్తత్తిని పెంచేందుకు పెట్రొకెమికల్ ఉత్పత్తి నుండి ఫీడ్ స్టాక్ ను మళ్లించాలని ప్రభుత్వం రిఫైపరీలను ఆదేశించిందని, ఫలితంగా దేశీయ ఎల్ పి జి ఉత్పత్తి ఏడాది క్రితం 1.1 మిలియన్ టన్నులు కాగా మార్చిలో 1.4 మిలియన్ టన్నులకు పెరిగిందని పిపిఎసి తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ( 2025 ఏప్రిల్ నుండి 2026 మార్చి వరకు ) ఎల్ పి జి ఉత్పత్తి, గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో 12.8 మిలియన్ టన్నుల నుండి 13.1 మిలియన్ టన్నులకు పెరిగింది. మార్చి నెల మినహాయింపు అయినప్పటికీ.. 2026 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఎల్ పి జి వినియోగం 60శాతం పెరిగి 33.212 మిలియన్ టన్నులకు చేరుకుంది.

## 'మోదీ జీ.. మీ ప్రసంగం చట్ట విరుద్ధం'



కోల్‌కతా: ప్రధాని నరేంద్ర మోదీ శనివారం( ఏప్రిల్ 18వ తేదీ) రాత్రి జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాజకీయ ప్రచారం కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రధాని మోదీ దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. దేశాన్ని ఉద్దేశించి మాట్లాడేటప్పుడు నిజాయితీగా మాట్లాడాలని, కానీ మీరు(మోదీ) ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా మాట్లాడటం దురదృష్టకరమన్నారు. ఆదివారం(ఏప్రిల్ 19వ తేదీ) హుగ్లీ జిల్లాలోని తారకేశ్వర్‌లో జరిగిన ఒక ర్యాలీలో ఆమె మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లుపై జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం ద్వారా ప్రధాని మోదీ.. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కోసం చట్టవిరుద్ధమైన ప్రచారం చేశారని ఆరోపించారు. వారు (బీజేపీ) రాజకీయ ప్రచారాల కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేశారు. మేము దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాము మరియు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (వీజజ) ఉల్లంఘన జరిగింది' అని మమతా బెనర్జీ ధ్వజమెత్తారు. తాము మహిళా రిజర్వేషన్ బిల్లు వ్యతిరేకం కాదని ,డీలిమిటేషన్ బిల్లుకు మాత్రమే వ్యతిరేకమన్నారు. డీలిమిటేషన్ అంశం మోదీ పొలిటికల్ అజెండాగా మమతా అభివర్ణించారు. శనివారం జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో కాంగ్రెస్ మరియు దాని మిత్రపక్షాలను ఉద్దేశించి ప్రధాని మోదీ హెచ్చరిస్తూ పాపం చేసినందుకు భారతదేశ మహిళలు వారిని తీవ్రంగా శిక్షించడం ఖాయమన్నారు. మరోవైపు నేటి పశ్చిమ బెంగాల్ పర్యటనలో భాగంగా ప్రస్తుతం అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్‌పై తన దాడిని కొనసాగించారు. శాసనసభలలోకి ఎక్కువ మంది మహిళలు ప్రవేశించకుండా నిరోధించడానికి తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ), కాంగ్రెస్‌లు కుమ్మక్కయ్యాయని ఆరోపించారు మోదీ. ప్రస్తుతం పశ్చిమబెంగాల్‌లో రాజకీయ సమర శంఖారావం మరింత వేడెక్కింది. మోదీ వర్సెస్ మమతా అన్నట్లుగా పశ్చిమబెంగాల్ ఎన్నికల ప్రచారం వేడిక్కింది. ని

## 'చంద్రబాబు ఎందుకు వెనకడుగు వేస్తున్నారు?'



విజయవాడ: చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్ల కోసం అఖిలపక్ష సమావేశం జరిగిందని మాజీమంత్రి జోగి రమేష్ అన్నారు. ఓబీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్‌లో ప్రైవేట్ బిల్లు పెట్టిన పార్టీ వైఎస్సార్‌సీపీ అని చెప్పారు. అసెంబ్లీలో చట్టం చేసిన మొదటి వ్యక్తి వైఎస్ జగన్ అని తెలిపారు. ఓబీసీ రిజర్వేషన్ల కోసం వైసీపీ కట్టుబడి ఉందని జోగి రమేష్ తెలిపారు. ఓబీసీ రిజర్వేషన్లకు చంద్రబాబు అనుకూలమా? వ్యతిరేకమా? అని నిలదీశారు. ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలనే ఆలోచన ఉంటే ఈరోజు మీటింగ్‌కు టీడీపీ నేతలు వచ్చుండేవారని చెప్పారు. ఓబీసీ రిజర్వేషన్లపై చంద్రబాబు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. బీసీలను ఎందుకు మోసం చేస్తున్నారో చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలను మేయర్లు, జిల్లా పరిషత్ ఛైర్మన్లను చేశారని జోగి రమేష్ చెప్పారు. ఎమ్మెల్యేలు, మంత్రులుగా అవకాశం కల్పించారని అన్నారు. రాజ్యసభలో బలహీన వర్గాల వ్యక్తులను అడుగుపెట్టేలా చేశారని తెలిపారు. బీసీ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని తెలిపారు. బీసీలు బలహీనులు కాదని, బలవంతులని నమ్మిన వ్యక్తి వైఎస్ జగన్ అని చెప్పారు.

## తెలంగాణలో పలుచోట్ల వడగండ్ల వాన బీభత్సం



నిజామాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని పలు చోట్ల వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలతో పాటు నిజామాబాద్ రూరల్, బాల్కొండ నియోజకవర్గాల్లో వడగండ్ల వాన కురిసింది. నిజామాబాద్‌లో పలు చోట్ల గంట పాటు వడగండ్ల వాన కురిసింది. నిజామాబాద్ జిల్లాలోని సిరికొండ, కొండూరు, మైలారం, పెద్ద వాల్గోట్ , చిన్న వాల్గోట్, భీం గల్‌లో వడగండ్ల వానతో జనజీవనం ఒక్కసారిగా స్తంభించిపోయింది. రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం నీటిపాలైంది. అకాల వర్షంతో అరబెట్టిన ధాన్యం తడిసిపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఇక హైదరాబాద్‌లో పలు చోట్ల వడగండ్ల వాన పడింది. ప్రధానంగా సుచిత్రా సర్కిల్, కొంపల్లి పరిసర ప్రాంతాల్లో వడగండ్ల వాన కురిసింది. సికింద్రాబాద్, తిరుమలగిరి, అల్వాల్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, మియాపూర్, చందానగర్, చింతల్, సూరారం, దుండిగల్‌లో కూడా వడగండ్ల కురిసింది. భారీ వర్షానికి కొన్ని చోట్ల వడగండ్లు ఇంట్లోకి సైతం వచ్చి పడ్డాయి. వాతావరణ మార్పులతో తెలంగాణలో పలుచోట్ల అకాల వర్షాలు పడతాయని ముందుగానే అధికారులు హెచ్చరించారు. రేపు, ఎల్లుండి కూడా తెలంగాణలో అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు అధికారుల ప్రకటన బట్టి తెలుస్తోంది.

# బ్యాక్టీరియాకు బ్యాడ్ టైం!




స్పెషల్ డెస్క్: బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల చికిత్సకు మానవాళి దశాబ్దాలుగా యాంటీబయోటిక్స్ వినియోగిస్తుండటంతో ఆ మందులకు నిరోధకత పెంచుకొని మొండి బ్యాక్టీరియా 'సూపర్ బగ్స్'గా మారిన నేపథ్యంలో పరిశోధకులు కొత్త యాంటీబయోటిక్స్ కనుగొనడానికి కృత్రిమ మేధ (ఏఐ) సాయం తీసుకుంటున్నారు. ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీ మసాచూసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ)లో మెడికల్, బయోలాజికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ అయిన జేమ్స్ జె. కాలిన్స్ నేతృత్వంలోని బృందం ఈ దిశగా పరిశోధనలు సాగిస్తోంది. ఏయే రసాయన అణువులు బ్యాక్టీరియాను చంపగలవు.. ఏవి చంపలేవు అనే సమాచారాన్ని జనరేటివ్ ఏఐ మోడల్‌కు అందించడం ద్వారా అత్యంత ప్రభావవంతమైన యాంటీబయోటిక్స్ తయారీకి అవసరమైన రసాయన సమ్మేళనాన్ని పొందే మార్గాన్ని ఈ బృందం కనుగొంది.

### ప్రయోగం సాగింది ఇలా..

తమ ప్రయోగంలో భాగంగా కాలిన్స్ బృందం ఇప్పటికే తెలిసిన యాంటీబయోటిక్స్ రసాయన నిర్మాణాలను ఉపయోగించి ఒక జనరేటివ్ ఏఐ మోడల్‌కు శిక్షణ ఇచ్చింది. యాంటీబయాటిక్ అణువులు ఎలా పనిచేస్తాయో జనరేటివ్ ఏఐ మోడల్ నేర్చుకొని దాని ఆధారంగా 4.5 కోట్లకుపైగా రసాయన నిర్మాణాల పనితీరును పరిశీలించింది. కేవలం మూడు రోజుల వ్యవధిలోనే హాలిసిన్ అనే యాంటీబయోటిక్ క్యాండిడేట్ (చక్కెర వ్యాధికి మందుగా ఉముయోగించేందుకు వీలుగా గతంలో ప్రీ--క్లినికల్, క్లినికల్ ప్రుయోగాల్లో వాడిన ఒక రసాయన అణువు) మొండి బ్యాక్టీరియాకు విరుగుడుగా పనిచేస్తుందని గుర్తించింది. ప్రస్తుత యాంటీబయోటిక్స్ రసాయన నిర్మాణాలతో పోలిస్తే హాలిసిన్ రసాయన నిర్మాణం పూర్తి భిన్నమైనది కావడం విశేషం. దీంతో కాలిన్స్ బృందం హాలిసన్‌ను మొండి బ్యాక్టీరియా సహా వివిధ రకాల బ్యాక్టీరియాలపై పరీక్షించగా ఇది వాటి శక్తి ఉత్పత్తిని దెబ్బతీయడం ద్వారా సమర్థంగా నాశనం చేసింది. ఎంఐటీ శాస్త్రవేత్తలు చేపట్టిన మరో అధ్యయనంలో పూర్తిగా కొత్త యాంటీబయోటిక్ అణువులను సృష్టించడానికి జెనరేటివ్ ఏఐని ఉపయోగించారు. ఈ ఏఐ మోడల్ 3.6 కోట్లకుపైగా రసాయన సమ్మేళనాలను రూపొందించి పరీక్షించింది. ఎంఆర్ఎస్ఏ, గొనేరియా వంటి మొండి ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పనిచేసే రసాయన అణువులను ఇది గుర్తించింది. ఈ సమ్మేళనాలకు ప్రస్తుతమున్న ఏ రకమైన యాంటీబయోటిక్స్‌తోనూ పోలిక లేదు. ఇవి బ్యాక్టీరియా కణ త్వచాన్ని దెబ్బతీయడం ద్వారా వాటిని నాశనం చేస్తాయి.

### పార్కిన్సన్ వ్యాధి చికిత్స కోసం..

పార్కిన్సన్ వ్యాధికి మెరుగైన మందులను కనుగొనే ప్రయత్నాల్లో భాగంగా 2024లో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ బయోఫిజిక్స్ ప్రొఫెసర్ మిచెల్ వెండ్రూస్కోలో, ఆయన సహచరులు మెషీన్ లెర్నింగ్‌ను ఉపయోగించారు. చివరకు ఈ ప్రక్రియ ద్వారా ఐదు ఆశాజనకమైన అణువులను గుర్తించారు. మరోవైపు హార్వర్డ్ మెడికల్ స్కూల్‌లో ఒక ఏఐ మోడల్ దాదాపు 8,000 మందులను గుర్తించింది. వాటిని 17,000 కంటే ఎక్కువ అనారోగ్య సమస్యలకు తిరిగి ఉపయోగించే అవకాశం ఉంది.

### ప్రారంభ దశల్లోనే ఏఐ దోహదం..

మందులకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం ఫార్మా కంపెనీల వద్ద ప్రైవేట్‌గా ఉండటంతో పరిశోధకులకు ఆ సమాచారం అందుబాటులో ఉండట్లేదు. ఫలితంగా లక్ష్యాలను గుర్తించడం, అణువులను పరిశీలించడం వంటి ప్రారంభ దశల్లోనే ప్రస్తుతం ఏఐ దోహదపడుతోంది. దీంతో ఏఐ ద్వారా కనుగొనే అనేక మందులు రోగులకు చేరడానికి కొన్నేళ్లు పట్టే అవకాశం ఉంది. కాగా, 2017--22 మధ్యకాలంలో 12 కొత్త యాంటీబయోటిక్స్ మాత్రమే ఆమోదం పొందగా వాటిలో ఎక్కువ భాగం ఇప్పటికే అందుబాటులో ఉన్న మందుల మాదిరిగానే ఉన్నాయి.

# తప్పుడు ప్రకటనలకు గూగుల్ చెక్

**గతేడాది మొత్తం 830 కోట్ల యాడ్స్ తొలగింపు**

**వాటిలో భారత్ నుంచి 48 కోట్లకుపైగా ప్రకటనలు**

**జెమినై ఏఐ సాయం తీసుకుంటున్న సెర్చ్ ఇంజన్**




స్పెషల్ డెస్క్: ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో సైబర్ నేరాలు, మోసపూరిత ప్రకటనలు పెద్ద సవాల్ విసురుతుండగా టెక్ దిగ్గజాలు ఏఐ సాయంతో వాటికి చెక్ పెడుతున్నాయి. గతేడాది ప్రపంచవ్యాప్తంగా నిబంధనలను ఉల్లంఘించిన వందల కోట్ల యాడ్స్‌ను నిలువరించినట్లు సెర్చ్ ఇంజన్ రారాజు గూగుల్ తెలిపింది.

### 60 కోట్ల మోసపూరిత ప్రకటనలు..

సెర్చ్ ఇంజన్ మార్కెట్లో ప్రపంచవ్యాప్తంగా గూగుల్‌కు 90 శాతానికిపైగా వాటా ఉంది. గూగుల్ లక్షలకొద్దీ వెబ్‌సైట్లలో కోట్లకొద్దీ ప్రకటనలను ప్రదర్శిస్తోంది. ఆటోమేటెడ్ తనిఖీలు ఉన్నప్పటికీ ప్రకటనల సంఖ్య విపరీతంగా ఉండటంతో కొన్ని హానికరమైన యాడ్స్ కూడా ప్రదర్శితమవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా గతేడాది నిబంధనలను ఉల్లంఘించిన 830 కోట్ల ప్రకటనలను గూగుల్ నిరోధించడం లేదా తొలగించడమో చేసింది. అలాగే 2.49 కోట్ల ప్రకటనకర్తల ఖాతాలను రద్దు చేసింది. భారత్‌లో నిబంధనలకు పాతరేసిన 48.37 కోట్ల యాడ్స్‌ను గూగుల్ తొలగించింది. 17 లక్షల ప్రకటనకర్తల ఖాతాలను నిలిపివేసింది. తప్పుదోవ పట్టించే ప్రకటనలు, పెద్ద కంపెనీల పేర్లను వాడుకొని అవి నిజమైన కంపెనీలే అని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేయడం, ఇతర కంపెనీల లోగోలు, ఫొటోలు, కంటెంట్‌ను అనుమతి లేకుండా వాడుకొని రూపొందించిన యాడ్స్ వాటిలో ఉన్నాయి. తాము చెక్ పెట్టిన యాడ్స్‌లో స్కామ్‌లకు సంబంధించిన 60.2 కోట్ల ప్రకటనలు, 40 లక్షల ఖాతాలు ఉన్నాయని కంపెనీ 2025 యాడ్స్ సేఫ్టీ రిపోర్ట్‌లో వెల్లడించింది.

### నేరగాళ్ల చేతిలోనూ ఏఐ..

ఇంత భారీ మొత్తంలో ఉన్న మోసపూరిత ప్రకటనలను మనుషులు తనిఖీ చేయడం అసాధ్యం. పైగా ఇటువంటి యాడ్స్‌ను పెద్ద ఎత్తున సృష్టించడానికి సైబర్ నేరగాళ్లు ఓ అడుగు ముందుకేసి జనరేటివ్ ఏఐని ఉపయోగిస్తున్నారు. వాటిని రియల్ టైమ్‌లో గుర్తించి అడ్డుకోవడానికి జెమినై ఏఐ సాయం తీసుకుంటున్నట్లు గూగుల్ వెల్లడించింది. గూగుల్ ఏఐ మోడల్స్ వందల కోట్ల రకాల సంకేతాలను.. అంటే ఒక అకౌంట్ ఎంత పాతది, వినియోగదారుల ప్రవర్తన ఎలా ఉంది, ప్రకటనలు ఇచ్చే విధానం వంటి అంశాలను తనిఖీ చేస్తుంది. వైరస్‌లు లేదా హ్యాకింగ్ ముప్పులు యూజర్లకు చేరకముందే ఈ వ్యవస్థ వాటిని గుర్తించి ఆపేస్తుందని గూగుల్ తెలిపింది. 830 కోట్ల యాడ్స్‌లో వాటిని ఎవరూ చూడకముందే 99% కంటే ఎక్కువగా నిరోధించినట్లు కంపెనీ వెల్లడించింది.

# ధరలు పైపైకి.. ఉపాధి పాతాళానికి




దేశంలో అన్ని వస్తువులు, సేవల ధరలు సెగలు కక్కుతుండడం, మరోవైపున ఉపాధి క్షీణించిపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఖర్చులు పెరిగి ఉపాధి లేక ఆదాయాలు తరిగిపోవడంతో కుటుంబాలు అప్పులపాలవుతుండడం బాధాకరం. ప్రభుత్వ శాఖలు వెల్లడించే గణాంకాలు, వివిధ సంస్థలు నిర్వహించిన సర్వేలు పరిశీలిస్తే రానున్న రోజుల్లో ఈ పరిస్థితి ఇంకెంత భయానకంగా మారుతుందో! బుధవారం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది మార్చిలో టోకు ధరల సూచీ 3.88 శాతానికి చేరింది. గత 38 నెలల కాలంలో ఇది అత్యధికం కావడం ఆందోళనకరం. ఫిబ్రవరిలో 2.13 శాతంగా ఉన్న ఈ ధరల సూచీ.. కేవలం నెల రోజుల వ్యవధిలోనే భారీగా ఎగబాకింది. మార్చి నెలలో ముడి చమురు ధరలు 51.57 శాతం మేర పెరగడమే ధరల మంటకు ప్రధాన కారణం. సామాన్యులు ఎక్కువగా ఉపయోగించే నూనె గింజల ద్రవ్యోల్బణం 22.81 శాతం పెరగడం గమనార్హం. టోకు ధరల సూచీలో 64 శాతానికి పైగా వాటా ఉన్న తయారీ రంగ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం మార్చిలో 3.39 శాతానికి చేరుకుంది. ఫిబ్రవరిలో 3.21 శాతంగా ఉన్న రిటైల్ ఆహార ద్రవ్యోల్బణం మార్చిలో 3.4 శాతానికి పెరిగింది. మరోవైపు వినియోగదారుల ధరల సూచీ 3.40 శాతానికి చేరింది. వర్షాభావ పరిస్థితులు గనుక తలెత్తితే ఆహార వస్తువుల ధరలు పెరిగి వచ్చే ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 5 శాతం దాటే ప్రమాదం ఉందన్న నిపుణుల హెచ్చరికలు బెంబేలెత్తిస్తున్నాయి. ధరలలా ఎగసిపోతుంటే వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలు కునారిల్లిపోతున్నాయి. అమెరికా యుద్ధోన్మాదంతో అంతర్జాతీయంగా ఇంధన సరఫరా గొలుసు దెబ్బతినడంతో దేశంలో వంట గ్యాస్ కొరత తీవ్రమయ్యింది. ఫలితంగా భారతీయ రెస్టారెంట్ రంగం నెలకు రూ.79,000 కోట్ల భారీ ఆర్థిక నష్టాన్ని చవిచూస్తోందని పిహెచ్‌డి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండిస్ట్రీ (పిహెచ్‌డిసిసిఐ) తన తాజా నివేదికలో వెల్లడించింది. దేశంలో ప్రస్తుతం ఈ రంగంపై ప్రత్యక్షంగా ఆధారపడి జీవిస్తున్న 85 లక్షల మందిలో దాదాపు 5 నుండి 7 లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆ నివేదిక హెచ్చరిస్తోంది. విమాన ప్రయాణాలు రద్దు కావడం, గగనతల ఆంక్షలు, విమానాల దారి మళ్లింపు వంటి సమస్యలను విమానయాన సంస్థలు ఎదుర్కొంటున్నాయని పిహెచ్‌డిసిసిఐ పేర్కొంది. ఈ రంగం సుమారు రూ.17,000-18,000 కోట్ల మేర నష్టపోవచ్చని అంచనా వేసింది. దేశ జిడిపిలో 8 శాతం వాటా కలిగి 4 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తున్న పర్యాటక, ఆతిథ్య రంగాలు ఈ సంక్షోభంతో అగాధంలోకి వెళ్తున్నాయి. ఇవి కొన్ని రంగాల ఉదాహరణలే! దేశంలో సామాన్యుల పరిస్థితి ఏమీ బాగోలేదని.. అప్పుల భారం పెరిగిపోతుందని క్లైంట్ అసోసియేట్స్ ప్రయివేటు వెల్త్ మేనేజ్‌మెంట్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. దేశ జిడిపిలో కుటుంబాల అప్పులు ఏకంగా 6.2 శాతానికి ఎగిశాయని తెలిపింది. కోవిడ్ కంటే ముందు 4.1 శాతంతో పోల్చితే ఇది భారీ పెరుగుదల కావడం ఆందోళనకరం. మరోవైపు ప్రజల నికర ఆర్థిక పొదుపు జిడిపిలో 7.7 శాతం నుండి 5.2 శాతానికి క్షీణించింది.

ఇది ఆర్థిక వ్యవస్థలో ప్రమాద ఘంటికలను మోగిస్తోంది. భారతీయ కుటుంబాలు నిత్యావసరాల కోసం కూడా అప్పులపై ఎక్కువగా ఆధారపడుతున్నాయని నివేదిక పేర్కొంది. ఇల్లు గడవడానికి సైతం అనేక కుటుంబాలు అప్పులపైనే ఆధారపడటంతో 2016 నుంచి 2025 మధ్య క్రెడిట్ కార్డుల వినియోగం ఏటా సగటున 25.2 శాతం చొప్పున పెరిగింది. వ్యక్తిగత రుణాలు 20.1 శాతం వేగంతో పెరుగుతున్నాయి. దేశ ఆర్థిక వృద్ధి కంటే అప్పులు పెరిగే వేగం రెట్టింపుగా ఉండటం ఆందోళన కలిగించే విషయం. ప్రజలు ఇఎంఐలపైట వస్తువులను కొనుగోలు చేయడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. కుటుంబాల అప్పులు పెరగడం, పొదుపు క్షీణించడం వంటివి భవిష్యత్తులో ప్రజల కొనుగోలు శక్తిని మరింత తగ్గించవచ్చు. పెరుగుతున్న రుణ భారం, తగ్గుతున్న పొదుపు రేటు సామాన్యుడి కొనుగోలు శక్తిని హరించివేస్తున్నాయి. ఫలితంగా క్షేత్రస్థాయిలో ఆర్థిక మందగమనం పొంచి ఉందన్న వాదనకు ఈ గణాంకాలు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రభుత్వాలు తగు చర్యలు చేపట్టకపోతే సంక్షోభం ఇంకా తీవ్రతరం కావచ్చు. తస్మాత్ జాగ్రత్త!

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు: మార్కెట్ కమిటీ



మంథని, ఏప్రిల్ 19 వ్యవసాయ మార్కెట్ కమిటీ మంథనిలో ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశానికి కూడుదుల వెంకన్న అధ్యక్షత వహించారు. సమావేశంలో మాట్లాడుతూ ఈ సీజన్‌లో నీటి సౌకర్యం సమృద్ధిగా ఉండటంతో వరి ధాన్యం అధికంగా వచ్చిందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపడతామని తెలిపారు. రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కుడుదుల వెంకన్న, వైస్ చైర్మెన్ ముస్కుల ప్రశాంత్ రెడ్డి, సభ్యులు మంథని సదానందం, కనబోయిన ఓదెలు, ఎం.డి. అంకుస్, రేగళ్ల రామ్మోహన్ రావు, ఉదరి శంకర్, రావికంటి వెంకటేష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీపతి భనయ్య (మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్), మబ్బు తిరుపతి, గొల్లపల్లి శ్రీనివాస్, అక్కపాక సదయ్య. రైతులు శీలం సత్యనారాయణ రెడ్డి, బొట్ల సత్తయ్య, శీలం రాజిరెడ్డి, బొడ్డు రాధా, బందెల శ్రీనివాస్.

## సాధువెల్లి ల్లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన.. సర్పంచ్ ప్రసాద్



యాదగిరిగుట్ట,ఏప్రిల్ 19 :రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సాధువెల్లి సర్పంచ్ సుంకె ప్రసాద్ సూచించారు. ఆదివారం సాధువెల్లి గ్రామంలో ఆజీవా ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని న్యాయమైన ధర పొందాలని అన్నారు. దళారుల మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీస్ సంస్థ డైరెక్టర్ కోక్కలకొండ నిమ్మయ్య,ఆజీవా డైరెక్టర్ కొక్కలకొండ అరుణ,ఉపసర్పంచ్ డొంకెన శ్రీకాంత్ గౌడ్,వార్డు సభ్యులు డొంకెన బాలరాజు గౌడ్,గణేష్ గౌడ్,ఈడెం రామకృష్ణ,ఇంజ మణెమ్మ యాకయ్య, మాజీ సర్పంచ్ ఎల్లుబాయి,సుంకె సుగుణమ్మ,ఆజీవాసీఈవో కోక్కలకొండ మహేష్,మీస వెంకటేష్,హమాలి సంఘం నాయకులు,గ్రామ పెద్దలు,రైతులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మిక సమస్యలపై ప్రభుత్వం చర్చలు జరపాలి



మంథని, ఏప్రిల్ 19 : స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆదివారం మంథనిలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంథనిలోని వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి స్కీంను ఆర్టీసీ కార్మికులు విజయవంతం చేస్తున్నారని, అయితే ఈ ప్రక్రియలో వారు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సమ్మె చేయడం కార్మికుల హక్కు అని, ఆ హక్కును నిర్వీర్యం చేసే చర్యలను ప్రభుత్వం నిలిపివేయాలని అన్నారు. విద్యుత్ బస్సుల పేరుతో కార్మికులను ఇతర రీజియన్లకు బదిలీ చేసే చర్యలను కూడా నిలిపివేయాలని కోరారు. ఆర్టీసీ కార్మికుల ఉద్యమానికి పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెంకల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని లింగన్న, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వేల్పుల సురేష్, కార్మిక సంఘం నాయకులు సర్వర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ ఉన్నంతవరకు మోడీ ఆటలు సాగవు



యాదగిరిగుట్ట ఏప్రిల్ 19 :యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారి మీడియా సమావేశంపార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్ (131వ రాజ్యాంగ సవరణ) ముసుగులో దేశ సమాఖ్య స్వరూపాన్ని దెబ్బతీయాలని చూసిన మోడీ,అమిత్ షా కుట్రలను కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ,ఖర్గే గారి నాయకత్వంలో పటాపంచలు చేసిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు. యాదగిరిగుట్ట లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు..ఒకవేళ పార్లమెంట్లో బిల్లు నెగ్గితే బిజెపి తమ ఘనతగా, ఓడిపోతే ప్రతిపక్షాలను టార్గెట్ చేద్దామని కుట్ర పన్నింది..గతంలో ఇలాగే 2020లో రైతులపై నల్ల చట్టాలు తెద్దామని ప్రజలను వచ్చిన తీవ్ర వ్యతిరేకతతో బిజెపి బొక్క బోర్ల పడింది..తెలంగాణ రాష్ట్రం తరపున, దక్షిణాది రాష్ట్రాల ఐక్యత కోసం కృషి చేస్తున్న శ్రీ రేవంత్ రెడ్డి గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.2024లో రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు ఎత్తేద్దామని, బలహీన వర్గాలని దెబ్బతీయాలని కుట్ర పన్నింది. దేశంలో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ గారు ఉన్నంతవరకు బిజెపి ఆటలు సాగవు.మోదీకి కౌంట్‌డౌన్ మొదలైంది. దక్షిణాది రాష్ట్రాలకు మోదీ అన్యాయం చేయాలని చూస్తుంటే, శ్రీ రాహుల్ గాంధీ గారు, మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు గట్టిగా నిలబడి ఈ రోజు బిల్లును అడ్డుకోవడం గొప్ప విషయం.ఇప్పుడున్న 543 సీట్లతోనే మహిళా రిజర్వేషన్ అమలు చేస్తే కాంగ్రెస్ పార్టీ మద్దతిస్తుంది.బిజెపి పార్టీ ప్రవేశపెట్టిన మూడు బిల్లులో మహిళా అంశం లేదు.డీలిమిటేషన్ పేరుతో మళ్ళీ అధికారం లోకి రావడం కోసం ప్రయత్నం చేస్తున్న భారతీయ జనతా పార్టీ..మహిళా లోకానికి భారతీయ జనతా పార్టీ బేషరతుగా క్షమాపణ చెప్పాలి .రాజకీయ అవసరాల కోసం రాజకీయ ఎత్తుగడల కోసం మహిళలని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయాలనుకుంటే భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీకి మనుగడ ఉండదు.. మహిళా రిజర్వేషన్ బిల్లుపై కూడా బీజేపీ వైఖరి స్పష్టంగా లేదు. ఈ బిల్లు విషయంలో బీజేపీ ద్వంద్వనీతి కనిపిస్తుంది. మహిళా బిల్లును అమలు చేయాలనే ఉద్దేశం లేకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం బిల్లును వాడుకుంటున్న విధానం నిన్న తేటతెల్లమైంది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి వ్యాఖ్యలే ఈ విషయాన్ని బయటపెట్టాయి.బిల్లు ఆమోదం పొందకపోయినా తమకు నష్టం లేదని చెప్పడం వారి అసలు ఉద్దేశాన్ని వెల్లడిస్తుంది.. దక్షిణాది రాష్ట్రాలను బలహీనపరిచే ప్రయత్నాలను ప్రజలు గట్టిగా తిప్పికొడుతున్నారు. ఈ నేపథ్యంలో 'ఇండియా' కూటమి దేశాన్ని రక్షించే శక్తిగా నిలుస్తోంది. భవిష్యత్తులో కూడా ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి, చిన్న రాష్ట్రాల హక్కులను రక్షించడానికి మా 'ఇండియా' కూటమి పోరాటం కొనసాగుతుందన్నరు.

# బయట తిరిగేవారు ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నది జాగ్రత్తగా ఉండగలరు

### చారకొండ యశ్వంత్ కుమార్ ఎన్జీవో



చిన్నంబావి ఏప్రిల్ 19 ప్రతినిధి–:చిన్నంబావి మండల ప్రజలు ఎండలు ఎక్కువగా ఉన్నందున ఏప్రిల్ 19 నుండి మే 31 వరకు, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎవరూ బయటకు (ప్రత్యేకంగా బహిరంగ ప్రదేశాలకు) వెళ్లకూడదు చారకొండ యశ్వంత్ కుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఎందుకంటే ఉష్ణోగ్రత 45లీజ నుండి 55లీజ వరకు పెరగవచు కావున తగు జాగ్రత్తలు సూచనలు పాటించవలసిందిగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఈ సమయంలో భూమి మీద నేరుగా 70% అతినీలలోహిత సూర్య కిరణాలు ప్రసరిస్తాయి. ఎవరికైనా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా అకస్మాత్తుగా అస్వస్థత కలిగితే వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి. గాలి సరిగా వచ్చేలా గదుల తలుపులు తెరిచి ఉంచండి. మొబైల్ వినియోగాన్ని తగ్గించండి, అధిక వేడి కారణంగా మొబైల్ పేలే ప్రమాదం ఉంది. జాగ్రత్తగా ఉండండి మరియు ఈ సమాచారాన్ని ఇతరులకు తెలియజేయండి. డాక్టర్ల సలహా మేరకు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఆహార పదార్థాల చేర్పులు మార్పులు చేసుకోగలరని ఈ సందర్భంగా చారకొండ తెలియజేశారు. పెరుగు, మజ్జిగ, నిమ్మ పండు రసం వంటి చల్లని పానీయాలను ఎక్కువగా తీసుకోండి. చాలా ముఖ్యమైన సమాచారం రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు 47లీజ నుండి 55లీజ వరకు పెరుగుతాయి. కొన్ని ప్రాంతాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగించే వేడి గాలులు ఉండే అవకాశం ఉంది. కాబట్టి ఈ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించండి. కార్లలో, బైకులపై ప్రయాణం చేసే ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకొని ఉదయం సాయంత్రం మాత్రమే బయలుదేరే విధంగా ప్రయత్నం చేయాలని తెలియజేస్తున్నాను. వాహనాలలో ఉంచకూడని వస్తువులు గ్యాస్ పదార్థాలు, లైటర్లు, మరియు బ్యాటరీలు వాహనాల్లో తీసుకెళ్లేటప్పుడు తగు జాగ్రత్తగా తీసుకోవాలి. గాలి ప్రసరణ కోసం కారు కిటికీలు కొద్దిగా తెరిచి ఉంచండి. కారు ఇంధన ట్యాంక్‌ను పూర్తిగా నింపకండి సాయంత్రం సమయంలో మాత్రమే కారులో ఇంధనం నింపండి. మధ్యాహ్నం సమయంలో కారులో ప్రయాణం చేయడం నివారించండి. ప్రయాణ సమయంలో టైర్లలో అధిక గాలి నింపకండి. విష పూరితమైన కీటకాలు, తేళ్లు మరియు పాములు చల్లని ప్రదేశాల కోసం ఇళ్లలోకి రావచ్చు కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలని చారకొండ యశ్వంత్ కుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఎక్కువగా నీరు మరియు ద్రవాలు తాగండి గ్యాస్ సిలిండర్‌ను ఎండలో ఉంచవద్దు, విద్యుత్ మీటర్లపై అధిక లోడ్ వేయవద్దు, అవసరమైన గదుల్లో మాత్రమే ఎయిర్ కండిషనర్ ఉపయోగించండి. ప్రతి 23 గంటలకు కనీసం 30 నిమిషాలు విశ్రాంతి తీసుకోండి. బయట ఉష్ణోగ్రత 4547లీజ ఉన్నప్పుడు, ఇంట్లో ఏసీ ని కాళీ ప్రదేశాల వద్ద ఉంచండి. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నేరుగా సూర్యకాంతి మీద పడుతుంది కాబట్టి ఈ సమయంలో సూర్యకాంతిని తప్పించుకునే విధంగా ఉండండి. ఎండలు విపరీతంగా ఉన్నందువలన తగు జాగ్రత్తలు తీసుకుంటూ పిల్లలు, వయోవృద్ధులు, ప్రత్యేక శ్రద్ధలతో ఉండాలని ఈ సందర్భంగా చారకొండ యశ్వంత్ కుమార్ తెలియజేయడం జరిగింది.

## రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజా ప్రయోజనాలు బలి

### తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి



తాడిపత్రి ఏప్రిల్ 19 దేశ రాజకీయాలు కేవలం ఓట్ల వేటగా మారాయని,పాలకులకు రాజకీయ ప్రయోజనాలే తప్ప ప్రజాప్రయోజనాలు పట్టడం లేదని రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి ధ్వజమెత్తారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు."చెల్లికి మళ్ళీ మళ్ళీ పెళ్లి" అన్న సినిమా డైలాగ్ చందంగా, ఎప్పుడో ఆమోద ముద్ర పడాల్సిన మహిళా బిల్లును పదేపదే సభలోకి తెస్తూ విలువైన సమయాన్ని వృథా చేస్తున్నారని విమర్శించారు. ఇందులో పాలకులకు రాజకీయ లబ్ధి తప్ప, మహిళా సాధికారతపై చిత్తశుద్ధి కరువైందని ఎద్దేవా చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా చీల్చిన విభజన చట్టంపై నేడు ఏ పార్టీ మాట్లాడకపోవడం హాస్యాస్పదమన్నారు.విభజనకు లేఖలు ఇచ్చిన పార్టీలు, నేడు ఆ చట్టంలోని హామీల అమలుపై సభలో ఎందుకు చర్చించడం లేదని ప్రశ్నించారు.పోలవరం తరహాలో రాయలసీమలోని తుంగభద్ర, కృష్ణా నదులపై జాతీయ ప్రాజెక్టులను ఎందుకు విభజన చట్టంలో చేర్చలేదని ఏ రాజకీయ పార్టీ నిలదీయకపోవడం రాయలసీమపై వారికున్న వివక్షకు నిదర్శనమని మండిపడ్డారు.విభజన చట్టంలో ఉన్న 'కడప ఉక్కు పరిశ్రమ' నిర్మాణంపై అటు ఎన్డీయే ప్రభుత్వాన్ని నిలదీయడంలో ఇటు కాంగ్రెస్ పార్టీ వైఫల్యం చెందిందని విమర్శించారు. రాయలసీమ పారిశ్రామికాభివృద్ధిపై ఏ పార్టీకి చిత్తశుద్ధి లేదని ఆయన స్పష్టం చేశారు.జనాభా నియంత్రణ పాటించినందుకు తెలుగు రాష్ట్రాలకు బహుమతి ఇవ్వాల్సింది పోయి,డీలిమిటేషన్ పేరుతో సీట్లు తగ్గించి శిక్ష వేయడం దారుణమని, అనంతపురం లాంటి అతిపెద్ద జిల్లాలకు ప్రాతినిధ్యం తగ్గించడం వివక్షేనని పేర్కొన్నారు.కేవలం ఎన్నికల ఎరగా ఉచిత పథకాలను చూపే పార్టీలు, శాశ్వత అభివృద్ధినిచ్చే ప్రాజెక్టులను, పరిశ్రమలను విస్మరించడం దారుణమని, ఇప్పటికైనా ప్రజలు మేల్కొని ఈ రాజకీయ వ్యూహాలను గమనించాలని నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు.

## గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్

ఏలూరు జిల్లా ,కైకలూరు ,ఏప్రిల్ 1919/04/2026 ఈరోజు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్



కమిటీ చైర్మన్ కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కైకలూరు మండలం కైకలూరులో తాలూఖా సెంటర్ నందు స్వాతంత్ర సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న 20వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి లచ్చన్న అని ఆయన సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్ అని అన్నారు. వారు చేసిన కృషి, సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, నియోజకవర్గం టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ఎన్డీఏ .నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కడపలో లాసెట్ మోడల్ పరీక్ష ఘన విజయం

కడప, ఏప్రిల్ 19 పట్టణం లోని బసవ రామ తారకం లా కాలేజీలో రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జి శ్రీ షైక్ మొహమ్మద్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన లాసెట్ ప్రవేశ మోడల్ పరీక్ష ఆదివారం విజయవంతంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్‌బీఆర్‌టీఎం లా కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ జహీరుద్దీన్, కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జి. రాఘవ రెడ్డి, అడ్వకేట్ శ్రీ కె. రామకొండయ్య, మంసూర్ లా అకాడమీ స్థాపకులు శ్రీ మంసూర్ హాజరయ్యారు.అతిథులు ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించి పరీక్షను ప్రారంభించారు. వారి సాన్నిధ్యం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పరీక్షలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. నిర్వాహకులు పాల్గొన్న విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.




## మంత్రి సత్యకుమార్ యాదవ్ కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే అమిలినేని

### రేపటి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా మెగా రక్తదానం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి, ఎమ్మెల్యే



కళ్యాణదుర్గం :మంత్రికి ఘన సన్మానం చేసిన ఎమ్మెల్యే, యాదవ్ సోదరులు కళ్యాణదుర్గం పట్టణానికి విచ్చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, టీడీపీ, కూటమి నాయకులు..రేపటి రోజున విజనరి లీడర్, ప్రపంచ మేధావి, అభివృద్ధి ప్రధాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినం సందర్భంగా ప్రజావేదిక నందు ఘనంగా వేడుకలతో పాటు మెగా రక్త దాన శిబిరం కోసం చేసిన ఏర్పాట్లను, ప్రజావేదికను మంత్రి సత్యకుమార్ యాదవ్ కి చూపించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు. ఇంట్లో భోజనం అనంతరం మంత్రి కి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఘనంగా సన్మానం చేయగా, యాదవ సోదరులు మంత్రికి సన్మానం చేయటం జరిగింది.

## ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకుందాం,దేవినేని ధర్మతేజ

### మెగా రక్తదానంలో పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేయండి..ప్రాణదాతలు కండి





కళ్యాణదుర్గం రక్తదాతలకు 3 లక్షల ప్రమాద భీమ సౌకర్యంఅనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండల కేంద్రంలో అన్ని పంచాయతీల ముఖ్య నాయకులు,కార్యకర్తలతో టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ మండల పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు ధనుంజయ గ్రామ కమిటీ అధ్యక్షులు రంగనాథ్ తో కలసి సమావేశం నిర్వహించారు.ముందుగా సమావేశానికి విచ్చేసిన ధర్మతేజ కి ఘనస్వాగతం పలికారు.అనంతరం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆలయంలో ఆయనకు పూలమాల సమర్పించారు. వైసీపీ పార్టీకి చెందిన వజీర్ సాబ్ తెలుగుదేశం పార్టీలోకి ధర్మతేజ చేత పసుపు కండువా కప్పుకుని పార్టీలోకి చేరారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, విజనరి లీడర్, దేశం గర్వించదగ్గ నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని




సురేంద్ర బాబు ప్రజావేదిక నందు పెద్ద ఎత్తున వేడుకలతో పాటు, మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకుని పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని, రక్తదానం చేసే వారికి 3 లక్షల రూపాయలు ప్రమాద భీమ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, యానిమెటర్లు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పూజ నియమావళి పుస్తక ఆవిష్కరణ...

ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ నరుకుళ్ళ రాజేశ్వరి అప్పారావు.




సత్తుపల్లి ఆర్సి/ ఏప్రిల్19:అయ్యప్ప స్వామి మాల ధారణ ప్రాముఖ్యత, పూజ నియమావళి, భక్తి గీతాలను పొందుపరుస్తూ సుమారు సంవత్సర కాలం శ్రమించి మొండ్రు క్రాంతి కుమార్(గురు స్వామి) స్వీయ రచన,



సమకూర్పుతో రూపుదిద్దుకున్న పుస్తకాన్ని కిష్టారం కోదండ రామాలయం ఆలయ కమిటీ సభ్యులు నరుకుళ్ళ శేషగిరిరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిష్టారం గ్రామ సర్పంచ్ నరుకుళ్ళ రాజేశ్వరి అప్పారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందూ దేశంలో హిందువుల ఉనికి ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారిందని, హిందుత్వంలో చైతన్యం తేవడానికి మొండ్రు క్రాంతి కుమార్ వంటి కవులు తమ వంతు బాధ్యతను నిర్వహించాలని కోరారు. అనంతరం మొండ్రు క్రాంతి కుమార్ (గురు స్వామి) మాట్లాడుతూ హిందువుల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తానని, చిన్నారులకు బాల్యంలోనే విద్యతోపాటు హిందూ ప్రాముఖ్యత తెలుపుతూ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పుస్తక ముద్రణకు సహకరించిన జేష్ట శ్రీధర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావి నాగేశ్వరరావు, మాచినేని నరేంద్ర, కొడిమెళ్ళ అప్పారావు, కొలపనేని ధనుంజయ్, గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ధాన్యం కాటాలు చేపట్టాలి..
## మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి...

టిడిపి నేత బొంతు భాస్కరరావు డిమాండ్...



సత్తుపల్లి ఆర్సీ న్యూస్): వేంసూరు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ కాటాలు జరగటం లేదని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు బొంతు భాస్కరరావు, మండల నాయకులు విజయలక్ష్మీ ఆరోపించారు. రోజుల తరబడి ఎండబెట్టిన ధాన్యం నిల్వలు ఉన్నా,గోనె సంచులు వచ్చినప్పటికీ కాటాలు వేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. మండలంలో వందల ఎకరాలలో మొక్కజొన్న సాగు నిర్వహించారని, కొనుగోలు కేంద్రం లేక, రైతులు అతి తక్కువ ధరలకే అమ్ముకునే దుస్థితి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అధికారులు స్పందించి ధాన్యం కాటాలు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకుంటే ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందన్నారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు చేపట్టి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని కోరారు.

## 19 ఏళ్లకే కేంద్ర ఉద్యోగం... 22లో కస్టమ్స్ ఇన్‌స్పెక్టర్‌గా ఖమ్మం యువకుడు జనకనూరి విహారి సంచలనం!

ఖమ్మం యువకుడు జనకనూరి విహారి అరుదైన ఘనత -- 22 ఏళ్లకే కస్టమ్స్ అధికారిగా చరిత్ర!

ఎస్ఎస్సి సిజిఎల్ లో ద్వితీయ విజయం -- 22 ఏళ్లకే కస్టమ్స్ ఇన్‌స్పెక్టర్‌గా విహారి రికార్

ఖమ్మం నుంచి జాతీయ స్థాయికి -- 22 ఏళ్లకే కస్టమ్స్ అధికారిగా విహారి ఘన విజయం!



సత్తుపల్లి అర్సీ /:ఖమ్మం జిల్లాకు చెందిన యువకుడు జనకనూరి విహారి విశేష ప్రతిభతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాడు. ఖమ్మంలోని ఎస్‌బీఐటీ రోడ్ నివాసి అయిన విహారి, హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్‌లో విద్యాభ్యాసం పూర్తి చేశారు. చిన్న వయస్సులోనే ఉన్నత లక్ష్యాలను సాధించాలని సంకల్పించిన ఆయన, 19 ఏళ్ల వయస్సులోనే 2023లో జరిగిన ఎస్ఎస్సి సిజిఎల్ పరీక్షలో విజయం సాధించి, భారత ప్రభుత్వం హోం మంత్రిత్వ శాఖలో ఉద్యోగాన్ని పొందారు.తదుపరి, తన ప్రతిభను మరింత మెరుగుపరుచుకుంటూ 2025లో మళ్లీ ఎస్ఎస్సి సిజిఎల్ పరీక్షను రాసి, అత్యున్నత స్థాయి పోస్టుగా భావించే కస్టమ్స్ విభాగంలోని ఇన్‌స్పెక్టర్ (ప్రివెంటివ్ ఆఫీసర్) హోదాను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ (సిబిఐసీ ), ఆర్థిక మంత్రిత్వ శాఖలో సాధించారు.ఈ విజయంతో 2025 ఎస్ఎస్సి సిజిఎల్ లో అత్యంత చిన్న వయస్సులో కస్టమ్స్ అధికారిగా ఎంపికైన వ్యక్తిగా విహారి నిలిచారు. ఆయన సాధించిన ఈ అరుదైన విజయంపై కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యువతకు ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారు.

## రామగుండం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా కాంపల్లి శ్రీనివాస్ నియామకం



గోదావరిఖని 19 ఏప్రిల్ తెలంగాణ అంబేద్కర్‌యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల కాంతం ఆదేశాల మేరకు గోదావరిఖని ఎల్.బి నగర్‌కు చెందిన కాంపల్లి శ్రీనివాస్‌ను రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా ఆదివారం నియమించారు. కాంపల్లి శ్రీనివాస్ గత పది సంవత్సరాలుగా దళిత ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటున్నందున ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలాగే పెద్దపల్లి జిల్లా ఇంచార్జీ కుక్క చంద్రమౌళి చేతుల మీదుగా నియామక పత్రాన్ని కాంపల్లి శ్రీనివాస్‌కు అందజేశారు. అదే విధంగా తనను ఈ పదవిలో నియమించిన రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల కాంతం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి అలాగే రాష్ట్ర నాయకత్వానికి, పెద్దపల్లి జిల్లా దళిత నాయకులకు కాంపల్లి శ్రీనివాస్ జై భీమ్ నినాదంతో కృతజ్ఞతలు తెలిపారు.

# పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పై

ప్రధాన మంత్రికి ఫిర్యాదు చేసిన స.హా. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ

- రాఘవపూర్ మాజీ ఎంపీటీసీ రేషన్ డీలర్ తోట శ్రీనివాస్ ఎంపీటీసీ గౌరవ వేతనం రికవరీ , చీటింగ్ కేస్ చేయకపోవడం- ప్రభుత్వ జీవో అమలులో కలెక్టర్ కోయ శ్రీ హర్ష నిర్లక్ష్యం పై క్రమశిక్షణ , చట్టపరమైన చర్యలు తీసుకోవాలి - నోటీసుల ప్రకారం రికవరీ చేయని ఎంపీడీవోలపై చర్యలు తీసుకోవాలి





ఉమ్మడి కరీంనగర్ జిల్లా న్యూస్ :పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ తన గ్రామంలో ఉన్న తోట శ్రీనివాస్ అనే వ్యక్తి ఒక రేషన్ డీలర్ ( చౌక ధరల ) దుకాణాన్ని కలిగి ఉండి ఎంపీటీసీ పదవిలో ఉంటూనే ప్రభుత్వం నుండి రెండు విధాలుగా ప్రయోజనాలను పొందుతున్నారని బొబ్బిలి సత్యనారాయణ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు చేసిన ఫిర్యాదు పై ఎంపీటీసీ , రేషన్ డీలర్ తోట శ్రీనివాస్ గౌరవ వేతనాన్ని రికవరీ తిరిగి చెల్లించుటకు లేఖ నెం. ఎ/16/2024, తేదీ: 02/02/2024 ద్వారా రూ. 3,23,000/- చెల్లించాలని ఆ తేదీన అప్పటి పెద్దపల్ల ఎంపీడీవో ఎం.రాజు ఎంపీటీసీ , రేషన్ డీలర్ తోట శ్రీనివాస్ కు నోటీసులు జారీ చేశారు. మొదటి నోటీసు జారీ చేసిన ఎంపీడీవో ఎం. రాజు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం, ములుగు జిల్లా, వెంకటాపూర్ మండలం కు బదిలీపై వెళ్లారని మొదటి నోటీసు జారీ చేసి 4 నెలల 23 రోజులు గడిచాయని అంటే తాను పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన తేదీ అయిన 8 జూలై 2024 నాటికి , మొదటి నోటీసు జారీ చేసి ప్రస్తుతం వరకు 26 నెలలు గడిచాయి. ఇప్పటికీ గౌరవ వేతనం రికవరీ జరగలేదు, 2 వ నోటీసు లేఖ నెం. ఎ/16/2024 - 2, తేదీ: 20/03/2024. గతంలో పెద్దపల్లి ఎంపీడీఓగా పనిచేసిన జి. శ్రీనివాస్, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం, సిద్దిపేట జిల్లా డీఆర్డీఏ లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ విభాగంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. అతను 2 వ నోటీసు జారీ చేయగా, బొబ్బిలి సత్యనారాయణ 8 జూలై 2024న కలెక్టర్ కు ఫిర్యాదు చేసే నాటికి 2 వ నోటీసు జారీ చేసి 3 నెలల 5 రోజులు అయ్యింది. ఇప్పటికి 2 వ నోటీసు జారీ చేసి 24 నెలలు గడిచాయి. అయినప్పటికీ రికవరీ జరగలేదు. రేషన్ డీలర్ తోట శ్రీనివాస్, 22 జూన్ 2024 తేదీన పెద్దపల్లి ఎంపీడీఓ కార్యాలయానికి ఎంపీటీసీ పోస్టుకు తన రాజీనామా దరఖాస్తును సమర్పించారు. పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కె. నరేందర్ కూడా 25 జూన్ 2024 తేదీ గల ఆమోద ఉత్తర్వును జారీ చేశారు. పెద్దపల్లి ఎంపీడీఓ జి. శ్రీనివాస్ 18 జూలై 2024 న మాజీ ఎంపీటీసీ తోట శ్రీనివాస్‌కు 3 వ నోటీసు జారీ చేశారు. 3వ నోటీసు జారీ చేసి 22 నెలలు గడిచినా, ఎటువంటి రికవరీ జరగలేదు. పై నోటీసుల రికవరీ గురించి ప్రస్తుత పెద్దపల్లి ఎంపీడీఓ కె. శ్రీనివాస్ కు చాలా సార్లు ప్రత్యక్షంగా కలిసి తెలియజేసినప్పటికీ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఎటువంటి రికవరీ జరగడం లేదని రికవరీ కోసం 4 వ నోటీసు పంపడం లేదని అంతే కాకుండా రాఘవపూర్ మాజీ ఎంపీటీసీ తోట శ్రీనివాస్ పదవికి రాజీనామా చేయడానికి ముందు ఎంపీడీఓలుగా పనిచేసిన ఎం. రాజు , జి.శ్రీనివాస్ , ప్రస్తుత పెద్దపల్లి ఎంపీడీఓ కె.శ్రీనివాస్ , పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కె. నరేందర్ , పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వీరందరూ తమ విధులను పూర్తిగా నిర్లక్ష్యం , అలసత్వం , ఆలస్యం విధుల దుర్వినియోగం చేశారని. ఫలితంగా, రాఘవపూర్ మాజీ.ఎంపీటీసీ , రేషన్ డీలర్ తోట శ్రీనివాస్ కు జారీ చేసిన నోటీసుల రికవరీ జాప్యం అవుతుందని రాఘవపూర్ ఎంపీటీసీగా , రేషన్ డీలర్‌గా కూడా పనిచేసిన తోట శ్రీనివాస్ 2019 నుండి 2024 వరకు రేషన్ డీలర్‌గా తాను మొత్తం రూ.6,52,1503 కమీషన్ , అదే కాలంలో ఎంపీటీసీగా రూ.3,23,000 గౌరవ వేతనం అందుకున్నారని మొత్తంగా, అతను రూ.9,75,153 పొందారు. ఇది పూర్తిగా చట్టవిరుద్ధంగా జరిగిందని తాను ఫిర్యాదులో తెలిపిన అధికారులందరి పై సమగ్ర విచారణ జరిపి , తగిన న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాన్ని , ప్రజలను, అధికారులను మోసం చేయకుండా నిరోధించడానికి, రాఘవపూర్ మాజీ ఎంపీటీసీ తోట శ్రీనివాస్ కు అధికారులు జారీ చేసిన రూ.3,23,000/-ను ప్రభుత్వానికి చెల్లించేలా రికవరీ ఆదేశించాలని ఫిర్యాదులో తెలిపారు. మొదట్లో మాజీ ఎంపీటీసీ సభ్యుడు రేషన్ డీలర్ అయిన తోట శ్రీనివాస్, 2019 లో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పార్టీలో నాయకుడిగా ఉంటూ తన ఎంపీటీసీ పదవిని కాపాడుకోవడానికి రాజకీయ పలుకుబడిని ఉపయోగించారు. ఆ తర్వాత, 2024 లో తన ఎంపీటీసీ పదవిని నిలుపుకునే ప్రయత్నంలో, అతను కాంగ్రెస్ పార్టీ లో తిరిగి చేరి, తన పదవిని కాపాడుకోవడానికి మరోసారి తన పలుకుబడిని ఉపయోగించారు. ఫలితంగా, పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కె.నరెందర్ , పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి బి.గంగయ్య ముఖ్యంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పూర్తిగా రాజకీయ ఒత్తిడికి లొంగిపోయారని తత్ఫలితంగా, వారు సదరు మాజీ ఎంపీటీసీ సభ్యుని పై చట్టపరమైన చర్యలు చీటింగ్ , క్రిమినల్ కేసులు నమోదు చేయడంలో, లేదా రూ.3,23,000 రికవరీ మొత్తానికి నోటీసులు జారీ చేయడంలో విఫలమయ్యారని తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాకు చెందిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష పై శాఖాపరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తేదీ : 01 ఏప్రిల్ 2026 తేదీన ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ ఇండియా భారతదేశ ప్రధానమంత్రి కి స.హ.చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు పూర్తి వివరాలు , పత్రాలను తదుపరి తగు చర్యలకు గాను తేదీ 04 ఏప్రిల్ 2026 న పిఎంఓ పబ్లిక్ గ్రీవెన్స్ పోర్టల్లో నమోదు చేయబడి రిజిస్టర్ నెంబర్ కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా స.హ.చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ తన ఫిర్యాదును స్వీకరించి పబ్లిక్ గ్రీవెన్స్ పోర్టల్లో రిజిస్టర్ నెంబర్ కేటాయించడం పై భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష పై శాఖాపరమైన క్రమశిక్షణ చట్టపరమైన , కఠినమైన చర్యలు తీసుకోవాలని తన ఫిర్యాదు ద్వార ప్రధానమంత్రి ని కోరానని ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అవినీతి భూతం...

కార్యదర్శులపై సస్పెన్షన్ డిమాండ్‌తో ప్రజాగర్జన

మండల కార్యాలయాలు దోపిడీ అడ్డాలుగా మారాయా? లంచం లేక ఫైల్ కదలని దుస్థితిపై తీవ్ర ఆగ్రహం






ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా :ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వ పాలన యంత్రాంగంపై ప్రజల విశ్వాసం తీవ్రంగా క్షీణిస్తున్న దృశ్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజాసేవకు నిలయంగా ఉండాల్సిన మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు ఇప్పుడు అవినీతి, లంచాల రాజ్యంగా మారిపోయాయని గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఆపరేటర్ల నియంత్రణలో వ్యవస్థ పూర్తిగా బందీగా మారిందని, “లంచం లేకపోతే ఫైల్ కదలదు” అనే దారుణ పరిస్థితి నెలకొందని బాధితులు వాపోతున్నారు.ఫైళ్లను సిస్టంలో నమోదు చేయడం నుంచి గ్రామపంచాయతీ అభివృద్ధి నిధుల విడుదల వరకు ప్రతి దశలోనూ అక్రమ వసూళ్లు కొనసాగుతున్నాయని ఆరోపణలు వెలువడుతున్నాయి. చెక్కులు విడుదల చేయాలంటే శాతం కమిషన్ తప్పనిసరిగా చెల్లించాల్సిందేనని, లేదంటే ఫైళ్లు ఉద్దేశపూర్వకంగా నిలిపివేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ దందా కారణంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా స్థంభించిపోయి, ప్రజలు మౌలిక సౌకర్యాల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇంకా తీవ్రమైన విషయం ఏమిటంటే, ఈ అవినీతి వ్యవస్థ కేవలం ఆపరేటర్ల స్థాయిలోనే కాకుండా, కొంతమంది గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, అలాగే జిల్లా స్థాయి అధికారుల వరకు విస్తరించిందని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. అభివృద్ధి కోసం కేటాయించిన ప్రతి రూపాయి కొందరి చేతుల్లోకి మళ్లిపోతుండటంతో, గ్రామాల్లో “ఇది పాలన కాదు... వ్యవస్థీకృత దోపిడీ” అనే భావన బలపడుతోంది. అభివృద్ధి నిధులు ప్రజలకు చేరకపోవడంతో గ్రామాల ప్రగతి పూర్తిగా ఆగిపోయిందని తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ పరిస్థితులపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. అవినీతికి పాల్పడుతున్న కార్యదర్శులు, సంబంధిత అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని, వారి ఆస్తులపై విచారణ జరపాలని గ్రామస్థులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి, ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని కోరుతున్నారు.ప్రజల డిమాండ్ మేరకు పారదర్శక పాలన కోసం డిజిటల్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, మధ్యవర్తుల పాత్రను పూర్తిగా తొలగించాలని నిపుణులు సూచిస్తున్నారు. పన్నుల రూపంలో ప్రజలు చెల్లిస్తున్న ప్రతి రూపాయి సరైన విధంగా వినియోగించబడేలా కఠిన పర్యవేక్షణ అవసరమని అభిప్రాయపడుతున్నారు. లేకపోతే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని అవినీతి వ్యవస్థను కట్టడి చేయకపోతే, గ్రామాల్లో ప్రజల ఆగ్రహం మరింత తీవ్రమవుతుందని, అది పెద్ద సామాజిక ఉద్యమంగా మారే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. గ్రామాల అభివృద్ధి కోసం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం అత్యవసరమని స్పష్టం అవుతోంది.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ వారోత్సవం ప్రారంభం...



సత్తుపల్లి ఆర్సి/ ఏప్రిల్19సత్తుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ వారోత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడంతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రజలకు గుడ్డ సంచులు పంపిణీ చేశారు. ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ విస్తరణ విభాగం బాధ్యులు మందపాటి ప్రభాకరరెడ్డి, క్లబ్ అధ్యక్షుడు గోగడ రవికుమార్ మాట్లాడుతూ వారం రోజుల పాటు సత్తుపల్లి పట్టణంలో మొక్కల నాటడం, పర్యావరణ పరిశుభ్రత, కాలుష్య నివారణ, శుభ్రమైన తాగునీటి ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.“సర్వింగ్ నేచర్... సర్వింగ్ హ్యూమానిటీ” నినాదంతో సర్వీస్ వీక్‌లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. “టుగెదర్ ఫర్ ఏ గ్రీనర్ టుమారో” నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు మందపాటి ప్రభాకర్ రెడ్డి, గోగడ రవికుమార్, జగన్మోహన్ రావు, ఎంఎస్ఎన్వి రమణ, పెనుగొండ రమేష్, ఎస్కే వలి, పసుపులేటి నాగేశ్వరరావు, మిద్దె శ్రీనివాస్, చింతలపాటి శ్రీనివాస్, రహమద్ భాష, జమాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యా సదస్సు...



సత్తుపల్లి ఆర్సి/ ఏప్రిల్19 ఆదివారం ఉదయం 11 గంటలకు సత్తు పల్లి పట్టణంలో విద్యా సదస్సు సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ ఖమ్మం వారు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు వివిధ రకాల ఉద్యోగస్తులు మరియు వ్యాపారవేత్తలు పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ రవికుమార్ హాజరై మాట్లాడుతూ నాటి విద్యా విధానం నేటి విద్యా విధానం గురించి వివరిస్తూ పిల్లలకు ఎటువంటి ప్రయోజనకర విద్యా విధానం అందించాలని పలు ఆసక్తికర అంశాలు విద్యా విధానంపై మాట్లాడడం జరిగింది. ఈ సదస్సు నందు సెడార్ వ్యాలీ స్కూల్ సిబ్బంది వారు కూడా కేంబ్రిడ్జి కరికులం గురించి కార్యక్రమంలో పాల్గొన్న వారికి చక్కగా వివరించడం జరిగింది. ఖమ్మం పట్టణంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూలును సందర్శించి మీకు అన్ని విధాలుగా నచ్చితేనే మీ పిల్లలను మా స్కూల్ నందు చేర్పించండి వారికి బంగారు భవిష్యత్తు అందిస్తామని చెప్పడం జరిగింది. ఈ విద్యా సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులందరూ కూడా చక్కగా స్పందించి అభినందించారు .

## దళిత రత్న అవార్డు గ్రహీతకు బె క్కెం నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ,

ఎమ్మార్పీఎస్ చిన్నంబావి మండల అధ్యక్షుడు దేవని రమేష్ మాదిగ కు ఘన సన్మానం



చిన్నంబావి ఏప్రిల్ 1 ప్రతినిధి-:ఎమ్మార్పీఎస్ బెక్కెం గ్రామ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఉద్యమాల ముద్దుబిడ్డ నిస్వార్ధపరుడు కల్మషం లేని వ్యక్తి దేవని రమేష్ మాదిగ కి దళిత రత్న గ్రహీతను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు నీరడి సహదేవ్ మాదిగ మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాల నుంచి ఉద్యమంలో ఉంటూ ఉద్యమాన్ని ముందుకు నడుపుకుంటూ వస్తున్న దేవని రమేష్ మాదిగ గారు ఉద్యమాభి వందనాలువిద్యార్థి దశ నుండి అనేక కార్యక్రమంలో పాల్గొని ఎన్నో అవమానాలు ఎన్నో అణిచివేతలు అనుభవించుకుంటూ ఆర్థిక స్వేచ్ఛ లేక ఎన్నో ఇబ్బందులు పడుకుంటూ ఉద్యమాన్ని ముందుకు నడిపించేందుకు దళిత రత్న అవార్డుతో తెలంగాణ ప్రభుత్వం సత్కరించడం ఇలాంటి అవార్డు మన జాతి బిడ్డకు రావడం చాలా సంతోషంగా ఉంది అని వ్యక్తం చేశారుఎమ్మార్పీఎస్ గ్రామ గౌరవ సలహాదారులు బండారు ఉమేష్ చంద్ర మాదిగ మాట్లాడుతూ దళిత జాతి ముద్దుబిడ్డ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దేవని రమేష్ మాదిగ కీ దళిత రత్న అవార్డు ఇచ్చినందుకు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు డీఎన్ సహదేవ్ మాదిగ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమంనిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని వ్యక్తం చేశారు అదేవిధంగా ఒక పాటతో కూడా ఆయన ఆనందాన్ని వ్యక్తపరిచారు ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దేవని రమేష్ మాదిగ మాట్లాడుతూ. సుదీర్ఘంగా దళిత ఉద్యమాలలో పని చేస్తున్న తనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వనపర్తి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చేత అవార్డు తీసుకోవడం ఆనందంగా ఉందని ఈ అవార్డు తనలో బాధ్యతను పెంచిందని ఇక మునుముందు ఇలాగే కొనసాగిస్తానని నాతో పాటు ఉద్యమాల్లో పాలుపంచుకున్న వారికి, అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా నాపై అభిమానంతో ఉద్యమ స్ఫూర్తితో సన్మానించిన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు డిఎన్ శ్యాం ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ గౌరవ సలహాదారులు బండారి కురుమూర్తి మాదిగ, బండారి ఉమేష్ చంద్ర మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బోరెల్లి స్వాములు మాదిగ,ఎమ్మార్పీఎస్ గ్రామ అధికార ప్రతినిధి నాగపూర్ రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోరెల్లి నరసింహ మాదిగ బండారు మహేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు

## వేసవికాలంలో ప్రజలు ఎండ తీవ్రత నుండి జాగ్రతగ ఉండాలి.



చిన్నంబావి ఏప్రిల్ 19 ప్రతినిధి-:అత్యవసరం ఐతే తప్ప బయటికి వెళ్లారాదు.ఉదయం వేళా 11 గంటల నుండి సాయంత్రం వేళా 4గంటల వరకు బయట ఎండలోకి వెళ్లకండి..ఎండ నుండి జాగ్రతగ ఉండండి.ఎండాకాలంలో నీరును అధికంగా తీసుకోండి నీరు అధికంగా తీసుకోవడంతో శరీరంలోని ఉష్ణోగ్రత మినరల్స్ అదుపులో ఉండటంతో మనకు ఎండ తీవ్రత నుండి ఉపశమనం లభిస్తుంది.ముఖ్యంగా ఎండ సమయంలో బయటికి వెళ్ళేటప్పుడు హ్యాట్ (టోపి) సన్ గ్లాసెస్ గొడుగు తప్పనిసరిగా తీసుకెళ్లండి.తేలికపాటి కాటన్ దుస్తులు ధరించడంతో మన శరీరానికి ఎండ తీవ్రత తక్కువ మోతాదులో కలిగి మనకు మంచి ఉపశమనం అందుతుంది కాబట్టి వీలైనంతగా కాటన్ దుస్తులు ధరించడానికి ప్రయత్నించండి.ఇక వేసవికాలంలో తాజా పండ్లు, కూరగాయలు తీసుకోవడం కూడా మంచింది.చల్లటి మజ్జిగను త్రాగడం, మట్టి కుండలో నీరుని త్రాగడం లాంటివి చేయాలి, ఫ్రిజ్ నీరు త్రాగడం అంత మంచిది కాదు.ఇక వేసవిలో తలతిరగడం శరీరం అధిక వేడి ఉన్నపుడు వెంటనే డాక్టర్ ని సంప్రదించండి... డాక్టర్ చెప్పే సూచనలు పాటించి అందరు ఎండాకాలం జాగ్రత్తగా ఉండండి. మీ.. తగరం కురుమయ్య( జర్నలిస్ట్) చిన్నంబావి మండలం

## బాల్య వివాహ రహిత సమాజమే లక్ష్యం

బుక్కరాయసముద్రం ఆలయ ప్రాంగణంలో అవగాహన సదస్సు



శింగనమల, ఏప్రిల్ 19సమిష్టి కృషితో బాల్య వివాహాలను అరికట్టి, బాలల భవిష్యత్తును కాపాడాలని సింగనమల ప్రాజెక్ట్ సిడిపిఓ లలితమ్మ పిలుపునిచ్చారు.అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని,జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ పిడి ఎం.శ్రీదేవి ఆదేశాల మేరకు శనివారం అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలంలోని శ్రీ కొండమీదరాయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు.బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల్య వివాహాల నిలుపుదల రూల్స్ 2023 మరియు జీవో ఎంఎస్ నెంబర్ 31, 39 లపై అవగాహన కల్పించారు. బాలలపై జరిగే లైంగిక దాడుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు.డిసిపియు సోషల్ వర్కర్ డి. వసంత లక్ష్మి మాట్లాడుతూ.. చిన్న వయసులో పెళ్లిళు చేయడం చట్టరీత్యా నేరమని,అటువంటి ఘటనలు దృష్టికి వస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ఆలయానికి వచ్చే భక్తులు, తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కౌసల్య, ఆలయ ప్రధాన అర్చకులు రాజేష్ ఆచార్య, నరసింహ ఆచార్య, ఐసిడిఎస్ సిబ్బంది,ఆలయ భక్తులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఓదెలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఓదెల 19 ఏప్రిల్ ఓదెల మండలం పొత్కపల్లి జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో 2000--2001 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు తాము చదువుకున్న రోజుల్ని గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. గత మధురస్మృతులను జ్ఞాపకం చేసుకుంటూ సమావేశం సందడిగా సాగింది. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. తల్లిదండ్రులతో పాటు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గౌరవించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో గురువులు బోధన చేస్తారని చెప్పారు. విద్యార్థి విఫలమైతే ముందుగా బాధపడేది గురువులేనని పేర్కొన్నారు. ఈ సమ్మేళనంలో ఉపాధ్యాయులు బొంగోని లింగయ్య, రాజయ్య, సత్యనారాయణ, మంజుల, నోముల శ్రీనివాస్ రెడ్డి, మారపెల్లి మొగిలయ్య, శ్రీధర్, వెంకటాచారి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రమౌళి తదితరులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామానికి త్రాగునీరు కోసం కృషి చేసిన ఎంపీకి ధన్యవాదాలు: బీజేపీ నాయకులు



ఆత్మకూరు మండల ప్రతినిధి/ ఏప్రిల్ 19వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం దేవరపల్లి గ్రామంలో గత 30 సంవత్సరాలుగా గ్రామ మధ్యలో రైల్వే ట్రాక్ ఉన్నందువల్ల గ్రామం రెండు భాగాలుగా విడిపోవడం జరిగింది. ఈ నేపథ్యంలో గ్రామంలోని కిందిగేరి కాలనీ ప్రజలకు త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మకు వివరించగా వారు తక్షణమే కేంద్ర రైల్వే శాఖ మంత్రి కి ఈ సమస్యను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ తక్షణమే స్పందిస్తూ త్రాగునీటి సమస్యకు పరిష్కారానికి తగ్గిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ కృషితోనే దేవరపల్లి గ్రామానికి త్రాగునీరు రావడం జరిగిందని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరికి ఎలాంటి సంబంధం లేదు అని ఆదివారం రోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు వివరించారు. పలువురు నాయకులు మంత్రి కృషి వల్లనే దేవరపల్లి గ్రామానికి త్రాగునీరు సమస్య తీరిందని అనడం అవాస్తమని అన్నారు. మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ కృషితోనే దేవరపల్లి గ్రామ ప్రజల త్రాగునీటి సమస్య పరిష్కారం అయింది. కావున దేవరపల్లి గ్రామ తరపున ఎంపీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు కంబలాపురం రాము, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆంజనేయులు ముదిరాజ్, అశ్విన్ కుమార్, జిందె శ్రీనివాసులు, ఆనంద్, మండ్ల సూరి, అశోక్ భూపాల్, టి నరేష్ తదితరులు ఉన్నారు.

## తక్కువగా బయటకు వెళ్ళండి ఎక్కువగా జాగ్రత్తలు తీసుకోండి



చారకొండ మోహన్ కుమార్

చిన్నంబావి ఏప్రిల్ 19:చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఎండలు ఎక్కువగా ఉన్న వేళ తగు జాగ్రత్తలు తీసుకొని ఉండాలని చారకొండ మోహన్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యమైనది. అధిక ఉష్ణోగ్రతల వల్ల డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ వంటి సమస్యలు రావచ్చు. అందుకే ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ముఖ్యమైన సూచనలు తగినంత నీరు తాగండి రోజుకు కనీసం 3--4 లీటర్ల నీరు తాగాలి. దాహం లేకపోయినా తాగడం మంచిది. మధ్యాహ్నం వేడి సమయంలో బయటకు వెళ్లకండి. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 4 వరకు బయట తిరగడం తగ్గించండి. లేత రంగు, పలుచటి దుస్తులు ధరించండి కాటన్ దుస్తులు వేసుకోవడం వల్ల శరీరం చల్లగా ఉంటుంది. సూర్యరశ్మి నుంచి రక్షణ బయటకు వెళ్లేటప్పుడు టోపీ, అంబ్రెల్లా లేదా గుడ్డ ఉపయోగించండి తేలికపాటి ఆహారం తీసుకోండి మసాలా, వేయించిన ఆహారం తగ్గించి పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోండి. ఓఆర్ఎస్ లేదా నిమ్మరసం తాగండి శరీరంలో ఉప్పులు, నీరు సమతుల్యం ఉండేందుకు ఇది ఉపయోగపడుతుంది. పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి వీరికి వేడి ప్రభావం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రత్యేక శ్రద్ధ అవసరం అని చారకొండ మోహన్ కుమార్ ఈ సందర్భంగా అన్నారు. వాహనాల్లో పిల్లలు లేదా పెంపుడు జంతువులను వదిలి పెట్టకండి ఇది ప్రమాదకరం. గమనించాల్సిన లక్షణాలు (హీట్ స్ట్రోక్) అధిక జ్వరం, తలనొప్పి, తల తిరగడం, వాంతులు,చెమట రాకపోవడం, ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే చల్లని ప్రదేశానికి వెళ్లి వైద్య సహాయం తీసుకోండి. ఈ చిన్న జాగ్రత్తలు తీసుకుంటే ఎండల ప్రభావం నుంచి మనం సురక్షితంగా ఉండగలం, మన ఆరోగ్యాన్ని మనమే రక్షించుకోవచ్చు అని చారకొండ మోహన్ కుమార్ ఈ సందర్భంగా అన్నారు.

## మంథనిలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా ఇష్టారాజ్యాంగా ఎర్ర మట్టి తవ్వకాలు...

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం పై జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తాం...

డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్...




మంథని 19 ఏప్రిల్ : మంథని మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా, పరిమితికి మించి ఎర్రమట్టి తవ్వకాలు చేస్తూ అక్రమంగా తరలిస్తున్నారు. ఈ దందా కారణంగా పర్యావరణానికి నష్టం కలగడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి కూడా భారీగా గండి పడుతోంది. ప్రతి ఆదివారం మట్టి మాఫియా తమ రూట్లను మార్చుకుంటూ అక్రమ రవాణా కొనసాగిస్తోంది. గత వారం గాడుదల గండి సమీపంలోని అడవి ప్రాంతంలో తవ్వకాలు జరిపిన వారు, ఈ ఆదివారం బిట్టుపల్లి, రచ్చపల్లి శివార్లలో ఎర్రమట్టిని తరలించారు. ప్రభుత్వ భూముల నుంచే అనుమతులు లేకుండా మట్టిని తీసుకెళ్తున్నారు. గత రెండు వారాలుగా ఈ అక్రమ రవాణా కొనసాగుతున్నప్పటికీ, పత్రికల ద్వారా సమాచారం అందినా రెవెన్యూ అధికారులు స్పందించలేదు. అధికారులు స్థానికంగా లేకపోవడాన్ని ఆసరాగా తీసుకుని మట్టి



వ్యాపారులు ఆదివారం రోజుల్లో భారీగా రవాణా చేస్తున్నారు. మంథనిలోని పలు గ్రామాల్లో గృహ నిర్మాణాలు, ప్రభుత్వ పనుల కోసం రోజుకు వందల ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్‌కు రూ.1000 నుంచి రూ.1200 వరకు వసూలు చేస్తూ లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు. మండల తహసీల్దార్ కార్యాలయానికి సమీపంలోనే ఈ అక్రమ దందా కొనసాగుతున్నా, తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది స్పందించకపోవడం విమర్శలకు దారితీస్తోంది. సమాచారం ఇచ్చినా చర్యలు తీసుకోకపోవడం వెనుక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ మట్టి రవాణాపై వెంటనే చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ హెచ్చరించాడు. అక్రమ తవ్వకాలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి, మట్టి రవాణాకు ఉపయోగిస్తున్న ట్రాక్టర్లు, జెసిబిలను సీజ్ చేయాలని డిమాండ్ చేశాడు.

## 8వ వార్డులో సిసి రోడ్డు నిర్మాణం



ఆత్మకూరు మండల ప్రతినిధి/ఏప్రిల్ 19()వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని గుంటుపల్లి గ్రామంలోని 8వ వార్డు లో నూతన సీసీ రోడ్డు వేయుటకు 15 లక్షల రూపాయలు ఎన్ఆర్ఈజీఎస్ విధులతో రోడ్డును పూర్తి చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా గ్రామంలోని ఎనిమిదో వార్డు ప్రజలు వార్డ్ మెంబర్ రేణుక విష్ణుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండిపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మన్న, గ్రామ సెక్రెటరీ, మార్కెట్ డైరెక్టర్ రాములు, మరియు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## బోనకల్ షైన్ హై స్కూల్ లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు...

-- నృత్య ప్రదర్శనలు మరియు వేశాధారణలతో అందరిని ఆకట్టుకున్నా చిన్నారులు....

బోనకల్ ఏప్రిల్ 19స్థానిక షైన్ హై స్కూల్ లో వార్షికోత్సవ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు.ఈ





కార్యక్రమానికి బోనకల్ సర్పంచ్ బానోత్ కొండా మరియు రావినూతల సర్పంచ్ బద్రునాయక్ ముఖ్య అతిథులుగా విచ్చేసారు.తల్లిదండ్రులు పెద్దమొత్తం లో పాల్గొన్నారు.చిన్నారుల నృత్య ప్రదర్శనలు మరియు వేశాధారణలు అందరిని ఆకట్టుకున్నాయి.. ఈ సందర్భంగా బోనకల్ సర్పంచ్ బానోత్ కొండా గారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు షైన్ స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు ఎంతగానో కృషిచేస్తున్నారని అన్నారు.. పోయిన సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో కూడా మంచి ఫలితాలు సాధించినందుకు యజమాన్యానికి మరియు ఉపాధ్యాయులకి అభినందనలు తెలిపారు.ఇంకా భవిషత్తు లో కూడా మంచి రిజల్ట్స్ రావాలని, షైన్ హై స్కూల్ కి ఎప్పుడు తన సపోర్ట్ ఉంటుందని, ఏ సహాయం కావాలన్నా ముందు ఉంటానని హామీ ఇచ్చారు..కరెస్పాండంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ మన షైన్ హై స్కూల్ ఎప్పుడు పిల్లల బంగారు భవిషత్తు కోసం బాటలు వేస్తుందని అన్నారు. విద్యార్థుల కి నాణ్యమైన విద్య అందించడమే వారి లక్ష్యం అన్నారు .. డైరెక్టర్ లాల్ మహమ్మద్ మాట్లాడుతూ మన షైన్ హై స్కూల్ మీద తల్లిదండ్రులు ఎప్పుడు వారి ఆదర అభిమానాలు చూపించారని, వారి ఆదరణ, ఆశీస్సులు ఎప్పుడు ఇలాగే ఉండాలని అన్నారు.. తల్లిదండ్రుల అండదండలు ఉంటే ఏదయినా సాధిస్తాం అన్నారు. ఈ కార్యక్రమం లో బోనకల్ సర్పంచ్ బానోత్ కొండా గారు, రావినూతల సర్పంచ్ భూక్యా భద్రునాయక్ ,మీడియా మిత్రులు,కరెస్పాండంట్ అన్సర్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత, అడ్మినిస్ట్రేటర్ దేగల వేలాద్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.."

## రైతు భరోసా విడుదల కార్యక్రమం విజయవంతం చేయాలి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్



:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం ద్వారా రైతులకు రైతు భరోసా నిధులు రైతుల అకౌంట్లో జమ చేయబడతాయని, భరోసా నిధుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రైతు భరోసా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్య నేతలు, ఉన్నత అధికారులు పాల్గొంటారని రాజేష్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులు పెద్ద ఎత్తున రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

మంథని, ఏప్రిల్ 19మంథని మండలం మల్లేపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎస్సీ సబ్ ప్లాన్



నిధులతో ఎస్సీ కాలనిలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు మంత్రి దూదిళ్ల శ్రీధర్ బాబు ఎస్సీ సబ్ ప్లాన్ కింద ఐదు లక్షల రూపాయలను కేటాయించారు సీసీ రోడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ సత్యనారాయణ శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు: మార్కెట్ కమిటీ



మంథని, ఏప్రిల్ 19 వ్యవసాయ మార్కెట్ కమిటీ మంథనిలో ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశానికి కూడుదుల వెంకన్న అధ్యక్షత వహించారు. సమావేశంలో మాట్లాడుతూ ఈ సీజన్‌లో నీటి సౌకర్యం సమృద్ధిగా ఉండటంతో వరి ధాన్యం అధికంగా వచ్చిందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపడతామని తెలిపారు. రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కుడుదుల వెంకన్న, వైస్ చైర్మెన్ ముస్కుల ప్రశాంత్ రెడ్డి, సభ్యులు మంథని సదానందం, కనబోయిన ఓదెలు, ఎం.డి. అంకుస్, రేగల్ల రామ్మోహన్ రావు, ఉదరి శంకర్, రావికంటి వెంకటేష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీపతి భనయ్య (మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్), మబ్బు తిరుపతి, గొల్లపల్లి శ్రీనివాస్, అక్కపాక సదయ్య. రైతులు శీలం సత్యనారాయణ రెడ్డి, బొట్ల సత్తయ్య, శీలం రాజిరెడ్డి, బొడ్డు రాధా, బందెల శ్రీనివాస్.

# 2025లో అహో 2026లో ఓహో

## భారీ ఇష్యూలతో సందడే సందడి
## టాటా క్యాపిటల్, ఎల్జీ ఎల్రక్ట్రానిక్స్
## హెచ్‌డీబీ, ఐసీఐసీఐ ప్రు లిస్టింగ్ జోష్
## ఇకపై రిలయన్స్ జియో, ఎన్ఎస్ఈ
## ఫోన్‌పే, ఫ్లిప్‌కార్ట్, జెప్టో, బోట్,
## ఓయో, హీరో ఫిన్‌కార్ప్ రెడీ




ఈ కేలండర్ ఏడాది(2025) దేశీ స్టాక్ మార్కెట్ చరిత్రలో తొలిసారి ప్రైమరీ మార్కెట్లు లిస్టింగ్‌లతో సెంచరీ కొట్టాయి. మరోపక్క సెకండరీ మార్కెట్లు సైతం సరికొత్త గరిష్టాలను చేరడం ద్వారా చరిత్ర సృష్టించాయి. ఇందుకు ప్రధానంగా రిటైలర్లు, దేశీ ఫండ్స్ కనీవినీ ఎరుగని రీతిలో చేపడుతున్న భారీ పెట్టుబడులు తోడ్పాటునిస్తున్నాయి. దీంతో కొత్త ఏడాది(2026)లోనూ ప్రైమరీ మార్కెట్లు సుప్రసిద్ధ కంపెనీల ఐపీవోలతో కదం తొక్కేందుకు సిద్ధపడుతున్నాయి. వివరాలు చూద్దాం..

సరికొత్త చరిత్రకు తెరతీస్తూ 2025 జనవరి–డిసెంబర్ కాలంలో 103 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి వచ్చాయి. తద్వారా ఇంతక్రితం ఎన్నడూలేని విధంగా రూ. 1.75 లక్షల కోట్లు సమకూర్చుకున్నాయి. నిజానికి గతేడాది(2024)లోనూ ప్రైమరీ మార్కెట్లు సందడి చేశాయి. రూ. 27,870 కోట్లు సమీకరించిన హ్యుందాయ్ మోటార్ ఇండియా తదితర ఇష్యూలతో 91 కంపెనీలు రూ. 1,59,784 కోట్లు అందుకున్నాయి. ప్రైమ్ డేటాబేస్ వివరాల ప్రకారం ఈ రికార్డును టాటా క్యాపిటల్, హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎల్జీ ఎల్రక్ట్రానిక్స్, ఐసీఐసీఐ ప్రు ఏఎంసీ తదితరాల లిస్టింగ్‌తో 2025 అధిగమించింది. అయితే స్టాక్ ఎక్స్ఛేంజీ దిగ్గజం ఎన్ఎస్ఈ, డిజిటల్ సేవల దిగ్గజం రిలయన్స్ జియోసహా.. ఫ్లిప్‌కార్ట్, ఫోన్‌పే, జెప్టో, ఓయో, బోట్, ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ తదితరాలు ఐపీవోకు క్యూ కట్టడం ద్వారా 2026లోనూ ప్రైమరీ మార్కెట్లు దుమ్మురేపే వీలున్నట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు.

### 84 కంపెనీలకు సెబీ సై

ఈ ఏడాదిలో మార్కెట్ చరిత్రలోనే తొలిసారి సెన్సెక్స్ 86,000, నిఫ్టీ 26,000 పాయింట్ల మైలురాళ్లను అధిగమించాయి. మరోపక్క ఇప్పటివరకూ 103 కంపెనీలు రూ. 1.75 లక్షల కోట్లు సమీకరించి లిస్ట్‌కావడం ద్వారా సరికొత్త రికార్డ్ నెలకొల్పాయి. ఈ బాటలో 2026 కొత్త ఇష్యూలతో మరింత కళకళలాడనుంది. ఇందుకు క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఇప్పటికే 84 కంపెనీల ప్రాస్పెక్టస్‌లకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం సహకరించనుంది. తద్వారా రూ. 1.14 లక్షల కోట్లు సమకూర్చుకునేందుకు తెరలేవనుంది. మార్కెట్ వర్గాల సమాచారం ప్రకారం ఇంతకుమించి మరో 108 కంపెనీలు సెబీ అనుమతి కోసం ఎదురుచూస్తున్నాయి. తద్వారా రూ. 1.46 లక్షల కోట్ల నిధుల సమీకరణపై కన్నేశాయి. వెరసి 190 కంపెనీలు రూ. 2.5 లక్షల కోట్ల పెట్టుబడులు అందుకోవడం ద్వారా స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టయ్యేందుకు ఎదురుచూస్తున్నాయి. కొన్నేళ్లుగా విదేశీ ఇన్వెస్టర్లకు మించి దేశీ ఇన్వెస్టర్లు స్టాక్స్‌లో భారీగా ఇన్వెస్ట్ చేస్తుండటం గమనార్హం! దీనికి కార్పొరేట్ పెట్టుబడులు సైతం జత కలుస్తుండటం విశేషమని విశ్లేషకులు తెలియజేశారు. కంపెనీలు విస్తరణ ప్రణాళికలు లేదా వృద్ధి ఆధారిత పెట్టుబడుల ప్రణాళికలు పక్కనపెట్టినప్పుడు ఆదాయ మార్గంగా మ్యూచువల్ ఫండ్ పథకాలలో అధికంగా ఇన్వెస్ట్ చేస్తున్నట్లు వెల్లడించారు. వెరసి విదేశీ పెట్టుబడులను దేశీ ఇన్వెస్టర్లు తోసిరాజంటున్నట్లు వివరించారు.

### పెట్టుబడుల విక్రయం

ఐపీవో ద్వారా పలు దిగ్గజాలు నిధుల సమీకరణ చేపడుతుండటం పెట్టుబడుల విక్రయానికి దారి చూపుతోంది. తొలి దశ ఇన్వెస్టర్లు లేదా ప్రమోటర్లు కొంత వాటా విక్రయించడం ద్వారా నిధుల సమీకరణతోపాటు పెట్టుబడులపై లాభాలను ఆర్జిస్తున్నట్లు నిపుణులు తెలియజేశారు. 2025లో లిస్టయిన దిగ్గజాలను తీసుకుంటే.. ఉమ్మడిగా రూ. 1.75 లక్షల కోట్లు సమీకరించాయి. వీటిలో కొత్తగా ఈక్విటీ జారీని పక్కనపెడితే ప్రమోటర్లు లేదా ముందస్తు ఇన్వెస్టర్లు రూ. 1.1 లక్షల కోట్లను అందుకున్నారు. టాటా క్యాపిటల్ ఐపీవోలో టాటా మోటార్స్(రూ. 15,512 కోట్లు), హెచ్‌డీబీ ఫైనాన్షియల్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్(రూ. 12,500 కోట్లు) భారీగా నిధులు సమకూర్చుకున్నాయి. ఇక ఐసీఐసీఐ ప్రు ఏఎంసీ ద్వారా యూకే భాగస్వామ్య సంస్థ రూ. 10,603 కోట్లు సమకూర్చుకుంది. ఈ బాటలో ఎల్జీ ఎల్రక్ట్రానిక్స్(రూ. 11,607 కోట్లు), కేఎస్‌హెచ్ ఇంటర్నేషనల్(రూ. 290 కోట్లు)తో పాటు 2024లో స్విగ్గీ(రూ. 6,828 కోట్లు) అందుకోవడం ప్రస్తావించదగ్గ అంశం!

# ప్రాంతీయ భాషలే ప్లస్

## ఏఐతో హైరింగ్ స్పీడ్ అప్
## స్టార్టప్‌ల కొత్త బాట
## సేల్స్, కస్టమర్ సర్వీస్ తదితర విభాగాల్లో రిక్రూట్‌మెంట్
## 40 శాతం వరకు సమయం ఆదా

రోజువారీ ఉద్యోగ విధుల్లో భాగంగా కస్టమర్లతో మాట్లాడాల్సిన ఫ్రంట్‌లైన్ ఉద్యోగులను తీసుకునేందుకు అంకుర సంస్థలు కొత్త పంథాను ఎంచుకుంటున్నాయి. ప్రాథమికంగా దరఖాస్తులను మదింపు చేయడంలాంటి పనుల కోసం ప్రాంతీయ భాషల్లోని కృత్రిమ మేధ (ఏఐ) సాధనాలను విస్తృతంగా ఉపయోగించుకుంటున్నాయి. ఈ టూల్స్ వినియోగంతో నియామకాలకు పట్టే సమయం దాదాపు 40% వరకు ఆదా అవుతోందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. షెఫ్‌లు, స్టోర్ ఆపరేటర్లలాంటి ఉద్యోగాలకు చాలా మంది దరఖాస్తుదారులు, ఇంగ్లిష్ కన్నా, ప్రాంతీయ భాషల్లోనే మాట్లాడటమే సౌకర్యవంతంగా భావిస్తున్నారనే విషయం గ్రహించిన క్లౌడ్ కిచెన్ ఆపరేటరు క్యూర్‌ఫుడ్స్ ఈ ఏడాది నుంచి నియామకాల ప్రక్రియ కోసం నేటివ్ ల్యాంగ్వేజ్ ఏఐ సాధనాలను ఉపయోగించడం ప్రారంభించింది. ప్రస్తుతం తొలి దశ స్క్రీనింగ్‌ను ఆటోమేటెడ్ వాయిస్‌బాట్స్‌తో నిర్వహిస్తోంది. దీని వల్ల రిక్రూట్‌మెంట్ విభాగం సిబ్బందిపై ఒత్తిడి, అలాగే నియామకాలకు పట్టే సమయం తగ్గుతోందని కంపెనీ పేర్కొంది. తెలుగు, తమిళం, హిందీ తదితర ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యమిచ్చే, ద్వితీయ..తృతీయ శ్రేణి పట్టణాల్లో నివసించే ప్రతిభావంతులైన దరఖాస్తుదార్లనూ పరిగణనలోకి తీసుకునేందుకు వీలవుతోందని తెలిపింది. వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు తోడ్పడుతోందని పేర్కొంది.

### వాహన్ ఏఐ తదితర థర్డ్ పార్టీ ప్లాట్‌ఫాంలు

కొన్ని ఈ–కామర్స్, టెక్ స్టార్టప్‌లలో సిబ్బంది సంఖ్య 70 శాతం పైగా పెరిగే అవకాశం ఉందనే అంచనాలు ఉన్నాయి. చాలా అంకుర సంస్థలు తమ మానవ వనరుల విభాగంలో సిబ్బందిని పెంచుకోవాల్సిన అవసరం లేకుండా, ప్రాంతీయ భాషల్లో హైరింగ్ సొల్యూషన్స్ అందించే థర్డ్ పార్టీ ప్లాట్‌ఫాంల సర్వీసులను వినియోగించుకుంటున్నాయి. దీంతో వాహన్ ఏఐ, బోల్నా ఏఐ, సంవాదిని లాంటి కంపెనీల సేవలకు డిమాండ్ పెరుగుతోంది. స్టార్టప్‌లు చిన్న పట్టణాల్లోని ప్రతిభావంతులను కూడా తీసుకునేందుకు ఈ తరహా హైరింగ్ విధానం ఉపయోగపడుతోందని ఇన్‌స్టాహైర్ వర్గాలు వివరించాయి. దేశీయంగా ఏఐ ప్రొఫెషనల్స్ 23.5 లక్షల మంది పైగా ఉన్నప్పటికీ వివిధ కార్యకలాపాల నిర్వహణకు తగినంత మంది దొరకడం లేదు. డిమాండ్, సరఫరాకి మధ్య 51% పైగా వ్యత్యాసం ఉంటోంది. దీనితో ఎక్కువగా సంక్లిష్టత ఉండని, పెద్ద స్థాయిలో నిర్వహించాల్సిన ప్రాథమిక స్క్రీనింగ్, రొటీన్‌గా వచ్చే ప్రశ్నలకు సమాధానాలివ్వడం, ఇంటర్వ్యూలను ఫిక్స్ చేయడంలాంటి పనుల కోసం అంకురాలు ఏఐ టూల్స్‌ని ఎంచుకుంటున్నాయి. ప్రాంతీయ భాషల్లోని వాయిస్ బాట్స్ ఏకకాలంలో పెద్ద సంఖ్యలో కాల్స్‌ని హ్యాండిల్ చేయగలుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అప్నాలాంటి జాబ్స్ మార్కెట్‌ప్లేస్ అంకుర సంస్థ అంతర్గతంగా రూపొందించిన ఏఐ కాలింగ్ ఏజెంటును వినియోగిస్తోంది. తొలి దశ స్క్రీనింగ్‌కి దీన్ని ఉపయోగిస్తోంది. రిక్రూటర్లు నిర్దిష్టంగా ప్రశ్నలను తయారు చేసి సిస్టమ్‌లో ఫీడ్ చేస్తారు. ఆ తర్వాత సదరు సిస్టమే, దరఖాస్తుదార్లకు కాల్ చేసి, వారి సమాధానాలను విశ్లేషించుకుని, షార్ట్‌లిస్ట్ చేస్తుంది. దీని వల్ల మాన్యువల్‌గా స్క్రీనింగ్‌కి పట్టే సమయం సగానికి పైగా తగ్గింది. ఈ టూల్‌ని అప్నా తమ క్లయింట్ కంపెనీలకూ ఆఫర్ చేస్తోంది.




### మెరుగ్గా అంచనా వేసేందుకు వీలు ..

అలాగే దేశవ్యాప్తంగా చిన్న, మధ్యతరహా సంస్థలకు (ఎంఎస్ఎంఈ) రుణ సేవలందించే ఫ్లెక్సిలోన్స్ కూడా ఇదే తరహాలో నియామకాలకు ఏఐ టూల్స్‌ని ఉపయోగిస్తోంది. దీనితో ఫ్రంట్‌లైన్ సిబ్బంది నియామకాల ప్రక్రియకు పట్టే సమయం 30–40 శాతం మేర తగ్గిందని కంపెనీ వివరించింది. అభ్యర్థులు తమకు సౌకర్యవంతంగా ఉండే భాషలో మాట్లాడటం వల్ల వారి సామర్థ్యాలను మరింత మెరుగ్గా అంచనా వేసేందుకు వీలవుతోందని తెలిపింది. ఇలాంటి సిస్టమ్స్ ఇచ్చే విశ్లేషణల వల్ల పక్షపాత ధోరణి తగ్గి, అభ్యర్థుల షార్ట్‌లిస్టింగ్ ప్రక్రియ వేగవంతమవుతుందని ఫ్లెక్సిలోన్స్ వివరించింది. ముఖ్యంగా రాతపరమైన ఇంగ్లిష్ నైపుణ్యాల కన్నా స్థానిక భాషల్లో మాట్లాడే నైపుణ్యాలు ఎక్కువగా అవసరమయ్యే సేల్స్, కలెక్షన్ మొదలైన ఉద్యోగాలకు ఇది ఎంతో ఉపయోగకరమని పేర్కొంది.

# కొబ్బరినీళ్లను రోజూ ఉదయం తాగితే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!



మనలో కొబ్బరి నీళ్లను ఇష్టంగా తాగుతూ ఉంటారు. కొబ్బరి నీళ్లు రుచిగా ఉంటాయి. పెద్దలే కాకుండా పిల్లలు కూడా ఈ నీటిని తాగడానికి ఇష్టపడతారు. కాలంతో సంబంధం లేకుండా అన్ని వేళలా మనకు ఈ కొబ్బరి నీళ్లు లభిస్తుంటాయి. అయితే చాలా మంది ఈ నీటిని వేసవికాలంలో మాత్రమే తాగుతూ ఉంటారు. అలాగే అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు మాత్రమే కొందరికి ఈ నీరు గుర్తుకు వస్తుంది. కానీ కొబ్బరి నీటిని తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ కొబ్బరి నీళ్లను ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చని వారు సూచిస్తున్నారు. పరగడుపున కొబ్బరి నీళ్లను తీసుకోవడం వల్ల మనకు కలిగే లాభాల గురించి వారు వివరిస్తున్నారు.

### డీహైడ్రేషన్ రాకుండా..

కొబ్బరి నీళ్లల్లో ఎలక్ట్రోలైట్స్ అధికంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. చెమట ద్వారా శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్ తిరిగి లభిస్తాయి. అంతేకాకుండా ఉదయం పూట కొబ్బరి నీరు ఒక రీఫ్రెష్‌మెంట్ డ్రింక్ లాగా పని చేస్తాయి. నీరసం, అలసట వంటి సమస్యలతో బాధపడే వారు కొబ్బరి నీటిని తీసుకోవడం వల్ల ఎంతో మేలు కలుగుతుంది. వీటిలో ఉండే సహజ చక్కెరలు, ఎలక్ట్రోలైట్స్ శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అయితే వీటిని తగిన మోతాదులో మాత్రమే తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కొబ్బరి నీళ్లల్లో మైక్రోబయాల్ లక్షణాలు ఉంటాయి. ఇవి పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అంతేకాకుండా కొబ్బరి నీటిని తాగడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. ఉబ్బరం, మలబద్దకం వంటి జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి.

### బీపీ తగ్గేందుకు..

అధిక రక్తపోటుతో బాధపడే వారు కొబ్బరి నీళ్లను తీసుకోవడం వల్ల మంచి ప్రయోజనాలను పొందవచ్చు. కొబ్బరినీళ్లల్లో పొటాషియం తగిన మొత్తంలో ఉంటుంది. ఈ నీటిని తరచూ తీసుకోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. కొబ్బరి నీళ్లల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆకలి త్వరగా వేయకుండా ఉంటుంది. శరీరంలో జీవక్రియ వేగం కూడా పెరుగుతుంది. కనుక బరువు కూడా అదుపులో ఉంటుంది. కొబ్బరి నీరు శరీరంపైఆల్కలైజ్ ప్రభావాన్ని చూపిస్తుంది. శరీరంలో ఆమ్లాలను తగ్గించడంలో, శరీరంలో పిహెచ్ స్థాయిలను తగ్గించడంలో కొబ్బరి నీరు మనకు ఎంతో సహాయపడుతుంది.

### కిడ్నీల ఆరోగ్యానికి..

మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా కొబ్బరి నీరు మనకు ఉపయోగపడుతుంది. మూత్రపిండాల్లో రాళ్లు, మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ లతో బాధపడే వారు కొబ్బరి నీటిని తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ విధంగా కొబ్బరి నీళ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికి కొబ్బరి నీటిని తగిన మోతాదులో మాత్రమే తీసుకోవాలి. అప్పుడే మనం ఆరోగ్య ప్రయోజనాలను పొందే అవకాశాలు ఉంటాయి. లేదంటే నష్టమే జరుగుతుంది.

# రోజూ బ్రేక్‌ఫాస్ట్‌లో క్యారెట్ జ్యూస్‌ను తాగండి.. ఎన్నో అద్భుతమైన లాభాలు కలుగుతాయి..



మనం ఆహారంగా తీసుకునే కూరగాయల్లో క్యారెట్స్ కూడా ఒకటి. ఇవి నారింజ రంగుతో పాటు తెలుపు, పసుపు, ఊదా, ఎరుపు రంగుల్లో కూడా లభిస్తూ ఉంటాయి. ఇవి తియ్యటి రుచిని కలిగి ఉంటాయి. క్యారెట్స్ ను తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. వీటిలో బీటా కెరోటీన్ తో పాటు ఫైబర్, విటమిన్ కె1, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. కొవ్వు, కేలరీలను ఇవి తక్కువగా కలిగి ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. క్యారెట్ లను మనం ఆహారంలో భాగంగా తరచూ తీసుకుంటూ ఉంటాము. క్యారెట్ లను వంటలల్లో వాడడంతో పాటు వీటిని జ్యూస్ గా చేసి ఉదయం పూట అల్పాహారంలో భాగంగా తీసుకోవడం వల్ల కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. అల్పాహారంలో భాగంగా క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.క్యారెట్ జ్యూస్

### కంటి సమస్యలకు..

క్యారెట్ లు బీటా కెరోటీన్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఈ బీటా కెరోటీన్ మన శరీరంలోకి ప్రవేశించిన తరువాత ఇది విటమిన్ ఎ మార్చబడుతుంది. విటమిన్ ఎ మన కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతగానో సహాయపడుతుంది. క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల దృష్టి లోపాలు తగ్గుతాయి. క్యారెట్ జ్యూస్ లో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు విటమిన్ సి కూడా ఉంటుంది. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. తద్వారా శరీరం ఇన్ఫెక్షన్ లబారిన పడే అవకాశాలు తగ్గుతాయి. అల్పాహారంలో క్యారెట్ జ్యూస్ ను చేర్చుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. క్యారెట్ లలో పొటాషియం, విటమిన్ కె వంటి పోషకాలు ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. క్యారెట్ జ్యూస్ లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో తోడ్పడతాయి. దీంతో వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మంపై మొటిమలు, మచ్చలు వంటి సమస్యలు కూడా రాకుండా ఉంటాయి.ఆరోగ్యకరమైన రసాలు

### జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..

జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా క్యారెట్ జ్యూస్ మనకు సహాయపడుతుంది. క్యారెట్ జ్యూస్ లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, మలబద్దకాన్ని తగ్గించడంలో దోహదపడుతుంది. ఇక క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. కాలేయంలో ఉండే వ్యర్థాలు, విష పదార్థాలు తొలగిపోతాయి. ఉదయం పూట అల్పాహారంలో భాగంగా క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల మెదడు చురుకుగా పని చేస్తుంది. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు విటమిన్ ఇ కూడా ఉంటుంది. ఇవి మెదడు కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. దీంతో మెదడు ఆరోగ్యంతో పాటు అభిజ్ఞ పనితీరు కూడా మెరుగుపడుతుంది. దంతాలు, చిగుళ్ల సమస్యతో బాధపడే వారు క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ జ్యూస్ లో క్యాల్షియం, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి దంతాలను దృఢంగా చేయడంతో పాటు చిగుళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి.

### బరువు తగ్గేందుకు..

బరువు తగ్గాలనుకునే వారు క్యారెట్ జ్యూస్ ను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. దీనిలో క్యాలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. కనుక బరువు తగ్గాలనుకునే వారు క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల సులభంగా బరువు తగ్గవచ్చు. ఇక ప్రాణాంతకమైన క్యాన్సర్ ముప్పును తగ్గించడంలో కూడా క్యారెట్ మనకు దోహదపడుతుంది. క్యారెట్ జ్యూస్ లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్ తో పోరాడి క్యాన్సర్ ముప్పును తగ్గిస్తాయి. ఈ విధంగా క్యారెట్ జ్యూస్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీనిని నేరుగా తీసుకోవడంతో పాటు ఈ క్యారెట్ లకు పాలకూర, అల్లం, ఆపిల్ వంటి వాటిని కలిపి జ్యూస్ గా చేసి కూడా తీసుకోవచ్చు. ముఖ్యంగా చలికాలంలో ఈ జ్యూస్ ను తీసుకోవడం వల్ల మనం మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు.

# ఆడవాళ్లకు మరింత గుడ్డు!

అత్యధిక పోషకాలు ఉండే ఆహారం గుడ్డు. ఇది అందరికీ అందుబాటులో ఉంటుంది. పైగా సమతులాహారం కూడా. అందుకే గుడ్డు అన్ని వయసుల ఆడవారికీ అవసరమైన ఆహారం. అన్ని దశల్లో దీనిని తినాలని వైద్యులు చెబుతున్నారు. మెదడు పని తీరుని, ఎముకల పటుత్వాన్ని, చర్మ సౌందర్యాన్ని, అన్నిరకాల రోగాల నుంచి కాపాడే వ్యాధి నిరోధకతను పెంపొందించే పోషకాలు గుడ్డులో పుష్కలంగా ఉన్నాయి.

కంటికి మేలు తెల్లసొన, పచ్చ సొనలో లూటిన్, జియాంగ్జంతిన్ యాంటి ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రెటీనా ఆరోగ్యంగా ఉండేందుకు, వయసుతో వచ్చే కంటి సమస్యలను నివారించేందుకు ఉపయోగపడతాయి.

పీరియడ్ ప్రాబ్లమ్స్‌కు చెక్ పచ్చ సొనలో కొలిన్, విటమిన్ బి12, ఫోలేట్, ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు ఉంటాయి. వీటి వల్ల పునరుత్పత్తి అవయవాలు, వాటి ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందులో ఉండే కొవ్వులు హార్మోన్ల సమతుల్యతకు దోహదపడతాయి. పీరియడ్స్ సకాలంలో వచ్చేలా ఈ పోషకాలు మేలు చేస్తాయి.

బలమైన కండరాలు గుడ్డు తింటే కండరాలు బలపడతాయి. బక్కగా ఉన్నవారు రెగ్యులర్‌గా ఎగ్ తీసుకుంటే శారీరక శక్తి పెరుగుతుంది. గాయాలు, పుండ్ల బారినపడ్డవారికి చర్మం, కండ ఏర్పడేందుకు కావాల్సిన ప్రొటీన్లను సమకూరుస్తుంది.



ఎముకలకు పుష్టి గుడ్డులో క్యాల్షియం, ఫాస్ఫరస్, సెలీనియం లాంటి ఖనిజ లవణాలుంటాయి. ఇవి శరీర జీవ క్రియలు సాధారణంగా ఉండేందుకు ఉపయోగపడతాయి. స్త్రీలలో వయసుతోపాటు ఎముకలు బోలుగా మారతాయి. గుడ్డు తరచుగా తినడం వల్ల ఈ సమస్య రాకుండా ఉంటుంది.

బరువు తగ్గడానికి అధిక బరువుతో ఉన్నవాళ్లు ఉదయం గుడ్డు తినడం వల్ల ఎక్కువ కార్బోహైడ్రేట్లను తప్పించుకోవచ్చు. అందువల్ల శరీరంలోని కొవ్వు తగ్గుతుంది. బాడీ మాస్ ఇండెక్స్ మెరుగవుతుంది.

మానసిక ఆరోగ్యానికి మహిళలు అనేక బాధ్యతలను ఏక కాలంలో నిర్వర్తించాల్సి ఉంటుంది. వీటన్నిటినీ సమన్వయం చేసుకునే సందర్భంలో ఒత్తిడికి గురవ్వడం సహజమే. ఈ ఒత్తిడి వల్ల కలిగే మతి మరుపు, మానసిక అనారోగ్యాలను గుడ్డు తగ్గిస్తుంది. గుడ్డులోని పోషకాల వల్ల ఆరోగ్యంగా ఉంటారు. మెదడు పనితీరు చురుగ్గా ఉంటుంది. పనులను తేలిగ్గా చేసుకోగలిగితే ఒత్తిడి, ఆందోళన తగ్గి మానసికంగా ప్రశాంతంగా ఉంటారు. అందుకే రోజుకో గుడ్డు తీసుకోవడం అలవాటుగా మార్చుకోవడం మంచిది.

## పొదుపు సంఘాలతో ఆర్థిక ప్రగతి సాధ్యమౌతుంది

ప్రశాంత్ కాలనీ పొదుపు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మెనూ కమలేష్ కుమార్ ఎం శేఖర్.




రాజేంద్రనగర్ (లోకల్ గైడ్ ): పొదుపు ఆర్థిక ప్రగతికి మెట్టు లాంటిదని శివరాంపల్లి ప్రశాంత్ కాలనీ పొదుపు సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆర్ కమలేష్ కుమార్, ఎన్ శేఖర్ లు అన్నారు. ప్రశాంతి కాలనీ ఆదివారం పొదుపు సంఘం 17వ మహాసభను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు సంఘం సభ్యుల సమక్షంలో “జయ జయహే తెలంగాణ “ తెలంగాణ గీతంతో సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా సంఘం ప్రధాన కార్యదర్శి 2025-2026 కు సంబంధించిన కార్యదర్శి నివేదికను చదివి వినిపించారు. 2009 లో ప్రారంభించిన ఈ పొదుపు సంఘం ద్వారా సంఘంలోని సభ్యులకు అవసరానికి ఆర్థిక రుణాలు



అందించడంతోపాటు వివిధ సేవా సహాయ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. సంఘంలో మొత్తం186 మంది సభ్యులు ఉన్నారని, వీరందరు ప్రతినెల కొంత నగదును పొదుపు చేసిన తక్కువ వడ్డీ తో రుణాలు పొంది తమ అవసరాలను తీర్చుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కొందరు సభ్యులు సంఘం అభివృద్ధి, రుణాలు పొందుటలో చిన్న చిన్న ఇబ్బందులను, సలహాలు అందించారు. సభ అనంతరం సభ్యులకు బహుమతులను అందజేయటంతో పాటు 60 ఏళ్ళు నిండిన సభ్యులకు నగదు రూపంలో పింఛన్లు అందజేశారు. సభకు విచ్చేసిన వారందరికీ భోజన వసతిని ఏర్పాటు చేశారు. సంఘం కార్యవర్గ సభ్యులు కే.గణేష్, సిద్ధం శ్రీనివాస్, కే. రవీందర్ రెడ్డి, ఎన్. నర్సింహా, ఎం. మల్లేష్, పి. వెంకటేష్, డి. ఆంజనేయులు, మల్లికార్జున్ గౌడ్, ఎస్. శ్రీకాంత్, కే. శ్రీనివాస్, అమర్ కుమార్, ఎస్ వెంకటేశ్వర్లు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## కష్టసమయంలో వలస కూలి కుటుంబానికి చేయూత

కురవి పోలీసుల మానవత్వం



లోకల్ గైడ్ ప్రతినిధి :మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బలపాల గ్రామంలో జరిగిన విషాద ఘటనలో కురవి పోలీసుల మానవత్వం వెలుగులోకి వచ్చింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతేవాడ జిల్లా నివాసి హిడ్మా సోరి (46) జీవనోపాధి కోసం వలస కూలిగా మామిడికాయలు కోయుటకు బలపాల గ్రామానికి వచ్చి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.ప్రతి రోజు రాత్రి తేనే తాగే అలవాటు ఉన్న హిడ్మా సోరి, ప్రమాదవశాత్తు తేనే అనుకుని పక్కన ఉన్న డబ్బాలోని పురుగుమందును తాగాడు. కొద్ది సేపటికి కడుపు నొప్పితో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. తాను తాగిన పదార్థాన్ని పరిశీలించగా పురుగుమందు తాగినట్లు గ్రహించి, వెంటనే తనతో కలిసి పని చేస్తున్న బంధువులకు విషయం తెలియజేశాడు.వారు మృతుడిని వెంటనే మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలో తెల్లవారుజామున సుమారు 1.30 గంటల సమయంలో హిడ్మా సోరి మృతి చెందాడు.మృతుని అల్లుడు ముడమి దేవా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వలస కూలిగా వచ్చి దురదృష్టవశాత్తు మరణించిన మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, మృతదేహాన్ని స్వగ్రామమైన దంతేవాడ జిల్లా తరలించేందుకు కురవి పోలీసులు రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కురవి రెండో ఎస్ఐ జయకుమార్, పోలీస్ సిబ్బంది హరిబాబు, రమేష్ పాల్గొన్నారు.మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంకష్టసమయంలో అండగా నిలిచి బాధలో ఉన్న కుటుంబానికి చేయూతనిచ్చిన కురవి పోలీసుల సేవా భావం స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంది. ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి స్పందించిన పోలీసుల మానవత్వం సమాజానికి ఆదర్శంగా నిలిచింది.

## భారత్ బుక్ రికార్డ్స్ వరల్డ్ రికార్డ్స్

ప్రపంచ వారసత్వ సంపద ను పరిరక్షించుకోవాల్సి బాధ్యత ఉంది

భారత్ బుక్ రికార్డ్స్ వరల్డ్ రికా ప్రపంచ వారసత్వ సంపద దినోత్సవ ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు...

భారత్ బుక్ రికార్డ్స్ వరల్డ్ రికార్డ్స్ ఏలేశ్వరపు చలపతి శాస్త్రిని సన్మానిస్తున్న కోలేటి దామోదర్ గుప్త,లయన్ కె .వి.రమణారావు,




కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి)ప్రపంచ వారసత్వ సంపద పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మానవ సమాజం పై ఉందని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై జై జవాన్ జై కిసాన్ జై కళాకార్ సాంస్కృతిక సంస్థ, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ నిర్వహణలో జయహో భారత్ పేరిట ప్రపంచ వారసత్వ సంపద దినోత్సవం తో పాటు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సంగీత,నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో ఆకట్టు కొన్నాయి. నృత్య గురువులు దివ్య భారతి మైధిలి దినకరన్ దండు శ్రీనివాస్, సౌందర్య,ఛాయ చంద్రిక,డింపుల్ షిర్కే ,దండు ఉషశ్రీ, టాక్వాండో మాస్టర్ బోడ శ్రీనివాస్, అశోక్ దిరిషనపు,ఇందు తదితరుల శిష్య బృందాల నృత్యాలు,సంగీత గురువులు ప్రసన్న కారంచేటి, ఓలేటి సృజన, జి.అశోక్ తదితర శిష్య బృందాల నృత్య గాన ప్రదర్శనలతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కోలేటి దామోదర్ మాట్లాడుతూ పేరు లోనే వైవిధ్యం కలిగిన జై జవాన్ జై కిసాన్ జై కళాకార్ సంస్థ విభిన్న కార్యక్రమాలు సందర్భానికి అనుగుణంగా చేస్తూ గుర్తింపు పొందింది అని అభినందించారు ప్రముఖ నాట్య గురువు చలపతి శాస్త్రి మాట్లాడుతూ నేటి తరం పిల్లలు నృత్యం లో సంగీతం లో కానీ చూస్తే ఉంటే సులువు గా అవగాహన చేసుకుంటున్నారని చెప్పారు తల్లి తండ్రులు తమ పిల్లలను సెల్ ఫోన్ల వైపు దృష్టి ఉంచుకుండా కళల పట్ల ఆసక్తి కలిగించే లా ప్రోత్సాహం ఇవ్వాలి అని చెప్పారు అధ్యక్షత వహించిన సంస్థ అధ్యక్షులు లయన్ డాక్టర్ కే. వి. రమణా రావు మాట్లాడుతూ కార్యక్రమం లో నృత్య సంగీత ప్రదర్శన వేసిన వారు అందరూ.భారత్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదు అయ్యారు అని తెలిపారు వేదిక పై సయ్యద్ అఫ్ర ఫాతిమ, ప్రొఫెసర్ డాక్టర్ స్నేహ నల్ల నల్లమల్లా రెడ్డి విద్యా సంస్థలు,సంఖ్యా శాస్త్ర వేత్త దైవజ్ఞ శర్మ , వ్యాఖ్యాత అడ్ల సతీశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు గురువు చలపతి శాస్త్రిని ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు అతిథులు ఘనంగా సత్కరించారు.

## మానవ అక్రమ రవాణా నిరోధంలో విశేష సేవలు ఇన్‌స్పెక్టర్ మల్లేశం గౌడ్‌కు రాష్ట్రస్థాయి పురస్కారం




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 19:సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ ఇన్‌స్పెక్టర్ మల్లేశం గౌడ్ రాష్ట్రస్థాయి పురస్కారాన్ని అందుకున్నారు.మానవ అక్రమ రవాణా నిరోధక విభాగంలో విశేష సేవలు అందించినందుకు మల్లేశం గౌడ్ కు ఈ రాష్ట్రస్థాయి పురస్కారాన్ని అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) చేతుల మీదుగా ఈ గౌరవం అందజేయబడింది.సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్‌చార్జిగా పనిచేసిన సమయంలో మల్లేశం గౌడ్ చూపిన అంకితభావం, సమర్థవంతమైన నాయకత్వం రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది. ముఖ్యంగా ‘ఆపరేషన్ స్మైల్’ మరియు ‘ఆపరేషన్ ముస్కాన్’ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, సమాజంలో అట్టడుగున ఉన్న పిల్లల రక్షణ కోసం అహర్నిశలు శ్రమించే పోలీసు సిబ్బంది సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బృందం చేసిన సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆమె అన్నారు.

## రఘుపతిరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ప్రారంభం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చడానికి కీర్తి శేషులు కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆదివారం చలివేంద్రం ప్రారంభించారు.మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బస్టాండ్,బెల్లంపల్లి చౌరస్తా,మార్కెట్,ఐబీ చౌరస్తా,హమాలివాడ,ఓవర్ బ్రిడ్జి,ఫ్లడ్ కాలనీ,సిసిసి కార్నర్,శ్రీరాంపూర్ కాలనీ ఏరియాల్లో చలివేంద్రాల కేంద్రాలను మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,పలువురు కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుడి కూతురు నిశ్చితార్థంలో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 19:దుబ్బాక పట్టణంలోని కోమటిరెడ్డి రజినీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీజేపీ సీనియర్ నాయకుడు కిష్టమ్మగారి సుభాష్ రెడ్డి కుమార్తె నిశ్చితార్థ వేడుకలకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక కార్యక్రమాల్లో పార్టీ భేదాలు లేకుండా పాల్గొనడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో ఏర్పాటు



చేసిన నయాగరా ఫాల్స్ ఎగ్జిబిషన్‌ను ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుడ్రా.తుమ్మల యుగంధర్ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు , నాగాండ్ల దీపక్ చౌదరి కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ, అధ్యక్షులు రావూరి సైదుబాబు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఎగ్జిబిషన్‌ను సందర్శించారు.నిర్వాహకులు వాసు, అప్పి రెడ్డి, తదితరులు ఉన్నారు.

## బోన్ క్యాన్సర్ తో బాధపడుతున్న నాగరాజుకు ఆర్థిక సాయం అందజేత!

పత్తికొండ,బోన్ క్యాన్సర్ తో బాధపడుతున్న వలికేరి ఉప్పర నాగరాజు కి పత్తికొండ ఉప్పర సంఘం తరపున సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు. ఆదివారం పత్తికొండ పట్టణంలోని కటికే వీధిలో నివాసం ఉంటున్న నాగరాజు ఇంటికి కర్నూలు జిల్లా సగర /ఉప్పర సంఘం అధ్యక్షులు గోనబావి గోపాల్, ప్రధాన కార్యదర్శి యూకే వీరేంద్ర తో పాటు పత్తికొండ ఉప్పర సంఘం అధ్యక్షులు సింగాపురం ఉప్పర వెంకటేశ్వర్లు, సభ్యులు పరామర్శించి రూ. 60వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గోనబావి గోపాల్ మాట్లాడుతూ... బోన్ క్యాన్సర్ తో బాధపడుతున్న సగర పుత్రుడు నాగరాజు వైద్యం కోసం పత్తికొండ సగరులు అంతా కలిసి 60,000 పోగు చేసి నాగరాజు వైద్యం కోసం అందించామని తెలిపారు. ముమ్ముందు నాగరాజు కి అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఉప్పర సంఘం అధ్యక్షులు సింగాపురం ఉప్పర వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఉప్పర బాలప్ప, గౌరవ సలహాదారులు టీచర్ నరసింహమూర్తి, ట్రెజరర్ నరసింహ మూర్తి, కార్యదర్శి బేల్దారు వెంకటేష్ , సభ్యులు పెద్ద సుంకన్న, లారీ తిమ్మప్ప, పందికొన నాగేష్ , కోతిరాళ్ళ నాగరాజు, మరియు సగర సంఘ సభ్యులు పాల్గొన్నారు

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై చేసిన వాక్యలను తీవ్రంగా ఖండించిన.

జనసేన యువ నాయకులు చెక్కా రాజు.

తుగ్గలి మంగళగిరిలో నిర్వహించిన బీసీవై పార్టీ నిరసన దీక్షలో జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని జనసేన యువ నాయకులు చెక్కా రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వేదికలపై మాట్లాడే నాయకులు, తమ పదజాలంపై నియంత్రణ పాటించడం అత్యవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజల్లో విస్తృత ఆదరణ పొందిన నాయకులపై, అసభ్యకరమైన అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని విమర్శించారు. తెలంగాణకు చెందిన శ్రీనివాస్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు కేవలం వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా జనసేన పార్టీ కార్యకర్తలు అందరు భావోద్వేగాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. పవన్ కళ్యాణ్ రాష్ట్ర రాజకీయాల్లో నిష్కళంకత, పారదర్శకత కోసం కృషి చేస్తున్న నాయకుడని అలాంటి నాయకుడిపై ఆధార రహిత ఆరోపణ చేయడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమే అయినప్పటికీ అవి పరిమితులు దాటకూడదని, వ్యక్తిగత దూషణలకు తావు ఇవ్వకూడదని అప్పల నాయుడు సూచించారు. అదేవిధంగా ఇలాంటి వ్యాఖ్యలు ప్రాంతాల మధ్య అనవసర ఉద్రిక్తతలను పెంచే అవకాశం ఉందని, రాజకీయ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని చెక్క రాజు అన్నారు . ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాల్సిన సమయంలో వ్యక్తిగత విమర్శలతో రాజకీయాలను దిగజార్చడం సరైనది కాదని అభిప్రాయపడ్డారు. శ్రీనివాస్ యాదవ్ వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని జనసేన పార్టీ కార్యకర్తలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన స్పష్టం చేశారు. లేనిపక్షంలో ప్రజాస్వామ్య

## ఎంపీ పుట్ట మహేష్ కు ఘన స్వాగతం పలికిన పోలవరం టిడిపి నాయకులు..

ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కు ఘన స్వాగతం పలికేందుకు గన్నవరం ఎయిర్పోర్ట్ కు ఆదివారంపోలవరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బోరగం శ్రీనివాస్, టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.ఎంపీ పుట్ట మహేష్ కు ఘన స్వాగతం తెలిపిన అనంతరం టిడిపి నాయకులు ఏలూరు టిడిపి క్యాంప్ కార్యాలయానికి భారీ ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్ట మహేష్ ను పోలవరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బోరగం శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు.బోరగం శ్రీనివాస్ వెంట తెలుగుదేశం పార్టీ పోలవరం మండల అధ్యక్షులు మంగినకొండ, కొత్తూరు చెరువు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు మోగపర్తి సోంబాబు, సీనియర్ నాయకులు పారేపల్లి రామారావు, గుబ్బ రాంబాబు, నల్లా రాంబాబు, పట్నాల నారాయణరావు, ఇళ్ల సత్యనారాయణ, రెల్లి కొండబాబు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీవాణి స్మార్ట్ స్కూల్‌లో వైభవంగా ‘గ్రాడ్యుయేషన్ డే - అక్షరాభ్యాసం’

:పట్టణంలోని పుట్లూరు రోడ్డు, సంజీవ్ నగర్ మూడవ రోడ్డులో వెలసిన శ్రీవాణి స్మార్ట్ స్కూల్‌లో ‘గ్రాడ్యుయేషన్ డే మరియు అక్షరాభ్యాస’వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీవాణి విద్యాసంస్థల ఫౌండర్ గంగాధర్, డైరెక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు,వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నారులు తమ విద్యాభ్యాసానికి తొలి అడుగుగా అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని ఓనమాలు దిద్దారు.అనంతరం పాఠశాల పూర్వ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేసి వారిని ఘనంగా సత్కరించారు.విద్యాసంస్థల ఫౌండర్ గంగాధర్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యే పునాది అని, చిన్నారులను క్రమశిక్షణ గల భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే తమ సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. డైరెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ..నేటి పోటీ ప్రపంచంలో విద్యాబోధనలో స్మార్ట్ టెక్నాలజీ ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయడానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఉచిత పథకాలతో మానవ వనరుల నిర్వీర్యం డీలిమిటేషన్ బిల్లుతో తెలుగు రాష్ట్రాలకు తీరని అన్యాయం

తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి ధ్వజం

: ప్రస్తుత రాజకీయాల్లో ఉచిత పథకాల మోజు పీక్ స్టేజ్‌కు చేరుకుందని, ఇది దేశాభివృద్ధికి గొడ్డలిపెట్టుగా మారిందని రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఎన్నికల కమిషన్ ఈ అంశంపై తక్షణమే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.ప్రతి ఏటా తుంగభద్ర, కృష్ణా నదుల నుండి వేల టీఎంసీల జలవనరులు వృధాగా సముద్రం పాలవుతున్నాయి.ఉచిత పథకాలపై ఖర్చు చేస్తున్న 80 శాతం నిధులను ఆదా చేసి, జాతీయ స్థాయిలో ప్రాజెక్టులు నిర్మిస్తే నదుల అనుసంధానం సాధ్యమవుతుంది.సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే రాయలసీమ మరియు తెలంగాణ వంటి వెనకబడిన ప్రా...

## గుడిమల్లం పరశురామేశ్వర స్వామి మహా కుంభాభిషేక మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దంపతులు

)తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గుడిమల్లంలోని ప్రసిద్ధ శ్రీ ఆనందవల్లీ సమేత శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానంలో నేటి నుండి ప్రారంభమైన మహా కుంభాభిషేక మహోత్సవాల్లో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, జ్ఞానేశ్వరి దంపతులు పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అర్చకులు వేద ఆశీర్వచనం అందించి స్వామి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, భారతదేశంలోనే అత్యంత ప్రాచీన శివాలయాలలో ఒకటిగా గుర్తింపు పొందిన ఈ క్షేత్రంలో మహా కుంభాభిషేక మహోత్సవాలు ప్రారంభం కావడం సంతోషకరమని తెలిపారు. ఈ ఉత్సవాలు నేటి నుండి 23 వరకు ఐదు రోజుల పాటు వైభవంగా జరుగుతాయని, ప్రధాన ఘట్టమైన మహా కుంభాభిషేకం ఏప్రిల్ 23వ తేదీ ఉదయం 7:30 నుంచి 8:30 గంటల మధ్య జరగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి కోటి రామచంద్రారెడ్డి, ప్రధాన అర్చకులు వంశీ కృష్ణ శర్మ, ట్రస్ట్ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## తాడిపత్రిలో ఘనంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం

పట్టణంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మరియు వెజిటబుల్ మార్కెట్ సర్కిల్ వద్ద భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు “మన ఊరు - మన జెండా“ కార్యక్రమంలో భాగంగా అత్యంత వైభవంగా జరిగాయి. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పి.వి. ప్రతాపరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని గత 12 ఏళ్ల పాలనలో పేద,బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు అమలు అయ్యాయని కొనియాడారు.మోడీ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై శివశంకర్, రామ్ ప్రసాద్ వంటి వారు పార్టీలో చేరడం శుభపరిణామమని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో మాజీ నియోజకవర్గ కన్వీనర్ చవ్వ రంగనాథ రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు శింగరి లక్ష్మీనారాయణ, పృథ్వీ నాథ్ రెడ్డి, ప్రధానమంత్రి మోడీ ఆశయాలకు ఆకర్షితులై పార్టీలోకి కొత్తగా చేరిన శివ శంకర్, రామ్ ప్రసాద్ పాల్గొన్నారు.అలాగే తాడిపత్రి పట్టణ అధ్యక్షులు చెన్నా రంగనాయకులు, రూరల్ అధ్యక్షులు శేషానంద రెడ్డి, పుట్లూరు మండల అధ్యక్షుడు సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శులు జుటూరు ఓబిరెడ్డి,ఎం.వెంకటసుబ్బయ్య, గంగాధర్ యాదవ్, ఉపాధ్యక్షులు జి.ఎస్ ఆనందరావు, డి. వంశీ, ఖాజా భాను, చిన్న బయ్యన్న,కార్యదర్శులు ఎం. నాగేశ్వరరావు, డి. ఈశ్వర్ నారాయణ, నందగోపాల్, డి. నాగ సుబ్రహ్మణ్యం, గిరిజన మోర్చా అధ్యక్షులు ఏ. సురేష్ కుమార్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎం.శివ, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గుండాల రంగా, మైనార్టీ మోర్చా జిల్లా కార్యదర్శి జమాల్ వలి,మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అస్లాం భాష,పట్టణ యువమోర్చా అధ్యక్షుడు మధు, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెప్పగల లక్ష్మి, పట్టణ మహిళా అధ్యక్షురాలు అమరావతి,జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి శివ సంజీవరాయుడు, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు అమరవాణి, ఓబీసీ కార్యవర్గ సభ్యుడు యు.కృష్ణమోహన్ రాజు,జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర, బాల కమ్మ గిరి, బి.శివ, కిసాన్ మోర్చా కార్యదర్శి జే.సంజీవరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు అట్లా రాజశేఖర్ రెడ్డి,సీనియర్ నాయకులు వెన్నపూస భీమ లింగేశ్వర్ రెడ్డి, పోతుల గంగాధర్ యాదవ్,పరశు నారాయణస్వామి,శేషపాణి, కేశవరెడ్డి, విజయ సిల్క్స్ లక్ష్మీనారాయణ, జగదీశ్వర్ రెడ్డి, గడ్డం గణ మద్దిలేటి,నాగేంద్ర,శ్రీరాములురామనాథం,జి. పవన్ తదితరులతో పాటు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తదితర నాయకులు పాల్గొన్నారు..

## చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆసుపత్రిలో సేవా కార్యక్రమం

ఏప్రిల్ 19: దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని భూంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామి గౌడ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ప్రజలకు సేవ చేయడం కంటే గొప్ప పండుగ లేదు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడే నాయకుడు” అని పేర్కొన్నారు. అనంతరం రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్, యూత్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లన్న గారి వంశీధర్ రెడ్డి, సర్పంచులు నీల ప్రభాకర్, అన్నబోయిన చంద్రశేఖర్, ఉప సర్పంచ్ జీడిపల్లి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూతురి సుమలత, ఆత్మ కమిటీ డైరెక్టర్లు గాజుల రమేష్, సతీష్, దేవస్థానం డైరెక్టర్ పుదోజి ప్రభాకర్ చారి, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస గౌడ్, మాజీ సర్పంచులు గుండా శంకర్, పెరిక మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, బాల్తే వెంకటేశం, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, ఉత్తం నరేష్, సద్ది శరత్ రెడ్డి, దేవర మహిపాల్, మధుగని వెంకట్, పంజా మహేందర్, బోరెడ్డి హనుమంత రెడ్డి, ఎదురు బాలరాజు, దోమకొండ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య శిఖరం నందిని సిధారెడ్డికి పౌర సన్మానం -- సాహిత్య అకాడమీ అవార్డు గర్వకారణం

ఏప్రిల్ 19:సిద్దిపేట జిల్లా సాహితీ మిత్రులు, సాహితీ సంస్థలు, పౌర--ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రముఖ కవి నందిని సిధారెడ్డి గారికి “పౌర సన్మానం” ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\